ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.TELTEL / 2013 /50370
సోమవారం 14.04.2025 | సంపుటి : 11 సంచిక : 265 | పేజీలు : 12 వెల: రూ. 4/-
హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్






## హసీనాపై మరోసారి అరెస్టు వారెంట్!

ఢాకా(జనంసాక్షి):బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాపై అక్కడి న్యాయస్థానం మరోసారి అరెస్టు వారెంట్ జారీ చేసింది. అధికారాన్ని దుర్వినియోగం చేసి అక్రమంగా భూమిని స్వాధీనం చేసుకున్నారంటూ హసీనాతో పాటు ఆమె సోదరి రెహానా,

మిగతా 2లో..




## భారత్ అమ్ములపొదిలో మరో అధునాతన ఆయుధం

హై పవర్ లేజర్ పరీక్ష విజయవంతం

న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత్ అమ్ములపొదిలో హై పవర్ లేజర్ ఆయుధం వచ్చి చేరింది. అధునాతన అధిక శక్తి కల్గిన 30 కిలోవాట్ల లేజర్ బీమ్ ను భారత్ విజయవంతంగా ప్రయోగించింది. ఫలితంగా లేజర్ డైరెక్ట్ ఎనర్జీ

మిగతా 2లో..



# భూభారతి వందేళ్లపాటు ఉండాలి

• సామాన్యులకు సైతం అర్థంకావాలి
• ఆవిధంగా పోర్టల్ రూపకల్పన



హైదరాబాద్(జనంసాక్షి):వందేళ్ల పాటు వినియోగించుకునేందుకు వీలుగా భూభారతి వెబ్‌సైట్ ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భూభారతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సామాన్య రైతులకు సైతం అర్థమయ్యేలా భూభారతి వెబ్‌సైట్ ఉండాలన్నారు. అత్యాధునికంగా రూపొందించాలని కోరారు. భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఫైర్‌వాల్ ఉండాలన్న సీఎం.. భూభారతి నిర్వహణ బాధ్యతను విశ్వసనీయ సంస్థకు అప్పగిస్తే బాగుంటుందని తెలిపారు. భూభారతి పోర్టల్‌ను సోమవారం జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిత్తల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ సీసీఎల్‌ఏ కార్యదర్శి మకరంద్ సహా పలువురు ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ముందుగా మూడు మండలాల్లో పైలట్‌గా భూభారతి అమలు చేయనున్నట్లు మంత్రి

మిగతా 2లో..

• భద్రతాపరమైన సమస్యలు రాకుండా అత్యాధునికంగా రూపొందించాలి
• అందుకోసం నిర్వహణ బాధ్యతను విశ్వసనీయ సంస్థకు అప్పగించాలి
• అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

## 'భూభారతి' జాతికి అంకితం

శాసనసభ ఎన్నికలకు పోర్టల్ రిఫరెండం

మొదట 3 పైలట్ మండలాల ఎంపిక

జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు

రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి

వచ్చేనెల మొదటివారం గ్రామపరిపాలనాధికారులు

ధరణి పేరిట కొల్లగొట్టిన భూములపై ఫోరెన్సిక్ ఆడిట్: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్(జనంసాక్షి): రాష్ట్రంలో అందరి భూములకు భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని, భూ భారతి పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నామని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఆదివారం ఆయన సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు.

మిగతా 2లో..



## నేటి నుంచి అమల్లోకి ఎస్సీ వర్గీకరణ చట్టం

అంబేద్కర్ జయంతి సందర్భంగా జీవో విడుదల

క్యాబినెట్ సబ్-కమిటీ తుది ఆమోదం

దశాబ్దాల నాటి ఎస్సీ సబ్-కమిటీ డిమాండ్‌ను నెరవేర్చిన కాంగ్రెస్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): సోమవారం నుండి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. సచివాలయంలో జరిగిన ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ సబ్-కమిటీ తుది సమావేశానికి అధ్యక్షత వహించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, చట్టం యొక్క విధి విధానాలను వివరించే ప్రభుత్వ ఉత్తర్వు (జిఓ) అంబేద్కర్ జయంతి నాడు జారీ చేయబడుతుందని అన్నారు. జి.ఓ యొక్క మొదటి కాపీని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి అందజేయనున్నారు. ఏప్రిల్ 14న ఈ చట్టం అమల్లోకి రావడంతో, సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత ఎస్సీ ఉప-వర్గీకరణను అమలు

మిగతా 2లో..

### బిల్డర్ల సమస్యలు పరిష్కరిస్తాం

నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఎంతో కృషిచేసింది: మంత్రి ఉత్తమ్


4లో



## వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో భారీ ఆందోళన



తక్షణమే చట్టాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్

ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళనలు

సంఘీభావం తెలిపిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

హైదరాబాద్(జనంసాక్షి):వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో ముస్లింలు ఆందోళన చేపట్టారు. బషీర్‌బాగ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వచ్చి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వక్ఫ్ బిల్లుకు నిరసిస్తూ ఈ నెల 19న హైదరాబాద్‌లో

మిగతా 2లో..

## అనకాపల్లిలో విషాదం

బాణసంచా తయారీ కేంద్రంలో అగ్నిప్రమాదం..

8 మంది మృతి.. మరో ఆరుగురికి తీవ్ర గాయాలు

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు రూ.15లక్షల పరిహారం



అనకాపల్లి(జనంసాక్షి): అనకాపల్లి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కోటవురట్ల మండలం కైలాసపట్నంలో బాణసంచా తయారీ కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం సంభవించడంతో ఎనిమిది మంది మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో ఎక్కువమంది

మిగతా 2లో..

## సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం

అన్ని రాష్ట్రాల చూపు మనవైపే..

• సన్న బియ్యంతో రూ.3.10 కోట్ల మందికి లబ్ధి
• ఇందుకోసం ఏడాదికి 13,525 కోట్లు వెచ్చిస్తున్నాం
• రూ.9వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం
• సన్నధాన్యం బోనస్‌కు రూ. 2,675 కోట్ల ఖర్చు
• జూన్ 2 నుంచి 9 వరకు పథకం అనుమతి పత్రాలు
• పంపిణీ చేస్తాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్(జనంసాక్షి):సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని, పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అన్ని రాష్ట్రాలు తెలంగాణ వైపు చూస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన మధిర మండలం, మధిర మున్సిపాలిటీలో వందల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన తదుపరి తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత పాలకులు 8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని అప్పగిస్తే వాటన్నిటినీ సరి చేసుకుంటూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో తెలంగాణ ప్రభుత్వం ఎక్కడా వెనుకడుగు వేయడం లేదు అన్నారు. గత పాలకులకు ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పది సంవత్సరాలపాటు సన్న బియ్యం సంగీతం పాడారు తప్ప గింజ కూడా పంపిణీ చేయలేదని ఆరోపించారు. పేద వర్గాలకు సన్న బియ్యం పంపిణీ దేశంలో ఎక్కడా జరగడం లేదు అన్నారు. సన్న బియ్యంతో తినాలని ఆశగా ఎదురు చూసే వారికి గత ఉగాది నుంచి రాష్ట్రంలోని 90 లక్షల రేషన్ కార్డులు ఉన్న కుటుంబాలకు,

మిగతా 2లో..



## కాంగ్రెస్‌ను నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు

సీఎం రేవంత్ అసంబద్ధ హామీల వల్ల సంక్షోభంలోకి రాష్ట్రం

కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలి : కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మిన ఫలితంగా తీవ్రంగా మోసపోయారని, రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మల్కాజిగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డి చెప్పిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అసంబద్ధ హామీల వలన ప్రజల జీవితాలు సంక్షోభంలో పడినట్టు పేర్కొన్నారు. "ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు, కానీ పదేపదే మోసపోతే అది మన తప్పవుతుంది. కాబట్టి ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను తిప్పికొట్టాలి" అని ప్రజలను హెచ్చరించారు. జీహెచ ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పండి. "ఒకే తప్పును మళ్లీ చేయొద్దు. జీహెచ్‌ఎంసీతో పాటు రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తిరస్కరించండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రం మొత్తం దారుణంగా వెనుకబడుతున్నా, ఒక్క రేవంత్ రెడ్డియే

మిగతా 2లో..



## డెడ్‌లైన్.. 30రోజులే..

గడువు దాటితే కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ తప్పనిసరిగా చేయించుకోవాలి

లేకుంటే తక్షణమే దేశాన్ని వీడాలి

ఉల్లంఘిస్తే జైలు,జరిమానా తప్పదు

విదేశీయులకి అమెరికా హెచ్చరిక




వాషింగ్టన్(జనంసాక్షి):అమెరికాలో ఎక్కువకాలం నివసిస్తున్న విదేశీ జాతీయులు తప్పనిసరిగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ హెచ్చరికలు జారీ చేసింది. "అమెరికాలో 30 రోజులకు మించి నివసిస్తున్న వారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే.. నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు. అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి" అని ఎక్స్‌లో సందేశం ఉంచింది. సొంతంగా అమెరికాను వీడటమే ఉత్తమమైన మార్గం. మీ సామాను సర్దుకొని విమానం ఎక్కండి. మీకు ఎటువంటి నేర నేపథ్యం లేకపోతే అమెరికాలో సంపాదించుకొన్న సొమ్మును దాచుకొని బయల్దేరండి" అని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ వెల్లడించింది. ఇలాంటి వారు విమాన టికెట్ సొమ్మును భరించలేకపోతే.. రాయితీ ఇచ్చేందుకు అమెరికా ఏర్పాట్లు చేసింది. ఈ నిబంధనలు పాటించకపోతే తక్షణమే దేశం నుంచి పంపిచేస్తామని పేర్కొంది. అంతేకాదు.. ఫైనల్ ఆర్డర్ అందుకొన్న వారు ఒక్క రోజు అధికంగా ఉంటే రోజుకు 998 డాలర్లు ఫైన్, సొంతంగా వెళ్లిపోకపోతే 1,000 నుంచి 5000 డాలర్ల ఫైన్ విధించనున్నారు. జైలు శిక్షను కూడా విధించే అవకాశం ఉందని. వారికి భవిష్యత్తులో చట్టపరమైన మార్గంలో కూడా అమెరికాలోకి ప్రవేశం లభించదని చెప్పింది. ఈ నిర్ణయం నేరుగా హెచ్1బీ, విద్యార్థి పర్మిట్లపై ఉండేవారికి వర్తించదు. కానీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో ఉండిపోయే వారిపై మాత్రం దీనిని

మిగతా 2లో..

## సుడాన్‌లో పారామిలిటరీ బలగాల దాడి

100 మందికి పైగా మృతి

నార్త్‌డార్ఫర్(జనంసాక్షి):ఆఫ్రికా దేశమైన సూడాన్‌లో పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు దాడికి పాల్పడ్డాయి. పశ్చిమ సూడాన్‌లోని నార్త్ డార్ఫర్‌లోని రెండు శిబిరాలపై కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో దాదాపు 114 మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు స్టేట్ హెల్త్ అథారిటీ డైరెక్టర్ జనరల్ ఇబ్రహీం ఖతీర్ వెల్లడించారు. జామ్జామ్‌లోని పౌరుల శిబిరాలపై శుక్రవారం ఆర్‌ఎస్‌ఎఫ్ బలగాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో 100 మందికి పైగా ప్రాణాలు

మిగతా 2లో..



## పండగ వేళ ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

సుమీ నగరంపై క్షిపణుల దాడి

ఘటనలో 20 మందికిపైగా మృతి

కీవ్(జనంసాక్షి): ఉక్రెయిన్‌పై రష్యా మరోసారి విరుచుకుపడింది. సుమీ నగరంపై జరిపిన క్షిపణుల దాడిలో 20 మందికిపైగా మృతి చెందారు. స్థానిక తాత్కాలిక మేయర్ ఆర్టెమ్ కొబ్జార్ ఈ వివరాలను వెల్లడించారు. మట్టల ఆదివారం సందర్భంగా స్థానికులంతా ఒకచోట చేరిన వేళ రెండు క్షిపణి దాడులు జరిగాయని తెలిపారు. పండగ వేళ మహా విషాదం చోటుచేసుకుందని సామాజిక మాధ్యమాల వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ మౌలిక

మిగతా 2లో..



## వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో

# భారీ ఆందోళన

ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సభకు మతపెద్దలు, పలువురు రాజకీయ నాయకులు హాజరవుతారని వెల్లడించారు. ముస్లింల ఆందోళన నేపథ్యంలో ట్యాంక్‌బండ్ పరిసరాల్లో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ ఇమ్రాన్ మసూద్ పాల్గొన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్ల హుస్సేన్, ఫయిం ఖురేషి, మైనార్టీ ఫైనాన్స్ చైర్మెన్ ఒబెదుల్లా కొత్వాల్, హెచ్ కమిటీ చైర్మెన్ సయ్యద్ కుస్రవ్ పాషా,ఫుడ్ కార్పొరేషన్ చైర్మెన్ ఫయిం, షేక్ అక్బర్, ఉస్మాన్ హల్ అజ్రీ తదితరులు పాల్గొన్నారు.

**సుడాన్‌లో పారామిలిటరీ బలగాల దాడి..**

కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. మరణించిన వారిలో తొమ్మిది మంది రిలీఫ్ ఇంటర్నేషనల్ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఇక, శనివారం అబూషాక్ శిబిరంపై దాడులు జరిపారు. ఇందులో 14 మంది మృతి చెందగా.. మరికొందరు గాయపడ్డారు. ఈ శిబిరంపై జరిగిన దాడిలో 40 మందికి పైగా మృతి చెందారని ఒక స్వచ్ఛంద సంస్థ పేర్కొంది. ఈ దాడులకు సంబంధించి బలగాలు ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. 2023 ఏప్రిల్‌లో సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్-బుర్హాన్ మాజీ డిప్యూటీ, ఆర్ఎస్ఎఫ్ కమాండర్ మొహమ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణ నెలకొనడంతో ఇరువర్గాల మధ్య దాడులు ప్రారంభమయ్యాయి. సూడానీస్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (%బాూఖీ%), ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (%=ాఖీ%) మధ్య జరిగిన దాడుల వల్ల 2023 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు 29,600 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కోటి మందికి పైగా సూడాన్‌ను వదిలివెళ్లినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి.

## భారత్ అమ్ములపొదిలో మరో అధునాత ఆయుధం

వెపన్ సిస్టమ్ ద్వారా అధునాతన పవర్ ఫుల్ వెపన్ ను తయారు చేసిన దేశాల జాబితాలో భారత్ చేరిపోయింది. ఇప్పటివరకూ ముందు వరుసలో అమెరికా, రష్యా, చైనాలు ఉండగా, ఇప్పుడు వాటి సరసన భారత్ చేరింది. ఆదివారం కర్నూలులోని నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్‌లో ఈ విజయవంతమైన ట్రయల్ నిర్వహించారు. ఈ ట్రయల్ రన్ లో ఫిక్స్ డ్ వింగ్ డ్రోన్ లు, స్వార్మ్ డ్రోన్ లపై అధునాతన లేజర్ బీమ్‌ను ప్రయోగించారు. దీన్ని సక్సెస్ ఫుల్ గా లేజర్ బీమ్ కూల్చివేయడంతో డీఆర్‌డీవో సంబరాలు చేసుకుంది. టెక్నాలజీలో ఇది భారత్ సాధించిన మరో విజయంగా పేర్కొంది. భారత్ ట్రయల్ రన్ నిర్వహించిన ఈ లేజర్ బీమ్ కు ఎయిర్ క్రాఫ్ట్ లను, మిస్సైల్స్ ను క్షణాల్లో కూల్చివేసి సామర్థ్యం ఉంది. డీఆర్డీవో చైర్మన్ సమీర్ వీ కామత్ ఆధ్వర్యంలోని ఈ ప్రయోగం చేపట్టారు. ఇది విజయవంతమైన తర్వాత టీమ్ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. దీనిలో భాగంగా ఆయన జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐ తో మాట్లాడుతూ.. ఇది గగనతలం రక్షణ దళాన్ని మరింత పటిష్టం చేసిందని పేర్కొన్నారు. ఈ ప్రయోగం విజయం కావడంతో అధునాతన టెక్నాలజీ కల్గిన అరుదైన దేశాల జాబితాలో చేరినట్లు ఆయన వెల్లడించారు. ఇటీవల చైనా కూడా ఇదే తరహా టెక్నాలజీతో ఓ పవర్ ఫుల్ బీమ్ ను తయారు చేసిన సంగతి తెలిసిందే. కామత్ మాట్లాడుతూ.. ఇప్పటివరకూ అమెరికా, రష్యా, చైనాలు మాత్రమే ఈ శక్తి సామర్థ్యాలను కల్గి ఉండగా, ఇప్పుడు మనం కూడా వాటి సరసన చేరినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఇజ్రాయిల్ కూడా ఇదే తరహా టెక్నాలజీతో వెపన్స్ తయారు చేసే పనిలో ఉందన్నారు.


మనం ఇంకా చాలా లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. వాటిని సాధించే పనిలోనే ఉన్నాం. హై ఎనర్జీ సిస్టమ్ తో అత్యధిక పవర్ కల్గిన మైక్రోవేవ్స్, ఎలక్ట్రానిక్ మ్యాగ్నటిక్ ఆయుధాలను తయారు చేయడానికి సమాయత్తమైనట్లు ఆయన వెల్లడించారు. మనకున్న పలు రకాలైన సాంకేతిక విజ్ఞానంతో స్టార్ వార్స్ శక్తిసామర్థ్యాలను కల్గిన ఆయుధాలను తీసుకురావచ్చున్నారు. ఇప్పుడు మనం చూస్తున్నది కూడా స్టార్ వార్స్ సామర్థ్యం కల్గిన వెపనే అంటూ ఆయన పేర్కొన్నారు.

## హసీనాపై మరోసారి అరెస్టు వారెంటు..!

మరికొందరిపై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదివారం అరెస్టు వారెంట్ జారీ అయింది. హసీనాతో పాటు ఆమె సోదరి, బ్రిటీష్ ఎంపీ తులిప్ రిజ్వానా సిద్ధిక్, మరో 50 మంది అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ అవినీతి నిరోధక కమిషన్ ఆరోపిస్తూ బంగ్లాదేశ్ కోర్టులో పిటిషన్ ఛార్జిషీట్లు చేసింది. వీటిని పరిశీలించిన న్యాయస్థానం.. అరెస్టు వారెంట్ జారీ చేసినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. తదుపరి విచారణను కోర్టు ఏప్రిల్ 27కు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా.. అక్రమంగా నివాస స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారని ఆరోపిస్తూ షేక్ హసీనా, ఆమె కుమార్తె సైమా వాజెద్ పుతుల్, మరో 17 మందిపై బంగ్లాదేశ్ కోర్టు ఇటీవల అరెస్టు వారెంటును జారీ చేసింది. రాజధాని శివారులోని పుర్బాచల్ ప్రాంతంలో ప్రభుత్వ అధీనంలో ఉన్న భూమి లీజుకు సంబంధించిన అభియోగంపైనా ఏసీసీ తన దర్యాప్తు నివేదికను కోర్టుకు సమర్పించింది. మాజీ ప్రధానమంత్రి, ఆమె కుటుంబ సభ్యులకు ఢాకాలో గృహ సౌకర్యాలు ఉన్నా.. నివాస స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారని ఏసీసీ ఆరోపించింది. అయితే.. నిందితులు పరారీలో ఉన్నందున ఢాకా మెట్రోపాలిటన్ సీనియర్ స్పెషల్ జడ్జి జాకీర్ హొస్సేన్ గాలిబ్ అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఈ క్రమంలో మరోసారి న్యాయమూర్తి తాజా ఆదేశాలు ఇచ్చారు.

## టన్నెల్‌లో చిక్కుకున్న మిగతావారి పరిస్థితి ఏంటీ?

**ప్రమాదం జరిగి 50 రోజులైనా ప్రభుత్వ నిర్లక్ష్యం బాధాకరం: హరీశ్‌రావు**



**హైదరాబాద్(జనంసాక్షి):** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యల్లో పురోగతి లేదని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రమాదం జరిగి 50 రోజులైనా ప్రభుత్వ నిర్లక్ష్యం బాధాకరమని.. టన్నెల్ వద్ద కుటుంబ సభ్యుల ఆవేదన అరణ్య రోదనగా మిగిలిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం 8 మంది కుటుంబాల్లో విషాదం నింపిందని చెప్పారు. బాధితులను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. "కాంగ్రెస్ నాయకులు పబ్లిసిటీ కోసం టన్నెల్ వద్దకు వెళ్లి రావడం తప్ప ఇప్పటి వరకు చేసిందేం లేదు. ఒకసారి సమీక్ష చేయడం తప్ప చిత్తశుద్ధితో పరిష్కార మార్గం కోసం ప్రయత్నించింది లేదు. సహాయక బృందాలను సమన్వయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. నిర్ణయాలు తీసుకోవడంలో తీవ్ర ఆలస్యం జరిగింది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి చరిత్రలో నిలిచిపోయే అప్రతిష్ఠ. ఇంకెన్ని రోజులు కాలయాపన చేస్తారు? లోపల చిక్కుకున్న ఆరుగురి పరిస్థితేంటి? కూటి కోసం, కూలీ కోసం తెలంగాణకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి. తీవ్ర దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు అండగా నిలవాలి. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలి. వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# 'భూభారతి' జాతికి అంకితం

డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సోమవారం ఈ భూభారతి చట్టాన్ని, పోర్టల్‌ను ప్రజలకు అంకితం చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో రైతుల భూముల పరిరక్షణ బాధ్యత ఈ ప్రభుత్వానిదే. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అధికారంలో వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని మేమిచ్చిన హామీని విశ్వసించి ప్రజలు మాకు అధికారం కట్టబెట్టారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ధరణిని బంగాళాఖాతంలో వేసి అందరికీ ఆమోదయోగ్యమైన భూ భారతి చట్టాన్ని తీసుకురావడం ఇందులో రెవెన్యూశాఖ మంత్రిగా తనకు భాగస్వామ్యం అయ్యే అవకాశం వచ్చినందుకు తన జన్మ ధన్యమైందన్నారు. రాష్ట్రంలో తొలుత మూడు జిల్లాలలోని మూడు మండలాలలో ప్రయోగాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేయబోతున్నాం. ఈ మూడు మండలాలలో వచ్చిన ఫలితాలను దృష్టిలో పెట్టుకొని జూన్ 2వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో అమలు చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టం 2029 శాసనసభ ఎన్నికలకు మాకు రిఫరెండమని గతంలో శాసనసభలోనే ప్రకటించడం జరిగిందని, ఇప్పుడు కూడా మరో మారు స్పష్టం చేస్తున్నానని తెలిపారు. భూములపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా రైతాంగానికి ఒక భరోసా , భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చట్టం రూపొందించాం. గతంలో మాదిరిగా రాత్రికి రాత్రే ఇద్దరు వ్యక్తులు కలిసి చట్టాన్ని రూపొందిస్తే మా ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులు మేధావులు నిపుణులతో చర్చించి చట్టాన్ని రూపొందించాం. గతంలో చెప్పినట్లుగానే భూ భారతి అమలులోకి వచ్చిన తర్వాత ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ చేయిస్తామని తెలిపారు

**ఒకేసారి పోర్టల్‌లో ప్రవేశించవద్దు**

ఒకేసారి భూ యజమానులు తమ భూమి వివరాలు తెలుసుకునేందుకు పోర్టల్‌ను సందర్శించవద్దని మంత్రి పొంగులేటి విజ్ఞప్తి చేశారు. దీనివలన మొత్తం పోర్టల్ ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. అంతేగాక కొంతమంది ఉద్దేశ పూర్వకంగా పోర్టల్‌ను స్టక్ చేయాలని భావిస్తే తగు చర్యలు తీసుకోవాలంటే ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారని మంత్రి తెలిపారు. కేంద్రప్రభుత్వ ఎన్ ఐ సి ఆధ్వర్యంలో నిర్వహించే పోర్టల్ లో ఆధునిక అంశాలను జోడిస్తూ అత్యాధునిక వెర్షన్‌ను ప్రజలకు అందించే ప్రయత్నాలు సాగుతున్నాయి. రిజిస్ట్రేషన్లకు ఆటంకం లేకుండా పోర్టల్ అభివృద్ధి సాగుతుంది. వచ్చేనెల మొదటివారంలో గ్రామ రెవెన్యూ పాలనా అధికారులను అమలులోకి తెస్తాం. ఇప్పటికే ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభించాం. గతంలో ధరణిని తీసుకువచ్చిన సమయంలో దాదాపు 4 నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా క్రమ క్రమంగా పోర్టల్‌ను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం, పోర్టల్ అమలుకు సంబంధించి ఎంపిక చేసిన ప్రయోగాత్మక గ్రామాలలో స్వయంగా తాను పర్యటిస్తానని మంత్రి పొంగులేటి వెల్లడించారు. అదేవిధంగా సంబంధిత మంత్రులు కూడా పర్యటిస్తారని తెలిపారు. అదేవిధంగా కలెక్టర్ల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సులు నిర్వహించేందుకు నిర్ణయించాం. భూభారతిలో ఎమ్మార్వో స్థాయి నుంచి సిసిఎల్ వరకు సుమారు ఐదు స్థాయిలలో భూ సమస్యల పరిష్కారానికి వీలుగా అధికారాలు వికేంద్రీకరణ చేశాం. అంతేగాక ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల సంఖ్య ఆధారంగా ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తాం. తర్వాత కాలంలో సమస్యలు తగ్గితే ట్రిబ్యునల్స్‌ను కుదిస్తాం. ధరణిలో గతంలో ఉండే 33 మాడ్యూల్స్‌ను ఆరు మాడ్యూల్స్‌కు తగ్గించామని దీనివలస అందరికీ ఈ పోర్టల్ సులభతరంగా ఉంటుందన్నారు.

### వందేళ్లపాటు భూభారతి ఉండాలి

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి అమలు చేస్తామని తెలిపారు. శాసనసభ ఎన్నికలకు ఇది రెఫరండం అవుతుందన్నారు. మే మొదటి వారంలో గ్రామపాలనాధికారులను నియమిస్తామని చెప్పారు.

## కాంగ్రెస్‌ను నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు

ఆనందంగా ఉన్నట్టు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. "రేవంత్ పాలన వలన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలే అసంతృప్తిగా ఉన్నారు. ఇక ప్రజల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇది వాళ్ల విఫల పాలన ఫలితమే" అని అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రజల మధ్య తిరుగుతూ సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తారని కేటీఆర్ ప్రశంసించారు. "డంపింగ్ యార్డ్ వంటి కీలక సమస్యలపై పోరాడుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంచి నాయకుడిని గెలిపిస్తే, మంచి మార్పు సాధ్యమవుతుందని ఆయన నిరూపించారన్నారు. ఎన్నిక ఏదైనా, సందర్భం ఏదైనా ఈసారి ప్రజలు కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఆత్మ, తెలంగాణ స్వభిమానం కాపాడాలంటే, భరోసా నలుగురికీ కలిగించగల పార్టీ ఒక్కటే ఉంది అది బీఆర్ఎస్ అని కేటీఆర్ పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ ఉత్సవాల విజయవంతానికి కేటీఆర్ పిలుపునిచ్చారు. "ఈ నెల 27న పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం. ఒక పార్టీగా 25 సంవత్సరాల ప్రయాణం ఎలాంటి మైలురాయో ప్రతి కార్యకర్తకు అర్థమవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇది రెండవ ఘనత సాధించిన పార్టీగా మన గర్వం" అని కేటీఆర్ తెలిపారు. కేటీఆర్ సభకు ముందు భారీ ర్యాలీ నిర్వహించి కార్యకర్తలు స్వాగతం పలికారు.

## డెడ్‌లైన్.. 30రోజులు

కచ్చితంగా అమలు చేయనున్నారు. ఎవరైనా హెచ్1బీ వీసాపై వచ్చి ఉద్యోగం కోల్పోతే.. వారు నిర్ణీత సమయం దాటి అమెరికాలో ఉంటే మాత్రం చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. విద్యార్థి, హెచ్1బీ వీసాదారులు అమెరికా చట్టాలు సూచించిన అన్ని నిబంధనలు కచ్చితంగా పాటించాల్సి ఉంటుంది.

## సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం



2.85 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఇవే కాకుండా కొత్తగా రాబోతున్న రేషన్ కార్డులతో కలిపి రాష్ట్రంలో ఒక కోటి రేషన్ కార్డు దారులకు, 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందించే కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రతి సంవత్సరం 13,525 కోట్లు ఖర్చు చేస్తుందని తెలిపారు. పేద ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత, అంకిత భావాన్ని ఈ పథకం తెలియజేస్తుందని అన్నారు. కనీ వినీ ఎరుగని గొప్ప కార్యక్రమానికి రాష్ట్ర ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని తెలిపారు. గొప్ప సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి గింజను వినియోగించుకోవాలని డిప్యూటీ సీఎం రాష్ట్ర ప్రజలను ఈ సందర్భంగా కోరారు. రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం ఉచితంగా పంపిణీ చేయడమే కాదు సన్నధాన్యం సాగు చేసే రైతులకు మరోవైపు బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. సన్న ధాన్యం సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 2,675 కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు రైతు రుణమాఫీ కోసం 21 వేల కోట్లు, రైతు భరోసా కు 18 వేల కోట్లు, సన్నధాన్యం బోనస్ గా 2,675 కోట్లు, వ్యవసాయ పంపుసెట్లకు 24 గంటలు ఉచిత విద్యుత్ కోసం 12,500 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని వివరించారు. ఇవన్నీ చేపడుతూ తిరిగి పేదలకు సన్న బియ్యం అందించేందుకు 13,525 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. నియామకాల కోసం కోరి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని యువకులు సాధించుకున్నారూ. వారి కలలు నిజం చేసే క్రమంలో ఇప్పటికే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసాం, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక మిగిలిపోయిన నిరుద్యోగుల కోసం 9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం పేరిట కొత్త స్వయం ఉపాధి పథకాలను చేపట్టినట్టు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటన నాటి నుంచి సాంక్షన్ లెటర్ ఇచ్చేవరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని వివరించారు. వరుస సెలవులు, వివిధ వర్గాల విజ్ఞప్తి మేరకు రాజీవ్ యువ వికాసం గడువును ఏప్రిల్ 14 వరకు పెంచామని, మండల, జిల్లాస్థాయిలో దరఖాస్తుల పరిశీలన ఎప్పటి వరకు ముందే ప్రకటించినట్టు తెలిపారు. జూన్ 2 నుంచి 9 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాల్లో శాంక్షన్ లెటర్లు ఇచ్చే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలిపారు. ప్రకటించిన క్యాలెండర్ ను తూచా తప్పక పాటిస్తామని స్పష్టం చేశారు. రాజీవ్ యువ వికాసం కింద ఎంచుకున్న పథకానికి కనీసం మూడు రోజుల నుంచి వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం, తదుపరి గ్రౌండింగ్ పూర్తి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్టు డిప్యూటీ సీఎం వివరించారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. సమావేశంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల బోర్డు చైర్మన్ నాయుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పండగ వేళ ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా..

సదుపాయాలపై దాడుల నిలిపివేతకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిన తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించారని రష్యా, ఉక్రెయిన్ అగ్ర దౌత్యవేత్తలు పరస్పరం ఆరోపించుకున్న వేళ దాడులు చోటుచేసుకున్నాయి. సుమీ నగరంపై దాడులను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకున్నారని, ఈ దాడుల్లో నివాస భవనాలు, విద్యాసంస్థలు, కార్లు వంటివి ధ్వంసమయ్యాయని మండిపడ్డారు. పదుల సంఖ్యలో పౌరులు మృతి చెందారని చెప్పారు. ఈ ఘటనపై ప్రపంచ దేశాలు స్పందించాలని డిమాండ్ చేశారు. మాస్కో సరిగ్గా ఇటువంటి ఉగ్రచర్యలనే కోరుకుంటోందని, యుద్ధాన్ని లాగుతోందని ఆరోపించారు. రష్యాపై ఒత్తిడి లేకుండా.. శాంతి స్థాపన అసాధ్యమన్నారు. మాస్కో విషయంలో చర్చలు ఎప్పుడూ క్షిపణులు, వైమానిక దాడులను నిలువరించలేకపోయాయని, ఓ ఉగ్రవాదితో ఏ విధంగా వ్యవహరిస్తారో.. రష్యా పట్ల అటువంటి వైఖరి అవసరమన్నారు.

## రష్యా గ్యాస్ పైపులైన్ మాకు అప్పగించండి

**ఉక్రెయిన్‌ను డిమాండ్ చేసిన ట్రంప్!**

**వాషింగ్టన్(జనంసాక్షి):** ఉక్రెయిన్ భూభాగం నుంచి వెళ్లే రష్యా గ్యాస్ పైపులైనును తమకు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసినట్లు సమాచారం. ఇప్పటికే ఉక్రెయిన్-అమెరికా మధ్య ఖనిజాల ఒప్పందం విషయంలో ఇంకా ఏకాభిప్రాయం కుదరక..టెన్షన్లు పెరిగాయి. ఇటీవల ఇరు దేశాలకు చెందిన అధికారులు చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో వీలైనంత లబ్ధి పొందాలనే లక్ష్యంతో ట్రంప్ కార్యవర్గం డిమాండ్లు ఉన్నట్లు విమర్శలు మొదలయ్యాయి. ఈ చర్చల సందర్భంగా అమెరికాకు చెందిన ది ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ చేతికి సోవియట్ కాలం నాటి గ్యాస్‌పైపులైన్‌ను అప్పగించాలని కోరినట్లు తెలుస్తోంది. పశ్చిమ రష్యాలోని సుడ్‌ఝా అనే ప్రదేశం నుంచి ఉక్రెయిన్ మీదుగా స్లొవాకియా సరిహద్దులకు ఇది వెళుతుంది. దీని నుంచి ఐరోపా దేశాలకు గ్యాస్ సరఫరా అవుతుంది. రష్యాకు చెందిన గ్యాజ్‌ప్రోమ్‌తో ఉక్రెయిన్‌కు ఉన్న ఐదేళ్ల ఒప్పందం ముగియడంతో.. ఈ పైపులైన్‌ను జనవరి 1 నుంచి వాడటంలేదు. దీంతోపాటు ఇరు దేశాలు పంచుకోవాల్సిన ట్రాన్సిట్ ఫీజ్‌ను కూడా సస్పెండ్ చేశారు. ఇక ఖనిజాలు-చమురుపై ఒప్పందం విషయంలో ట్రంప్ పట్టుదలగా ఉన్న వేళ ఈ పైపులైన్ విషయం తెరపైకి వచ్చింది. గతంలో తాము ఉక్రెయిన్‌కు ఇచ్చిన సొమ్ముకు బదులు అమెరికా వీటిని డిమాండ్ చేస్తోంది.

## రెండురోజులపాటు గాలి వానలు

**ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ.**

**(జనంసాక్షి):** తెలంగాణలో మరో రెండురోజులు పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఆగ్నేయ మధ్యప్రదేశ్, పరిసర ప్రాంతాల్లో విదర్భ మీదుగా తెలంగాణ మధ్య ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం నుంచి ద్రోణి సగటున సముద్రమ ట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. కోస్తాంధ్ర, యానాం, మధ్య ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని చెప్పింది.

# నేటి నుంచి అమల్లోకి ఎస్సీ వర్గీకరణ చట్టం



చేసిన దేశంలోనే తెలంగాణ మొదటి రాష్ట్రంగా అవతరించింది. ఉప-కమిటీ సమావేశంలో వైస్ చైర్మన్ మరియు మంత్రి దామోదర్ రాజ నరసింహ, మంత్రులు సీతక్క మరియు పొన్నం ప్రభాకర్, వన్-మ్యాన్ కమిషన్‌కు నాయకత్వం వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, లా సెక్రటరీ తిరుపతి మరియు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా అమలు మార్గ దర్శకాలను కమిటీ క్షుణ్ణంగా సమీక్షించి, జిఓ జారీ చేయడానికి తుది ఆమోదం తెలిపింది. షెడ్యూల్డ్ కులాలకు ప్రస్తుతం ఉన్న 15% రిజర్వేషన్‌ను హేతుబద్ధీకరించడం ఈ చట్టం లక్ష్యం, 59 ఎస్సీ ఉప-కులాలను మూడు గ్రూపులుగా విభజించడం ద్వారా పరస్పర వెనుక బాటుతనం ఆధారంగా. గ్రూప్ 1లో 15 అత్యంత వెనుకబడిన వర్గాలు ఉన్నాయి, ఇవి ఎస్సీ జనాభాలో 3.288% ఉన్నాయి మరియు 1% రిజర్వేషన్లు కేటాయించబడ్డాయి. గ్రూప్ 3 లో 18 మధ్యస్తంగా ప్రయోజనం పొందిన సంఘాలు ఉన్నాయి, ఇవి ఎస్సీ జనాభాలో 62.74% ఉన్నాయి మరియు వాటికి 9% కేటాయించబడ్డాయి. గ్రూప్ 4లో 26 సాపేక్షంగా మెరుగైన వర్గాలున్నాయి, ఇవి ఎస్సీ జనాభాలో 33.963% ఉన్నాయి మరియు 5% రిజర్వేషన్లు పొందుతున్నాయి. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన మైలురాయి తీర్పు తర్వాత అక్టోబర్ 2024లో నియమించబడిన షమీమ్ అక్తర్ కమిషన్, %బాజ% ఉప కులాల అంతటా సామాజిక-ఆర్థిక సూచికలను అధ్యయనం చేసే పనిని చేపట్టింది. కమిషన్ 8,600 కంటే ఎక్కువ ప్రతిపాదనలు అందుకుంది మరియు జనాభా పంపిణీ, అక్షరాస్యత స్థాయిలు, ఉన్నత విద్య ప్రవేశాలు, ఉపాధి అవకాశాలు ఆర్థిక సహాయం మరియు రాజకీయ భాగస్వామ్యం యొక్క వివరణాత్మక విశ్లేషణను నిర్వహించింది. ప్రాథమిక సమర్పణ తర్వాత, అనేక సంఘాలు లేవనెత్తిన సందేహాలను పరిష్కరించడానికి దాని పదవీ కాలాన్ని ఒక నెల పాటు పొడిగించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దశాబ్దాల నాటి డిమాండ్‌ను నెరవేర్చిందని, అది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో లేదా తెలంగాణలో ఎప్పుడూ నెరవేరలేదని కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత అనేక ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా తీర్మానాలను ఆమోదించినప్పటికీ, చట్ట పరమైన మద్దతుతో ఎవరూ దానిని అమలు చేయలేదని ఆయన అన్నారు. 1999 నుండి ప్రతి అసెంబ్లీ సమావేశంలో ఈ అంశంపై చర్చించినప్పటికీ పరిష్కారం కాలేదని ఆయన గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలనే నిర్ణయానికి జాతీయ స్థాయిలో బలమైన నాయకత్వం మద్దతు ఇచ్చిందని, రాహుల్ గాంధీ తన ఎన్నికల ప్రచారంలో ఈ లక్ష్యానికి మద్దతును పునరుద్ఘాటించారు. మార్చి 18న తెలంగాణ శాసనసభ ఈ చట్టాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆ తర్వాత గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కూడా ఆమోదించారు. ఎస్సీ వర్గంలో క్రీమీలేయర్‌ను ప్రవేశపెట్టాలన్న కమిషన్ సిఫార్సును కూడా కేబినెట్ సబ్-కమిటీ తిరస్కరించింది. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఏ ఉప-సమూహాన్ని మినహాయించకుండా సమాన ప్రయోజనాలను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న ఏ ప్రయోజనాలను నీరుగార్చబోమని, అన్ని ఎస్సీ వర్గాల హక్కులను కాపాడుతూ న్యాయాన్ని పెంపొందించడానికి వర్గీకరణ రూపొందించబడిందని ఆయన హామీ ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీలకు ప్రస్తుతం 15% రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని, తెలంగాణలో ఎస్సీ జనాభా దాదాపు 17.5% పెరిగిందని ఆయన పేర్కొన్నారు. 2026 జనాభా లెక్కల డేటా అందుబాటులోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం రిజర్వేషన్లను పెంచే విషయాన్ని పరిశీలిస్తుందని ఆయన అన్నారు.

## బిల్డర్ల సమస్యలు పరిష్కరిస్తాం

**హైదరాబాద్(జనంసాక్షి):** నిర్మాణ రంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. బిల్డర్ల సమస్యలు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆదివారం నిర్వహించిన 'సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్' వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఉత్తమ్ హాజరయ్యారు. పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. "హైదరాబాద్ అభివృద్ధికి బిల్డర్లు కృషి చేయాలి. నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్‌రోడ్డు, కృష్ణా-గోదావరి జలాల తరలింపు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అయ్యాయి. ఈ అభివృద్ధిని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకుపోతుంది.

## అనకాపల్లిలో విషాదం

తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటకు చెందినవారు ఎక్కువమంది ఉన్నట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. %మృతుల వివరాలు ఇవీ.. మృతి చెందిన వారిలో 1. అప్పికొండ తాతబాబు (50), 2. సంగరాతి గోవింద్ (45), 3. దాడి రామలక్ష్మి (38), 4. దేవర నిర్మల (36), 5. పురం పాప (40), 6. గుంపిన వేణుబాబు (40), 7. శానవెల్లి బాబురావు(56) 8. చదలవాడ మనోహర్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీరంతా బాణాసంచా తయారీ కేంద్రంలో కూలి పనికి వచ్చినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలిని అనకాపల్లి కలెక్టర్ విజయకృష్ణన్ పరిశీలించారు. క్షతగాత్రుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు. సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయన.. క్షతగాత్రులను మెరుగైన చికిత్సకోసం కేజీహెచ్‌కు తరలించాలని ఆదేశించారు. కోటవురట్ల మండల కేంద్రానికి మూడు కి.మీల దూరంలో ఈ విషాదం చోటుచేసుకుంది. తారాజువ్వల తయారీకి పేరొందిన ఈ కర్మాగారంలో బాణసంచా తయారు చేస్తున్న సమయంలో భారీ పేలుడు చోటుచేసుకుంది. ఈ పేలుడు ధాటికి నిర్మాణం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. క్షతగాత్రుల్లో ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఘటనా స్థలం వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పేలుడు సమయంలో పరిశ్రమలో 15మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది, ఈ ఘటనపై కలెక్టర్ విజయకృష్ణన్ విచారణకు ఆదేశించారు. కాగా కోటవురట్ల మండలంలో విషాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హోంమంత్రి అనిత, కలెక్టర్, ఎస్పీలతో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. బాధితుల ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని సీఎంకు అధికారులు వివరించారు. మరోవైపు, ఈ ఘటనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని నర్సీపట్నం ఆర్డీవోను ఆదేశించారు. నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిని ఆయన అప్రమత్తం చేశారు. బెడ్లు, వెంటిలేటర్లు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కోటవురట్ల ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హోంమంత్రి అనితతో ఫోన్‌లో మాట్లాడి ఈ ఘటనపై ఆరా తీశారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**మృతుల కుటుంబాలకు రూ.15లక్షల పరిహారం**

అనకాపల్లి జిల్లాలో బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్నిప్రమాదం ఘటనలో ఎనిమిది మంది మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. కొటవురట్ల మండలం కైలాసపట్నంలో జరిగిన ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. అగ్నిప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికీ రూ.15లక్షలు చొప్పున ఆయా కుటుంబాలకు పరిహారంగా అందించనున్నట్లు హోంమంత్రి అనిత వెల్లడించారు. అగ్నిప్రమాదం ఘటన గురించి తెలుసుకున్న హోంమంత్రి అనిత హుటాహుటిన అక్కడికి వెళ్లి ఘటనా స్థలాన్ని పరిశీలించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. అనకాపల్లి అగ్నిప్రమాదంపై స్థానికులు, అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు.

# కేంద్ర మంత్రికి పెన్షనర్ల గోడు



(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి) :

హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు శాఖామాత్యులు జి.కిషన్ రెడ్డి స్వగృహంలో బొగ్గు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘాల నాయకులు మంత్రిని కలిసి 63 పేజీల సమగ్ర నివేదికలో, సీఎంపిఎఫ్ విధానం పైన కాగ్ ఎత్తి చూపిన తప్పిదాలు సీఎంపిఎఫ్ బోర్డ్ ఆఫ్ ట్రస్ట్, పార్లమెంట్ కమిటీ చేసిన సూచనలు,గత ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి, పది సంవత్సరాలనుంచి ఢిల్లీ హైకోర్టులో తేలని కేస్ గురించి ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పెన్షన్ పెంపుదల కొరకు చేపట్టవలసిన అంశాలను సమగ్ర నివేదిక లో పేర్కొనబడిందని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ పెంచాలని, బొగ్గు గనుల్లో పని ప్రమాదకరమైనదని, ఎన్నో అవస్థలు పడి సింగరేణి, కోల్ ఇండియా కంపెనీలు లాభాల బాటలో పయనించడానికి ఎన్నో త్యాగాలు చేసినారని పదవి విరమణ తరువాత పెన్షన్ పెరుగుదల లేకపోవడంతో పేదరికంలోకి నెత్తివేయబడుతున్నారని,లాభాలు ఆర్జిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన చమురు సంస్థలు ఓఎన్‌జిసి, నాల్కో కంపెనీలోని విశ్రాంతీలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి అభినందన పూర్వక ప్రత్యేక ఆర్థిక సహకారం అందిస్తున్నారని, సింగరేణి సంస్థ లాభాలు గడిస్తున్నందువలన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు కూడ ప్రత్యేక ఆర్థిక సహకారం అందించాలని వినతి పత్రం సమర్పించారు. ఇందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందిస్తూ బొగ్గు విశ్రాంత ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానని, సింగరేణి విశ్రాంతీయులకు ప్రత్యేక ఆర్థిక సహకారం కోసమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ వ్రాస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.వాసుదేవ రావు, ప్రధాన కార్యదర్శి జె.వి.దత్తాత్రేయులు, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.ఆర్.సి రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఎం.బాబు రావు, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సత్యనారాయణ రెడ్డి,శ్రీధర్ రావ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం ను ఏర్పాటు చేసిన బి.ఎం.ఎస్ నాయకులు పులి రాజి రెడ్డికి రిటైర్డ్ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జీవితాన్నిచ్చింది

- సింగరేణి సీఎండీ బలరాం
- అంబేద్కర్ యూనివర్సిటీ నాకు అమ్మ లాంటిది
- వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సూర్య ధనుంజయ
- పూర్వ విద్యార్థులే అనుసంధానకర్తలు
- ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి



(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి): డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం (ఏఏఏఓయూ) ఆధ్వర్యంలో "సామాజిక సాధికారత ఉత్సవాల్లో భాగంగా విశ్వవిద్యాలయ గ్లోబల్ అలుమ్ని మీట్ (ప్రపంచ పూర్వ విద్యార్థుల సదస్సు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నారని, పూర్వ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభతో సమాజాభివృద్ధికి పాటు పడుతున్నారని వివరించారు. అటు విశ్వవిద్యాలయానికి ఇటు సమాజానికి అనుసంధానకర్తలు అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పది వేల మంది పూర్వ విద్యార్థులతో పెద్ద స్థాయిలో సదస్సు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొని తమతమ జీవిత అనుభవాలను నెమరు వేసుకున్నారు. వారిలో వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకుపతి ప్రొ.సూర్య ధనంజయ్ మాట్లాడుతూ ఓ మారు మూల తండా నుంచి వచ్చిన నన్ను అంబేద్కర్ యూనివర్సిటీ అమ్మలా ఆదరించిందని పేర్కొంటూ కన్నీటి పర్యంతం అయ్యారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ. ఎన్. బలరామ్. ఐ.ఆర్.ఎస్., మాట్లాడుతూ ఆటో నడుపుకునే తనకు ఈ యూనివర్సిటీ కొత్త జీవితాన్ని ఇచ్చిందని వెల్లడించారు. తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కట్టా హైమవతి, ఐ.ఏ.ఎస్., గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (ఆంధ్రప్రదేశ్) సెంట్రల్ కమీషనర్ సాధు నరసింహ రెడ్డి, ఐ.ఆర్.ఎస్.,బీ సైబరాబాద్ (శంషాబాద్ ట్రాఫిక్ డివిజన్) అసిస్టెంట్ కమీషనర్ పరికే నాగభూషణంబీ 2018లో ప్రపంచ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ బంగారు పతక విజేత మస్కు ప్రవీణ్ కుమార్‌బీ ఆర్మీ ఆర్డినెన్స్ కార్ప్స్ జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్ నాయబ్ సుబేదార్ షబ్బీర్ ఖాన్‌బీ సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహిత, రచయిత, జర్నలిస్ట్, యాంకర్ నునావత్ కార్తీక్‌బీ నంది అవార్డు గ్రహీత సినీ నటి వడ్లమూడి కల్పనబీ పారిశ్రామిక వేత్త వరకాల విజయ లక్ష్మిబీ ధాత్రి కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ పమిడికల్వ మధుసూదన్ పాల్గొని తమ మర్చిపోలేమని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు జ్యోతి రెడ్డి(అమెరికా), స్ఫూర్తి జితేందర్(అమెరికా), చెన్న రాగిణి (కెనడా), డేవిడ్ రాజ్ తోకల (లండన్), భరణి శేషపు (జర్మనీ), దుర్దానా తలత్ షైస్తా (రియాద్), డి. స్రవంతి (దుబాయ్), వేల్పుల సౌమ్య (ఆస్ట్రేలియా), సుప్రియా శర్మ (యుఎస్‌ఎ), నసీన్నా అలీ దుబాయ్), జి. లలిత స్మిత (కెనడా), సావిత్రి సి (దుబాయ్), పగడాల సుని కుమార్ (కెనడా),శివ కుమార్ (యుఎస్‌ఎ), మమత ఎమ్ ధంతాల్ (కెనడా), జి. ఉషశ్రీ లక్ష్మి (దుబాయ్), వల్లేటి పూజిత (కెనడా), రజినీ కుమారి ముళ్లపూడి (యుఎస్‌ఎ), తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గౌరవ గౌరవ అతిథిగా విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పా చక్రపాణిబీ రిజిస్ట్రార్, డా.ఎల్.విజయ కృష్ణా రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ యూ.జి.సి డెబ్ డైరెక్టర్ ప్రొ.పల్లవీ కాబ్డే, పూర్వ విద్యార్థుల సంఘం నోడల్ అధికారి డా. బానోత్ ధర్మా, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు సాజిదా ఖాన్‌బీ డా. డి. ఉదయనిబీ ఎన్.యాదగిరిబీ కార్యనిర్వాహక సభ్యులు ప్రొ.కె. చంద్రకళ, ఎండి హబీబుద్దీన్, ఎం. రుషేంద్రమణి, కె. మంజుల, వి. చంద్ర కుమార్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులూ ధైర్యంగా ఉండండి

- ఇది రైతు పక్షపాత ప్రభుత్వం
- వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మెన్ కోదండరెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) : రైతులంతా ధైర్యంగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని వ్యవసాయ, రైతు కమిషన్ ఛైర్మెన్ కోదండరెడ్డి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరుగుతున్న తెలంగాణ రైతు మహోత్సవం -2025 ఆదివారం మూడో రోజు రైతు మహోత్సవంలో వందలాది మంది రైతులు హాజరయ్యారు. సుదూర ప్రాంతాల నుండి రైతులు వచ్చి సందర్శించారు. హైదరాబాద్ నగర ప్రజలు కూడా రైతు మహోత్సవంలో పాల్గొన్నారు. మూడో రోజు కూడా రైతు మహోత్సవ వేడుకలో వ్యవసాయ, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి పాల్గొన్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన రైతుల వివరాలు, వారు సాగుచేసే పంటల సమాచారం, వాతావరణ పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని పాలన సాగిస్తున్నారని, ఇప్పటి వరకు చేపట్టిన పథకాల్లో రైతులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్నీ గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. వ్యవసాయంలో యాంత్రికరణను జోడించాలని పురుగుమందులు, రసాయనాల వాడకం తగ్గించి పంటలు సేంద్రియ పద్ధతుల్లో సాగుచేయాలని సూచించారు. రైతులకు ఏకకంలో 2 లక్షల రుణమాఫీ, సన్నాలకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, ఆత్మీయ భరోసా లాంటి పథకాలు అన్నదాతకోసమే వచ్చినట్లు చెప్పుకొచ్చారు. భూసార పరీక్షలు చేసిన తర్వాతే దానికి తగ్గట్టుగా పంటలు సాగుచేయాలన్నారు. వాణిజ్య పంటలు కాకుండా ఎక్కువగా ఉద్యానవన పంటలవైపు రైతులు మొగ్గుచూస్తే బెటర్ అని చైర్మన్ కోదండరెడ్డి రైతులకు సలహా ఇచ్చారు.

# అప్పు చేయలేని శ్రీధర్ బాబు అబద్ధాలు

- బీజేపీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్ (జనంసాక్షి) : మంత్రి శ్రీధర్ బాబుపై తెలంగాణ బీజేపీ కీలక నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అప్పు చేయలేని శ్రీధర్ బాబు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇకనైనా శ్రీధర్ బాబు ప్రజలను తప్పుదోవ పట్టించే పనులు మానుకోవాలని హితవు పలికారు. రుణం కోసం రూ.170 కోట్ల కమీషన్ ఇచ్చారని.. ప్రజాధనాన్ని కమీషన్‌గా ఎలా ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు ఇలా అందరూ కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన చెందారు. అంతేకాదు.. హెచ్‌సీయూ భూముల వ్యవహారంలో కేటీఆర్ హస్తం ఉన్నట్లు తమకు అనుమానంగా ఉందని ఆరోపించారు. హెచ్‌సీయూ భూములు అమ్ముకుంటున్న సీఎం రేవంత్ రెడ్డికి సహకరిస్తున్న బీజేపీ ఎంపీ ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ ఎంపీ పేరు బయటపెట్టే దమ్ము లేనప్పుడు పదే పదే మీడియా ముందు గగ్గోలు పెట్టడమైనా ఆపేయాలని సూచించారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, మావోయిస్టుల మధ్య సయోధ్య కుదరాలి

- 18న ఎస్వీకేలో సభ

హైదరాబాద్ (జనంసాక్షి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు - మావోయిస్టు పార్టీ కాల్పుల విరమణ పాటించాలనే నినాదంతో ఈ నెల 18న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సభ నిర్వహించనున్నారు. దండకారణ్యంలో ఆదివాసీ జాతి హననాన్ని అడ్డుకుందామని రాజ్యాంగంలోని 5వ, 6వ షెడ్యూల్ ప్రాంతాలను కాపాడుకుందామనే నినాదంతో ఈ సభ నిర్వహిస్తున్నట్టు భారత్ బచావో సంస్థ ప్రతినిధులు ప్రొఫెసర్ మనోరంజన్ మహంతి, డాక్టర్ గోపీనాథ్ ఎంఎఫ్, గాదె ఇన్నారెడ్డి, జంజర్ల రమేష్ బాబు తెలిపారు. ఈ సభకు వక్తలుగా జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, జస్టిస్ కోల్సే పాటిల్, భారత్ బచావో చైర్మెన్ ప్రొఫెసర్ మనోరంజన్ మహంతి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి భక్త చరణ్‌దాస్, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, అల్లం నారాయణ, కె.శ్రీనివాస్ సోనిసోరి పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దండకారణ్యంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మావోయిస్టుల, ఆదివాసుల హననం ఆగాలంటే సీజ్ ఫైర్, శాంతి చర్చలే ఏకైక మార్గమని, ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, మావోయిస్టు పార్టీ శాంతి చర్చలను జరపాలని, కార్యక్రమాల్లో విప్లవాభిమానులందరూ పాల్గొనాలని కోరారు.

# ఆర్‌టిసి బస్సు కిందపడి యువకుడు మృతి





- ఘటనకు కారణమైన ట్రాఫిక్ కానిస్టేబుల్ పరార్

హైదరాబాద్ (జనంసాక్షి) : ట్రాఫిక్ పోలీసులను తప్పించుకునే క్రమంలో ఆర్‌టిసి బస్సు కింద యువకుడు పడి మృతిచెందిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఐడిపిఎల్ వద్ద చోటుచేసుకుంది. యువకుడు మృతిచెందడంతో అతడి బంధువులు, వాహనదారులు ఆందోళన చేయడంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు. దీంతో బాలానగర్ ప్రాంతంలో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కోనసీమ జిల్లా, ముమ్మిడివరం మండలం, గేదలంక గ్రామానికి చెందిన జోష్‌బాబు (35) భార్య ఇద్దరు పిల్లలతో కలిసి కుత్బుల్లాపూర్, షాపూర్, రొడామొస్త్రీ నగర్‌లో ఉంటూ కార్పెంటర్ పనిచేస్తున్నాడు. తన సోదరుడు ఫణికుమార్ పంజాగుట్టకు రమ్మని చెప్పడంతో బైక్‌పై ఇంటి నుంచి సోదరుడి వద్దకు బయలు దేరాడు. బాధితుడు బైక్ వస్తుండగా ఐడిపిఎల్ వద్ద ట్రాఫిక్ పోలీసులు ఛాలాన్లు తనిఖీ చేస్తున్నారు. జోష్‌బాబు వారి వద్దకు రాగానే ట్రాఫిక్ కానిస్టేబుల్ గోపాల్ షర్ట్ కాలర్ పట్టుకుని గుంజడంతో ఒక్కసారిగా అదుపు తప్పి కిందపడిపోయాడు. అదే సమయంతో ఆర్‌టిసి బస్సు జోష్ బాబు తలపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జోష్ బాబు బంధువులు, వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్లే వ్యక్తి మృతిచెందాడని ఆందోళనకు దిగారు. దీంతో ప్రమాదానికి కారణమైన ట్రాఫిక్ కానిస్టేబుల్ అక్కడి నుంచి పరారయ్యాడు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసు ఆందోళన చేస్తున్న వారిని అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించగా వారితో వాగ్వాదానికి దిగారు. పోలీసులతో వాగ్వాదానికి దిగిన వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జి చేశారు. దీంతో బాలానగర్‌లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

# కమిషన్ నోటీసులు ఇవ్వడం ఇదే ప్రథమం

- బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : టిజిపిఎస్సికి క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డి అన్నారు. టిజిపిఎస్సి తనకు పరువునష్టం నోటీసులు ఇవ్వడంపై ఆయన స్పందించారు. పూర్తి ఆధారాలతో గ్రూప్-1 అవకతవకలను బయటపెట్టామని పేర్కొన్నారు. కానీ, వాటిపై టిజిపిఎస్సి సమాధానం చెప్పట్లేదని ఎద్దేవా చేశారు. కమిషన్ ఇలా పరువునష్టం నోటీసు ఇవ్వడం దేశంలోనే ప్రథమం అని తెలిపారు. నోటీసులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ అభ్యర్థులకు జవాబివ్వడంలో చూపించాలని సూచించారు. టాప్ 500లో ఒక్క తెలుగు మీడియం అభ్యర్థి కూడా ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు రెండు వేర్వేరు హాల్ టిక్కెట్స్ ఎందుకు ఇచ్చారని, మహిళలు, పురుషులకు వేర్వేరు కేంద్రాలు ఎందుకు ఏర్పాటు చేశారని అడిగారు. 46 సెంటర్లుంటే 2,3 సెంటర్ల నుంచి టాపర్స్ ఎందుకు వచ్చారని, రిటైర్డ్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో గ్రూప్-1 పేపర్లు దిద్దిస్తారా? అని దుయ్యబట్టారు. గ్రూప్-1 అవకతవకలపై పోరాటం కొనసాగిస్తామని, అవకతవకలపై న్యాయవిచారణ జరిపించాలని, అలా జరిపిస్తే.. అన్ని ఆధారాలు చూపిస్తామని స్పష్టం చేశారు. తాను కూడా టిజిపిఎస్సిపై పరువు నష్టం దావా వేయబోతున్నట్లు తెలిపారు.

# బాలుడిపై ఉపాధ్యాయుడి దౌర్జన్యం

- 1వ తరగతి విద్యార్థిని తీవ్రంగా కొట్టిన టీచర్
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో దారుణం






గంభీరావుపేట (జనంసాక్షి) : గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీటుపీజీ క్యాంపస్‌లో శనివారం దారుణ ఘటన చోటుచేసుకుంది. స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగరీత్యా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు దేవరాజు ఒకటో తరగతి చదువుతోన్న బాలుడు లవన్ సాయి కుమార్‌పై శారీరక దాడికి పాల్పడ్డాడు. విద్యార్థి తరగతిలో అల్లరి చేశాడనే కారణంతో ఉపాధ్యాయుడు అతని వీపుపై బలంగా కొట్టినట్టు సమాచారం. ఇంటికి చేరిన బాలుడి పైన గాయాలను గమనించిన తల్లి, వెంటనే కుటుంబ సభ్యులతో కలిసి పాఠశాల వద్దకు చేరుకున్నారు. అయితే అప్పటికే పాఠశాల సమయం ముగియడంతో ఉపాధ్యాయుడు అక్కడి నుంచి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం మాట్లాడుతూ, దేవరాజు మానసిక స్థితి పూర్తిగా స్థిరంగా లేదని, గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయుడిని వెంటనే విధుల నుంచి తొలగించాలనే డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గాయాలపాలైన బాలుడిని చికిత్స నిమిత్తం సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
## "మహిళా సాధికారతా" శిల్పి

జనంసాక్షి

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భారత రాజ్యాంగం యొక్క ప్రధాన రూపకర్త గా పూజించబడే వ్యక్తి.మహిళల సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ, అలాగే సాధికారత సమస్యలపై విప్లవాత్మక ఆలోచనలు కలిగిన దార్శని కుడు. ఆయన సామాజిక న్యాయం పట్ల నిబద్ధత, కులం మరియు పితృస్వామ్యం వంటి భావాలు లోతుగా పాతుకుపోయిన అణచివేత వ్యవస్థలను సవాలు చేస్తూ, మహిళల సంక్షేమం మరియు అభివృద్ధికి బలమైన పునాదిని వేశాయి. అంబేద్కర్ రాజ్యాంగ సహకారం జెండర్ సమానత్వం లేనిదే సామాజిక న్యాయం, నిజమైన ప్రజాస్వామ్యం వికసించ దనే ఆయన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ వ్యాసం, భారత రాజ్యాంగంలో ఆయన చేర్చిన నిబంధనల ద్వారా మహిళల సాధికారత కోసం అంబేద్కర్ యొక్క దృష్టి కోణాన్ని, ఆయన భావాలను విశ్లేషిస్తుంది.



అంబేద్కర్ మహిళల అణచివేతను కులం, పితృస్వామ్య వ్యవస్థలతో అనుసంధానిస్తూ, వాటిని పరస్పరం అల్లుకున్న దోపిడీ వ్యవస్థలుగా గుర్తించారు. ముఖ్యంగా అణగారిన వర్గాల మహిళలు విద్య, ఆస్తి, మరియు వ్యక్తిగత స్వాతంత్ర్యం వంటి ప్రాథమిక హక్కులను కోల్పోయారని ఆయన గ్రహించారు. మహిళల సంక్షేమం కోసం ఆయన చేసిన పోరాటం కేవలం మాటలకే పరిమితం కాదుబీ ఇది చట్టపరమైన మరియు రాజ్యాంగ యంత్రాంగాల ద్వారా వ్యవస్థాగత అసమానతలను తొలగించే ఉద్దేశ్యంతో జరిగిన ఉద్యమం. సామాజిక మరియు ఆర్థిక సాధికారత మహిళల రాజకీయ శక్తికి మరియు సమగ్ర అభివృద్ధికి ఆధారమని ఆయన నమ్మారు, ఈ సూత్రం రాజ్యాంగంలో స్పష్టంగా కనిపిస్తుంది.

అంబేద్కర్ యొక్క లింగ సమానత్వ దృష్టికి ఆధారం ఆర్టికల్ 14, ఇది లింగ భేదం లేకుండా అందరికీ చట్టం ముందు సమానత్వం మరియు సమాన చట్ట రక్షణను హామీ ఇస్తుంది. ఈ నిబంధన, కుటుంబం మరియు ఆస్తి విషయాలలో మహిళలను అణచివేసే వివక్షపూరిత వ్యక్తిగత చట్టాల నుండి విముక్తి కల్పించింది. మహిళలు పురుషులతో సమానమైన చట్టపరమైన రక్షణను పొందేలా ఈ ఆర్టికల్ నిర్ధారించింది. ఇది లింగ ఆధారిత అన్యాయాలను సవాలు చేయడానికి ఒక ఆధార ఆయుధాన్ని అందించింది. చారిత్రాత్మక అసమానతలను సరిదిద్దడానికి భారత ప్రభుత్వం చురుకుగా జోక్యం చేసుకోవాలనే ఆయన నమ్మకం ఈ ఆర్టికల్‌లో ప్రతిఫలిస్తుంది.

ఆర్టికల్ 15 ఈ నిబద్ధతను మరింత బలపరుస్తుంది, లింగం ఆధారంగా వివక్షను నిషేధిస్తుంది. మహిళల అభివృద్ధి కోసం ప్రత్యేక నిబంధనలను చేపట్టే అవకాశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందించడం ద్వారా, అంబేద్కర్ సమానత్వాన్ని సమతుల్యం చేశారు. విద్య, ఉపాధి రంగాల లో రిజర్వేషన్ల వంటి సానుకూల చర్యలకు ఈ ఆర్టికల్ రాజ్యాంగానికి ఆధారాన్ని అందించింది. అంబేద్కర్ యొక్క దూరదృష్టి, మహిళల అభివృద్ధిని భారత ప్రభుత్వం చురుకుగా సమర్థించాలని నొక్కి చెప్పింది, ఈ లక్ష్యం ఈ రోజు మహిళల విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలలో స్పష్టంగా కనిపిస్తుంది.

ఆర్థికంగా, ఆర్టికల్ 16 ద్వారా అంబేద్కర్ మహిళలకు సమాన ఉపాధి అవకాశాలను హామీ కల్పించారు. లింగ వివక్షను నిషేధించడం ద్వారా, ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలకు ద్వారాలు తెరిచారు.ఇది ఆర్థిక స్వాతంత్ర్యానికి కీలకమైన దశ. సమానమైన పనికి వేతనంతో కార్యాలయాల లో పురుషులతో పాటు సమానంగా గౌరవం,మర్యాద, మన్నన లభించటం కోసం ఆయన చేసిన కృషి న్యాయవాదం నిరుపమానమై నది. ఆర్టికల్ 39(డీ)లో ఈ విషయం మరింత బలపడింది. ఈ నిబంధనలు కేవలం చట్టపరమైన రక్షణలు మాత్రమే కాదు, పురుషాధిక్య సమాజంలో... ఆర్థిక వ్యవస్థలో మహిళల స్థితిని సమోన్నతంగా నిలబెట్టే పరివర్తన సాధనాలు.

రాజకీయంగా, ఆర్టికల్స్ 325 అలాగే 326 ద్వారా అంబేద్కర్ సార్వత్రిక ఓటు హక్కు, సమాన ఓటింగ్ హక్కులను హామీ చేశారు. మహిళల రాజకీయ పాల్గొనడం పరిమితంగా ఉన్న ఆ కాలంలో, ప్రజాస్వామ్య ప్రక్రియలో మహిళలను సమాన భాగస్వాములుగా చేర్చాలనే ఆయన నిర్ణయం విప్లవాత్మకమైంది. ఓటు వేసే హక్కు , అలాగే ఎన్నికల్లో పోటీ చేసే హక్కు, మహిళలకు తమ హక్కుల కోసం పోరాడే మరియు జాతీయ భవిష్యత్తును రూపొందించే శక్తిని అందించింది. అంబేద్కర్ మహిళల సామాజిక న్యాయం పట్ల ఆందోళన వ్యక్తిగత జీవితాలకు విస్తరించింది. హిందూ వ్యక్తిగత చట్టాల సంస్కరణ కోసం ఆయన పోరాడిన హిందూ కోడ్ బిల్లు, ఆర్టికల్ 44లో ప్రతిఫలి స్తుంది, ఇది ఏకరూప పౌర చట్టం కోసం పిలుపుని చ్చింది. వివాహం, విడాకులు, మరియు వారసత్వం లో మహిళల హక్కులను రక్షించడం ద్వారా, ఆయన మహిళలను అణచివేసే సాంప్రదాయ ఆచారాల నుండి విముక్తి కల్పించారు.

రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, ముఖ్యంగా ఆర్టికల్ 39, సమాన వేతనం, తగిన జీవనోపాధి, మరియు దోపిడీ నుండి రక్షణను నొక్కి చెబుతాయి. విద్య అనేది సాధికారతకు ఒక సాధనంగా ఆర్టికల్ 41లో ప్రతిఫలిస్తుంది, ఇది అందరికీ విద్యను అందిస్తుంది. అంబేద్కర్ యొక్క రాజ్యాంగ నిబంధనలు కేవలం చట్టపరమైన హక్కులు మాత్రమే కాదుబీ అవి మహిళల గౌరవం, సమానత్వం, మరియు స్వాయత్తతతో జీవించే సమాజానికి ఒక రూపకల్పన. చివరిగా...డాక్టర్ అంబేద్కర్ యొక్క మహిళా సాధికారత లక్ష్యం భారత రాజ్యాంగంలో అమరత్వం పొందింది. ఆర్టికల్స్ 14, 15, 16, 39, 325, మరియు 326 అనేవి, ఆయన యొక్క సామాజిక, ఆర్థిక, రాజకీయ, మరియు చట్టపరమైన న్యాయం కోసం అలుపెరగని పోరాటాన్ని ప్రతిబింబిస్తాయి. ఆయన దృష్టి ఈ రోజు కూడా లింగ సమానత్వం కోసం, న్యాయం కోసం ఉద్యమాలను ప్రేరేపిస్తుంది. ప్రతి మహిళ ఆయన కోరిన హక్కులను, అవకాశాలను అనుభవించే వరకు పోరాటం కొనసాగాలని గుర్తు చేస్తుంది.



డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

# భవిష్యత్ వెలుగు రేఖ
# బాబాసాహెబ్


డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్.. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయులకు పరిచయం చేయనక్కర లేని పేరు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుంది.అంటరానితనంపై ఆయన పూరించిన సమరశంఖం నేటికీ ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతూనే ఉంది. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడాయన.దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయింది. అంబేద్కర్ జయంతి ఇవాళ.ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోంది.కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కో కూడదని అణగారిన వర్గాలకు అండగా నిలబడ్డారు.ఆయన చేపట్టిన కార్యక్రమాలు ఇప్పటికీ చారిత్రాత్మకమైనవి. నేడు (ఏప్రిల్ 14) ఆ మహానుభావుడి జయంతి. ఈ సందర్భంగా ఆయనకు యావత్ భారతావని నివాళులు అర్పిస్తోంది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 1891లో ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అంబవాడేలో రామ్ జీ, భీమా బాయి దంపతులకు జన్మించారు. తండ్రి రామ్ జీ బ్రిటీష్ భారతీయ సైన్యంలో సుబేదార్‌గా పని చేసేవారు. అంబేద్కర్ చిన్ననాటి నుంచి అంటరానితనాన్ని ఎదుర్కొన్నారు. మెహర్ కులానికి చెందిన ఆయణ్ని అప్పట్లో పాఠశాల గది బయట కూర్చోపెట్టేవారు. ఇలా అగ్రకులాలవారి ఆధిపత్యపోరుని తట్టుకుని 1900లో ప్రభుత్వ పాఠశాలలో చేరారు. అక్కడ హేళనలు, అవమానాలపై తిరగబడ్డారు.ఈ వివక్షలన్నింటినీ ఎదుర్కొంటూ మెట్రిక్యులేషన్ అత్యధిక మార్కులతో పాసయ్యారు. తరతరాలుగా బడుగు, బలహీనవర్గాలను దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా అంబేద్కర్.వారి అభ్యున్నతకి రిజర్వేషన్లు కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. అలాగే అంటరానితనం, అస్పృశ్యతను శిక్షార్హమైన నేరంగా చేశారు.అంతేకాదు ఆర్థికవేత్తగా కూడా ఎంతో గొప్పగా పేరు సంపాదించారు. పారిశ్రామి కీకారణ, వ్యవసాయాభివృద్ధి దేశానికి ఊతమిస్తాయని బలంగా నమ్మారు.బాల్యం నుండి దళితుడిగా అనుభవించిన కష్టాలు మరెవరికి రాకూడదని అంటరానితనం పేరిట జరుగుతున్న వివక్షను తొలగించ డానికి ఇరవయ్యేళ్లకే కులాల సమస్యను గ్రంథస్థం చేసిన మహామేధావి.బాబాసాహెబ్ అంబేద్కర్ మేథో సంపత్తికి, అపార దేశభక్తికి ఆయన నిర్మించిన రాజ్యాంగమే నిదర్శనం.స్వాతంత్ర్యానంతరం 43 ఏండ్ల తదుపరి అంటే,1990లో అంబేద్కర్‌కు అత్యున్నత భారతరత్న ప్రకటించడం చూస్తే ఆయన పట్ల పాలకులు అవలంబించిన తీరు అర్థమవుతుంది.భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 72ఏళ్ళు దాటినా అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రకారం దళిత, ఆదివాసీ గిరిజనులు ఇంకా వెనుకబడి ఉండటానికి గల కారణాలను ఇప్పటి వరకు కేంద్రం,రాష్ట్రాల్లోని పాలకులు అధ్యయనం చేసిన దాఖలాలు లేవు.రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఆదివాసీ గిరిజనులకు చోటు కల్పించిన ప్రత్యేక హక్కులు,చట్టాలు, రిజర్వేషన్లు గమనిస్తే అంబేద్కరును గిరిజనుల తొలి ఆత్మ బంధువుగా పరిగణించవచ్చు.ఆర్యులకు ముందు మన దేశంలో వర్ణవ్యవస్థ, కులవ్యవస్థలు లేవు.వీరు స్థిరపడిన తర్వాత దేశంలో మాల జాతుల వారు అణచివేయబడుతున్నారు.దేశ జనాభాలో 85 శాతంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలు చట్టసభల్లో అధికారాన్ని కైవసం చేసుకోవాలన్న ముందు చూపుతో రిజర్వేషన్లు, రాజ్యాధికారం అనే సంకల్పాన్ని ప్రకటించారు అంబేద్కర్.1946లో ప్రణాళికలను రాజ్యాంగ నిర్మాణంలోకి ప్రవేశ పెడుతున్నప్పుడు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ఆకళింపు చేసుకొని బాహ్య సమాజానికి సుదూరంలో వున్న అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ తెగల అభివృద్ధి గురించి ఆలోచన చేశారు. తాత్వికతతో మహనీయుడు అంబేద్కర్ లిఖించిన ఆర్టికల్-3 వల్ల మాత్రమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాకార మైంది. ఈ మహత్ సంకల్పానికి నాటి సాక్షి జలదృశ్యానికి కూతవేటు దూరంలో మహోజ్వల దృశ్యం ఈ 14న ఆవిష్కృతం కానున్నది. తమ మార్గదర్శి, భవిష్యత్ వెలుగు రేఖ బాబాసాహెబ్‌ను తెలంగాణ సమున్నతంగా ప్రతిష్టింపజేసు కొనబోతున్నది.తెలంగాణ సచివాలయంలో అంబరమంతా అంబేద్కర్ 125 అడుగుల లోహమూర్తి, ఆయన విగ్రహాల్లో దేశంలోనే ఎత్తైనది.ఈ పీఠం ఎత్తు 56 అడుగులు, విగ్రహం బరువు 465 టన్నులు, విగ్రహం వెడల్పు 45 అడుగులు, ప్రాంగణం విస్తీర్ణం 11 ఎకరాలు, రూ. 146 కోట్లు కేటాయించి నిర్మాణాన్ని చేపట్టారు. విగ్రహం కింద స్మారక భవన విస్తీర్ణం మూడు అంతస్తుల్లో 27,556 అడుగులు, ఇది 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం యొక్క విశిష్టత.తెలంగాణ రాష్ట్రం ఇంత ఎత్తైన విగ్రహాన్ని నెలకొల్పి,దేశంలోనే మొదటిసారిగా పాలనా సౌధానికి ఆ మహనీయుని పేరు పెట్టారు. తమ పథ నిర్దేశకునికి ఒక జాతి ఘటించే నివాళి ఇంతకంటే ఘనంగా మరెక్కడా ఉండబోదు.అంబేద్కర్ విరచిత రాజ్యాంగం సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, ఆలోచనలోనూ, భావ ప్రకటనలోనూ, మత విశ్వాసాలలోనూ, ఆరాధనలోనూ, స్వేచ్ఛను, జీవనావకా శాల్లో, సామాజిక విషయాల్లో సమానత్వాన్ని, వ్యక్తి గౌరవాన్ని, జాతీయ ఐక్యతను, సమగ్రతను పెంపొందించుకునే విధంగా సౌభ్రాతృత్వాన్ని కల్పించి, మనకు ఇచ్చింది.అలాంటి అంబేద్కర్‌ను సమున్నతంగా నిలబెట్టడమంటే రాజ్యాంగ పీఠికను ఔదలదాల్చడం, ఆరునూరైనా, ఏదేమైనా సర్వసమతను స్థాపించడం, సమసమాజ నిర్మాణం చేయడం మన అందరి కర్తవ్యం గా భావించాలి. అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలి.

- డాక్టర్ మోటె చిరంజీవి
సామజిక విశ్లేషకులు, సెల్ : 9949194327.

వేదన

వేదన రెండు రకాలు
ఒకటి భౌతికమైనది... నెమ్మదిగా తగ్గిపోతుంది
కాల వ్యవధిలో కరిగిపోతుంది
రెండవది మానసికమైనది
నెమ్మదిగా తగ్గదు... కాల వ్యవధిలో కరగదు
కారణం ఇది వేదన కాదు
మనసులోని (ఆ) మనోవేదన
ఇది ప్రతిదినం గదిలో గుర్తుచేస్తుంది
ఇది ప్రతిదినం మదిలో కాల్చివేస్తుంది

కోటం త్రిశూల్, 8523005678




# భ్రష్టుపట్టిన రాజకీయాలు

"భ్రష్టుపట్టిన రాజకీయాలు" అనే పదం రాజకీయ వ్యవస్థలో అవినీతి, స్వార్థం, మరియు నీతి లోపాలను సూచిస్తుంది. ఈ సందర్భంలో, ఇది సాధారణంగా రాజకీయ నాయకులు లేదా పార్టీలు వ్యక్తిగత లాభాల కోసం అధికారాన్ని దుర్వినియోగం చేయడం, ప్రజల శ్రేయస్సు కంటే సొంత ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి విషయాలను సూచిస్తుంది.

**అన్ని చోట్ల అబద్ధం కనిపిస్తుంది**

అబద్ధం తప్ప నిజం ఎక్కడ కనిపించడం లేదు. నిజం చెప్పేవారే కరువైపోయారు. ఎలాంటి సమావేశమైన, ఏ సందర్భం అయినా, తమ స్వార్థం తప్ప రాజకీయ నాయకులు ప్రజాహితంలో ఏమీ పని చేయడం లేదు. కేవలం తమ ప్రాపకం కోసం రాజకీయాలు చేస్తున్నారు. కేవలం డబ్బు కోసం వారి వెంపర్లాట ఇంత, అంతా కాదు. మొత్తం రాజకీయమే ప్రస్తుతం డబ్బు సంపాద న కోసం అనే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అధికారంలో ఉన్న వాళ్ళు ప్రతిష్ట కోసం పాకులాడడం ప్రభుత్వాలలో తమ ప్రాపకం కోసం వెంపర్లాడ డం చాలా స్పష్టంగా కనిపిస్తున్నాయి. సామాన్య పార్టీల కార్యకర్తలు ఎక్కడున్నా మూలకుండిపోతున్నారు. ఏ పార్టీ అయినా వారి పరిస్థితి ఆందోళన కరం, అగమ్య గోచరంగా తయారు అయ్యింది, అంటే అతిశయోక్తి కాదు.

**అభివృద్ధి వట్టి మాటే**

అభివృద్ధి సంక్షేమం అనేది వట్టి మాటే అవుతుంది. నా ప్రభుత్వ ఉన్నప్పుడు నేను కూడా అది చేశాను, ఇది చేశాను, ఇప్పుడు మీ ప్రభుత్వంలో ఏం చేస్తున్నారు? అని నిలదీయడం ప్రశ్నించడం తప్ప ఒక్క సూచన కూడా విపక్షంలో ఉన్నవారు అధికార పార్టీకి ఇచ్చే పరిస్థితి లేదు! రాజకీయాలు అలా ఉన్నాయి.తెలంగాణలో ప్రస్తుతం రాజకీయాలు పూర్తిగా భ్రష్టుపట్టాయి. మంచి చెడులు లేవు. పదేండ్లు ప్రభుత్వం లో ఉండి కూడా తృప్తి లేని వారు మరో సారి అధికారం కోసం నానా హంగామా, యాగి చేస్తున్నారు. తాము అధికారంలోకి రావడానికి ఎన్ని స్థాయిలలో ఏమి చేయాలో అన్నీ చేసినా తెలంగాణలో అధికారం లోకి రావడం అసాధ్యం అని తెలిసి కూడా నెక్స్ తామే అనుకుని ఊహల లోకంలో పయనిస్తున్న వారు ఉన్నారు. సౌత్ ఇండియాలో ఆ పార్టీ అధికారంలోకి రావడం అసాధ్యం అనేది నేల మీద ఉన్న పరిస్థితి. అయినా ఏదో హిందూ ముస్లిం రాజకీయాలు చేయడం వారికి అలవాటు అయిపోయింది.

**వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుతో ఆగం.**

ఇటీవల వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ లో టీడీపీ పరిస్థితి మరింత నాజుకుగా తయారు అయ్యింది. అక్కడి సీఎం చంద్రబాబు నాయుడు ఏ ఎండకు ఆ గొడుగు పట్టే కుహానా సెక్యులరిస్ట్ అని తేలిపోయింది. సవరణ బిల్లు ను తన రాష్ట్రం లో అమలు చేసేది లేదు అని పస్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఖరాఖండిగా చెప్పేశారు.

**నైతిక విలువలు కరువు.**

అలా చంద్రబాబు నాయుడు కు చెప్పే ధైర్యం ఉన్నదా? రాజకీయాల్లో విలువలు లేవు. భాధ్యత లేదు. నైతికత అనేది లేకుండా పోయింది. అందుకే రాజకీయా లు బ్రష్టు పట్టాయి. అని పేర్కొనడం జరిగింది. అధికారం అనేది మన దేశంలో సామాన్యులకు అందుబాటులో ఉండే పరిస్థితి లేదు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణతోనే సామాన్యులకు అందుబాటులో రాజ్యం ఉంటుంది. ఆ దిశన దూసుకుని వెళ్లాల్సిన సమయం ఆసన్నమైంది ఇవ్వాళ కాకుండా రేపు సాధ్యం కాదు. ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా స్పూర్తి దినం పాటిస్తామని చెబుతున్న నేతలు పార్టీలు, చేసే ప్రమాణాలు ఇచ్చే హామీలను ఏ మేరకు నిలబెట్టుకుంటారు? చూద్దాం.. రాజ్యాంగం పరిరక్షణ కు సంబంధించి ఏ మేరకు నిలబడతారు చూద్దాం.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223.

## మరణం లేని మనిషి

ఆయన మరణించలేదు
పుట్టింది కడు పేదరికం
అవమానాలు పడ్డ
అవహేళనలు ఎదురుకున్న
స్వయం కృషితో వెలిగిన
భానుడుజి
ప్రపంచంలో సాటిలేని
మేటి రాజ్యాంగం ఇచ్చి
స్వయం కృషితో ఎదిగి
ఊరు చివర పాకాలెందుకు
పేరు చివర మీకు ఆ
తోకలేందుకు అంటూ
చూపుడువేలుతో ఎత్తిచూపుతూ
నిగ్గ దీసి ప్రశ్నించిన అగ్నికణం
అంబేద్కర్
స్వాతంత్ర్యంసిద్ధించాక
పరిపాలనా సౌలభ్యం కొరకు
ప్రజాస్వామ్య పరిరక్షణేధ్యేయంగా
బడుగు బలహీన వర్గాల ఉన్నతే
లక్ష్యంగా
రక్షణ లు ఏర్పరిచి
సమాన్యాయ పాలన
హక్కులు
సంక్షేమ భావన
ప్రవేశిక లోని ప్రతీది
భారతీయ ఆత్మ
అభ్యుదయ భావవ్యక్తీకరణ తో
ప్రపంచంలోనే అత్యద్భుతం గా
రాజ్యాంగమును రచించిన
రాజ్యాంగ పీత మన భీం
ఆయనే దళిత సూరీడై
అణగారినవర్గాల ఆశాజ్యోతియై
దేశానికి విశిష్టమైన రాజ్యాంగాన్ని
అందించిన
రాజ్యాంగ ప్రదాత
బౌద్ధమత ప్రభోదకుడు!
సామాజిక న్యాయానికి
ఉవ్విలూరిన చైతన్యవాది
నేడు సామాన్యుడు రాష్ట్రపతి
ఆయిన,ఒక మైనారిటీ
రాష్ట్రపతి అయిన
దానికి భీం కారణం
ఆయన దళితులు,మైనారిటీలు
బడుగు బలహీన వర్గాలు
కాదు కాదు
సామాజిక చైతన్యాన్ని వాంఛించే
గుండెల్లో
కొలువై మరణం బౌతికంగా
ప్రతి భారతీయుని గుండెల్లో
శాశ్వతంగా అగుపించే
ధ్వని
మనిషి మానవత్వంలో
అగుపించే కాంతి

ఉమారాణి వైద్య
అంగన్వాడి టీచర్
లింగాపూర్, కామారెడ్డి జిల్లా
9000346200

# జార్జిరెడ్డి : చెరిగిపోని నెత్తుటి పోరాట చరిత్ర

108 ఏళ్ల ఉస్మానియా చరిత్రలో చెరిగిపోని జార్జిరెడ్డి పోరాటచరిత్ర నిత్యం రగిలేస్ఫూర్తి. ఉస్మానియా మట్టిలో నుంచి తవ్వితీసిన ఆచరిత్రలో నెత్తుటి మరకలకు 53 సంవత్సరాలు నిండాయి. ప్రతి సందర్భంలో మనకు గుర్తుకు వచ్చేది జార్జి పోరాటపటిమ, ధైర్య సాహసామే,పాదరసం కంటే పదునుగా పనిచేసే జార్జి మెదడు ఎందరో విద్యార్థులను ప్రగతిశీల ఉద్యమాలవైపుకు మళ్ళించింది.


**ఆనాటి ఉస్మానియాలో విద్యార్థుల దారుణ పరిస్థితులు**

1967 లో జార్జిరెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో అడ్మిషన్ పొందాడు. తను అడుగుపెట్టేనాటికి ఉస్మానియా యూనివర్సిటీ మత చాందసవాదంతో ఫ్యూడల్ దురహంకారంతో కుళ్లిపోయి మతోన్మాద అరాచక శక్తులు రాజ్యమేలుతున్న కాలమది. ఈ కాలంలో ఏబీవీపీ నాయకులు విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించేవారు అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తూ ర్యాగింగ్ చేసేవారు. అప్పుడప్పుడే గ్రామీణ ప్రాంతాల నుండి విశ్వవిద్యాల యంలో తమ ఉజ్వల భవిష్యత్తు కోసం తొలి అడుగులు వేస్తున్న వారిని టార్గెట్‌గా చేసుకునేవాళ్ళు ఉన్నత విద్యను అందుకోలేని రెక్కాడితే కానీ డొక్కనిండని పేద, బడుగు, బలహీన, అణగారిన వర్గాల విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో, మహిళలపై లైంగిక వేధింపులకు గురిచేసేవారు.వీరి యొక్క అరాచకాలను తట్టుకోలేక పేద విద్యార్థులు చదువులను కొనసాగించలేక తమ సర్టిఫికెట్స్ తీసుకొని వారి సొంత గ్రామాలకు వెళ్లి వ్యవసాయ కూలీలుగా పనులు చేసుకునే పరిస్థితి. యూనివర్సిటీలో విద్యార్థులంతా మాకు అండగా అన్యాయాలను ఎదిరించే నాయకుడు వస్తే బాగుండు అనుకునే సమయంలో విద్యార్థులకు కొండంత ధైర్యాన్ని అందించే వ్యక్తి మానవతా హృదయంతో సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అసమానతలతో, కులం అనే కుళ్ళుతో నాలుగు పడగల హైందవ నాగరాజు బుసకొడుతున్న తరుణంలో విద్యార్థులకు జార్జిరెడ్డి వెలుగుదారులు చూయించాడు. అణగారిన విద్యార్థుల ఆశాజ్యోతిగా, హిందూమతోన్మాద శక్తుల గుండెల్లో సింహస్వప్నమై నిలిచాడు. అన్యాయాలను ఎదిరిస్తూ విద్యార్థుల విశాల మద్దతును కూడగట్టుకున్నాడు.

**విద్య వ్యతిరేక విధానాలపై ఉద్యమం**

జాతీయ-అంతర్జాతీయ అంశాలను అధ్యయనం చేసి విద్యార్థులను సమీకరించి ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి,ప్రజా వ్యతిరేక మోసపూరిత విధానాలను తేటతెల్లం చేస్తూ అనునిత్యం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని జార్జ్ వాటి పరిష్కార మార్గాలు వెతుకుతూ విద్యార్థులకు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చేవాడు. జార్జ్ దేశంలో ప్రపంచంలో మారుతున్న రాజకీయాలపై స్టడీ సర్కిల్స్ నిర్వహించి విద్యార్థులను చైతన్యపరచి ప్రగతిశీల పోరాటాలకు సన్నద్ధం చేయడం కోసం కృషి చేసేవాడు.రాజకీయ అంశాలపై డిబేట్స్ నిర్వహించి విద్యార్థుల యొక్క సృజనాత్మకతను బయటికితీసి ఉద్యమంలో భాగస్వామ్యం చేసేవాడు. కొద్ది మందితో ప్రారంభమైన ప్రగతిశీల ఆలోచనల ఒక ఉద్యమం,మహాసముద్రమై మతోన్మాద అరాచకవాదుల నిరంకుశ మూకదాడులపై ఉప్పొంగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జార్జి అందించిన పోరాట స్ఫూర్తి ధైర్యంతో విద్యార్థులు తమ హక్కులకోసం ప్రశ్నించడం,అన్యాయాలను ఎదిరించడం ప్రారంభించారు.

జార్జి రెడ్డి ఉస్మానియా అరుణతారగా రాజకీయ పార్టీ ఎన్నికలలాగే విద్యాసంస్థలలో కూడా నాడు ఎన్నికలు జరిగేవి.సమయం రానే వచ్చింది 1972 ఏప్రిల్ 14న ఎన్నికల ప్రచారంలో భాగంగా సాయంకాలం జార్జి రెడ్డి



ఇంజనీరింగ్ కళాశాల వెనుక ఉన్న కిన్నెర హాస్టల్‌లో ప్రచార మీటింగ్ ముగించుకొని తిరిగి వస్తుండగా, అప్పటికే మాటు వేసుకుని ఉన్న ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ గుండాలు పోలీసుల సమక్షంలోనే జార్జిరెడ్డి మీదికి కత్తులతో మెరుపు దాడిని మొదలుపెట్టారు. ఏమాత్రం భయపడకుండా ప్రాణాలను లెక్కచేయ కుండా శత్రువుకు లొంగకుండా ధైర్య సాహసాలు ప్రదర్శించి ప్రతిఘటిస్తున్న జార్జి శరీరంలో అప్పటికే 32 కత్తిపోట్లు పడ్డాయి. ఉదయించే సూర్యుడిని కారు మబ్బులు మింగేసినట్టు ప్రపంచ స్థాయి యువ మేధావి, మహా మెదడు ఆగిపోయింది. జార్జి హత్యను చూసి చలించిపోయిన విద్యార్థులు జార్జి పోరాట వారసత్వాన్ని కొన సాగించాలని నిర్ణయించుకున్నారు. దాని ఫలితమే పి.డి.ఎస్.యూ ఆవిర్భావం.

**జార్జిరెడ్డిని విద్యార్థి ఉద్యమాల వైపు ఎందుకు వెళ్లాడు?**

1960 దశకంలో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు,ప్రాంతాలలో ఉద్యమాలు నడుస్తున్న కాలమది ప్యారిస్‌లో విద్యార్థుల తిరుగుబాటు, వియత్నాంలో విద్యార్థుల విముక్తి పోరాటాలు, సౌత్ ఆఫ్రికాలో సోవియట్ విద్యార్థుల తిరుగుబాటు, భారతదేశంలో మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటాలు, గోదావరిలోయ ప్రతిఘట నా పోరాటాలు,జార్జిని అత్యంత ప్రభావితం చేశాయి ముఖ్యంగా భగత్ సింగ్, చేగువేరాల వీరోచిత విప్లవ పోరాట చరిత్రలు మరింత పోరాట చైతన్యాన్ని అందించింది.కేవలం ఉద్యమాలే కాకుండా చదువులో కూడా అసాధారణమైన ప్రతిభా పాటవాలు జార్జి సొంతం ప్రతిక్షణం పుస్తకాలతో కుస్తీ పట్టేజార్జ్ గంటల తరబడి గ్రంథాల యంలో అధ్యయనం చేసేవాడు.

**జార్జి అమరస్ఫూర్తితో పి.డి.ఎస్.యు ఆవిర్భావం**

"జీనా హైతో మర్నా సిఖో
కదం కదం పర్ లద్నా సిఖో "
జీవించాలంటే మరణించడం నేర్చుకో అడుగడుగునా పోరాటం నేర్చుకో.

జార్జి ఇచ్చిన ఈ నినాదం అనేకమంది విద్యార్థులను ఆలోచింపజేసి ప్రగతిశీల ఉద్యమాలకు బాటలు వేసింది అనేక చారిత్రాత్మకమైన పోరాటాలు నిర్వహించి విద్యార్థులకు హక్కులను సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించింది.

"అమరత్వం రమణీయమైనది అది కాలాన్ని కౌగిలించుకొని మరో ప్రపంచానికి వాగ్దానం చేస్తుంది" అని విప్లవ కవి చెప్పినట్టు ఉద్యమ బీజాలు నాటుకొని అవి రాష్ట్ర నలుమూలలా వ్యాప్తి చెందాయి. ప్రభుత్వాలు అప్పుడే మొలసిన మొక్కలను తుంచి వేయడం కోసం అనేక విధాలుగా నిర్బంధాన్ని ప్రయోగించి బూటకపు ఎన్కౌంటర్లకు పాల్పడింది.

తుంచుతున్న కొద్ది విస్తరించే ఉక్కు సాంప్రదాయం మాది అంటూ పి.డి.ఎస్.యూ ఉద్యమాన్ని మరింత విస్తరింపజేసి విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాలను గడగడలాడించిన ఘనచరిత్ర సాధించింది.

శాస్త్రీయ విద్యా సాధనకై, కామన్ విద్యా విధానంకై, దోపిడీ, పీడన, అసమానతలు, అంతరాలు, తారతమ్యాలు లేని సమసమాజ స్థాపనకై జార్జి తన అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించాడు. జార్జి అమరత్వస్ఫూర్తితో విద్యారంగంలో మనువాద భావాజాలానికి వ్యతిరేకంగా నేడు ప్రగతిశీల ఉద్యమాలు ముందుకు రావలసిన అవసరం ఎంతో ఉంది.

నాడు జార్జిరెడ్డిని పొట్టన పెట్టుకున్నవారు. నేడు దేశంలో అధికారంలో ఉండి ఫాసిస్టు స్వభావంతో హిందుత్వ మతోన్మాద భావజాలాన్ని బలవంతంగా పాఠ్యాంశంలలో చేర్చి విద్యార్థుల పసి మెదళ్లను విషయల్యం చేస్తున్నారు.మతం పేరుతో, కులం పేరుతో, మనుషుల మధ్య వైశ్యామ్యాలు రగిలిస్తున్నారు. సైన్సును అభివృద్ధి గాకుండా కాలం చెల్లిన, మధ్యయుగాల నాటి మనుధర్మ శాస్త్రాన్ని, పుక్కిటి పురాణాలను జ్యోతిష్యం లాంటి అశాస్త్రీయమైన వాటిన సబ్జెక్టులుగా తీసుకొచ్చి దేశాన్ని తిరోగమనం వైపున మళ్లిస్తున్నారు యువతను మతం మత్తులో దించి అజ్ఞానులుగా,మూడులుగా తయారు చేస్తున్నారు. అందుకే జార్జి అందించిన సమరశీల పోరాట వారసత్వాన్ని కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో తీసుకొస్తున్న మనువాద ఫాసిస్టు భావజాలానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా పి.డి.ఎస్.యూ పిలుపునిస్తున్నది.

జార్జ్... నీ ఆశయాన్ని మేమంతా తప్పక నెరవేరుస్తాం!
(ఏప్రిల్ 14 జార్జిరెడ్డి 53 వర్ధంతి సందర్భంగా)

-



పొడపంగి నాగరాజు
పిడిఎస్‌యు తెలంగాణ
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
9948333900

# అగ్ని ప్రమాదాల నియంత్రణలో అందరూ భాగస్వామ్యం కావాలి

- గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ అగ్నిమాపక వారోత్సవాలు (ఏప్రిల్ 14 - 20) సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి సమక్షంలో తార్నాకలోని డిప్యూటీ మేయర్ నివాసంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోతే శ్రీలత మాట్లాడుతూ.. అగ్నిమాపక శాఖ పాత్ర ఎంతో ముఖ్యమైనదని, ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల నియంత్రణ, అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. ప్రజలు అగ్నిమాపక నియమాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చైతన్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఓ రామకృష్ణారెడ్డి, ఎల్.ఎఫ్. గోవింద్, ఫైర్ మాన్ రాజారెడ్డి, విజయభాస్కర్, రమేష్, ఉపేందర్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమాల వివరాలను ఈ సందర్భంగా వెల్లడించారు. వీటిలో స్కూల్స్, కాలేజీల్లో అవగాహన సెమినార్లు, మాక్ డ్రిల్స్, ప్రజలకు ఉచిత శిక్షణ కార్యక్రమాలు ముఖ్యమైనవని తెలిపారు.

## రజతోత్సవ సభకు వేలాదిగా తరలివెళ్దాం..

- సొంత వాహనాలతో పాటు బస్సుల్లో వెళ్లి సభను విజయవంతం చేద్దాం..
- 27వ తేదీన ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించాలి
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** రజతోత్సవ సభకు వేలాదిగా తరలి వెల్దామని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బిఆర్ ఎస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం తాండూరు పట్టణంలో ని పార్టీ కార్యాలయంలో యాలాల, పెద్దేముల్, తాండూరు మండలాల ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ రజతోత్సవ సభకు సొంత వాహనాలతో పాటు బస్సుల్లో వెళ్లి సభను విజయవంతం చేద్దామన్నారు. పండుగల రజతోత్సవం జరుపుకుందా మన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడాలని సూచించారు. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుకు చెందారని కెసిఆర్ ప్రభుత్వం మళ్ళీ రావాలంటూ ప్రజల కోరుకుంటున్నారని వివరించారు. ప్రతి గ్రామంలో 27వ తేదీన బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయాలని తెలిపారు. అనంతరం-వరంగల్ సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహిళ నాయకురాలు శకుంతల దేశ్ పాండే, పటేల్ ఉమా శంకర్, మాజీ సర్పంచ్ శివకుమార్, రమేష్, శంశోద్దీన్, రాకేష్ గౌడ్, వివిధ మండలాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీలకు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలి

- సీఐటీయూ డిమాండ్



**గద్వాల్ రూరల్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** అడ్డామీద పనిచేసే హామలీలకు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన హమాలీ కార్మికుల జనరల్ బాడి సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాలలో ప్రమాదవశాత్తు జరుగుతున్న నిరంతర సంఘటనల వల్ల కార్మికులు తాము సంపాదించిన ఆదాయాన్ని మొత్తం ఆసుపత్రులకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈశ్రమ్ కార్డు కేవలం గుర్తింపు కార్డులు జారీ చేయడానికి సరిపోయిందని కార్మికులకు దీని వల్ల ఎటువంటి లబ్ధి చేకూరడం లేదని ఈశ్రమ్ లో నమోదు చేసుకున్న కార్మికులకు మరణించిన ప్రమాదాలు జరిగిన వారి ఖాతాలలో నగదు జమ కావడం లేదని అన్నారు. ప్రతి కార్మికుడికి పరిహారాలను వారి ఖాతాలలో వెంటనే జమ చేయాలని హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వెల్ఫేర్ బోర్డు, ఇన్సూరెన్స్ చట్టం చేసి వారికి ప్రత్యేక అడ్డాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో హమాలీలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ హమాలీ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనాథలు, నిరాశ్రయులకు 274వ అన్నదానం



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగర వీధుల్లో వాహనంలో సంచరిస్తూ రోడ్ల పక్కన ఫుట్పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచారజాతుల వారికి 274వ అన్నదాన కార్యక్రమం నిర్వహించామనీ స్కై ఫౌండేషన్ తెలిపింది. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని, సేవ సభ్యులు శిరీష, అఖిల్, ఇర్ఫాన్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి తప్ప ఎవరూ సంతోషంగా లేరు

- బీజేపీ, కాంగ్రెస్‌కి కర్రు కాల్చి వాతపెట్టాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** రానున్న రోజుల్లో ప్రాంతీయ పార్టీలదే అధికారం అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తప్ప ఎవరూ సంతోషంగా లేరని చెప్పారు. ఈనెల 27న జరిగే ఎల్కతుర్తి భారీ బహిరంగ సభ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ బాగ్ నుంచి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ మల్కాజిగిరి కూడలివరకు సాగింది. సాయినగర్ చౌరస్తాలో గౌతంనగర్ కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం లక్ష్మి సాయి గార్డెన్స్ లో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్టీ అధ్యక్షుడు శంబిపూర్ రాజు హాజరయ్యారు. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు హాజరు కాగా కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీ, కాంగ్రెస్ కి కర్రు కాల్చి వాతపెట్టాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఒకసారి ఒక వ్యక్తి చేతిలో మోసపోతే తప్పు వాళ్లదైతదని, రెండో సారి మోసపోతే తప్పు మనదైతదని కేటీఆర్ అన్నారు. ఆదివారం మల్కాజిగిరిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ లక్ష ఇస్తే దానిమీది కెల్లి తులం బంగారం ఇస్తానని, పదివేలు ఇస్తే పదిహేను వేలు ఇస్తానని, రెండు వేల పించన్ ఇస్తే నాలుగు వేలు ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి మోసం చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బాధలు పడుతున్నారన్నారు. రాష్ట్ర సంతోషంగా ఉంది ఎవరంటే రేవంత్ రెడ్డి ఒక్కరేనని, దానితోపాటు మంత్రి వర్గంలో పనిచేసే ప్రతి ఒక్కరు బాధలు పడుతున్నారన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజవర్గంలోని ప్రతి గల్లీ గల్లీ తిరిగి సమస్యలు తీర్చడానికి కృషి చేస్తున్నాడన్నారు. మంచి నాయకుడిని గెలిపించుకుంటే మనకు కూడా మంచి జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి లాంటి మోసగాన్ని గెలిపించుకుంటే తులం బంగారం రాదు కదా రోల్డ్ గోల్డ్ కూడా రాదన్నారు. సందర్భం ఏదైనా అటు బీజేపీకి ఇటు కాంగ్రెస్ కి కర్రు కాల్చి వాతపెట్టాలన్నారు. ఈనెల 27న జరిగే వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు మల్కాజిగిరి ప్రజలు భారీఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ప్రభుత్వాసుపత్రిలో సరైన సిబ్బందిని తక్షణమే నియమించాలి

- రాత్రి వెళాల్లలో డాక్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- కలెక్టర్ స్పందించాలి
- బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిబాబు



**ఖిల్లా ఘనపురం 13 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ దవాఖానలో సరైనా సిబ్బంది లేక ప్రజలకు సమయానికి వైద్యం అందాకా ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆదివారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వ ఆసుపత్రి ని సందర్శించి సిబ్బందితో ఆసుపత్రి లో జరుగుతున్న వైద్యం పట్ల అడిగి తెలుసుకున్నారు డాక్టర్స్ లేక ఇబ్బంది పడుతున్న మండల ప్రజల తరుపున ఆసుపత్రి ని సందర్శించడం జరిగింది అని బుచ్చిబాబు తెలిపారు , అనంతరం విలేకరులతో బుచ్చిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన 100 పడకల దవాఖాన అన్ని హంగులతో చేపట్టిన ప్రారంభం నుండి నేటి వరకు ప్రభుత్వం మారిన సిబ్బంది కొరత మారడం లేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఇటు నాయకులు అటు అధికారులు వ్యవహరిస్తున్నారు ,వైద్యం కోసం వస్తున్న మండల ప్రజలకు సరైనా వైద్యం అందాకా ఇబ్బందులకు గురవుతున్నారు, వైద్యులు కొరతతో ఆలస్యం అవుతున్న అత్యవసర వైద్యం కోసం వచ్చే వారి బాధలు వర్ణనాతితం రాత్రి వేళల్లో ఆసుపత్రికి వచ్చే రోగులను పట్టించుకునే నదులే లేరు ఉన్న సిబ్బందిని నిల దిసి అడుగుతే ప్రవేట్ దవాఖాను వెళ్ళమని వారిస్తారు, ఇలా ఉండగా మండలానికి 108 వాహనాం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్ రావటానికి చాలా సమయం పడుతుంది అని అన్నారు పై అధికారులు జిల్లా కలెక్టర్, నాయకులు స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించాలని దవాఖానలో అన్ని రకాల వైద్యానికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేసి వైద్యుల సిబ్బందిని పెంచాలని అన్నారు. బుచ్చిబాబు వెంట ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ ,మండల ప్రధాన కార్యదర్శులు ఎ.దశరథ గోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ సెల్ కన్వీనర్ జి. విక్రం, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శివశంకర్, ఓ బి సి మోర్చా జిల్లా కార్యదర్శి ఆశన్న, బూత్ అధ్యక్షులు బెస్త శివ , రాజు, అల్వాల నర్సింలు, బెస్త జి. శ్రీను, ఆంజనేయులు, బాలస్వామి, వెంకటేష్, పురుషోత్తం, రాములు, నర్సింహులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రజకుల పట్టా భూముల్లోకి మున్సిపాలిటీ మురికి నీరు

- ఆరేండ్లుగా ఆరు ఎకరాలు సాగు చేయలేకపోతున్నాం
- పట్టించుకోని అధికారులు పాలకులు



**చేర్యాల, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణంలో పెద్ద చెరువు కట్టకింద ఉన్న రజకులకు చెందిన వ్యవసాయ భూమిలోకి మురికి నీరు చేరడంతో ఆరేండ్లుగా ఆరు ఎకరాలు సాగు చేసుకోలేకపోతున్నామని రైతులు ఆరోపించారు. ఆదివారం రైతులు బస్వరాజు యాదగిరి, శనిగరం యాదగిరి, రాచకొండ సురేష్, పాపిగారి చంద్రయ్యలు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మున్సి పాలిటీ పరిధిలోని ఇండ్ల నుచి వచ్చే మురికి నీరంతా తమ వ్యవసాయ భూముల్లోకి చేరడంతో సాగు చేసుకోలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలు మార్లు జిల్లా అధికారులకు వినతుల ద్వారా తెలియజేశామన్నారు. మున్సి పల్ అధికారుల దృష్టికి తీసుకుపోయిన తాము ఏమి చేయలేమని చేతులెత్తెస్తున్నారని ఆరోపించారు. ఎన్నో ఎళ్ళుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే తమకు పట్టణ మురుగు నీరు ఒక శాపంగా మారిందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం, అధికారులు పట్టించుకుని తమ సమస్యకు శాశ్వత పరిష్కరం చూపాలని వారు కోరారు.

## పిల్లలకు ఉన్నత విద్యను అందించాలి

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**తుర్కయంజాల్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** రెండు నుంచి ఐదేళ్ల మధ్య వయసున్న చిన్నారులకు నాణ్యమైన ప్రీ స్కూల్ విద్యను అందిస్తే వారి భవిష్యత్ ఉన్నతంగా ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి దుర్గాఅంజనాద్రి కాలనీలో సామ స్వాతి-అనీష్‌రెడ్డి, సామ దివ్య-వరుణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిడ్ జీ ప్రీ స్కూల్‌ను మల్‌రెడ్డి రంగారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు ప్రీ స్కూల్ విద్యను అందించేందుకు కిడ్జ్ యాజమాన్యం ముందుకు రావడం శుభపరిణామమన్నారు. స్కూళ్లలో తక్కువ ఖర్చు, అన్ని సౌకర్యాలతో పాటు ఆధునిక బోధనా పద్ధతులు, ఆటలు, పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, సీనియర్ నాయకులు సామ మాధవరెడ్డి, సామ సంజీవరెడ్డి, సామ భీంరెడ్డి, సామ మహిపాల్‌రెడ్డి, కుంట గోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, పన్నాల మధుసూదన్‌రెడ్డి, గోదాసు భద్రయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రెమిడియం లైఫ్ కేర్ విస్తరణకు రైట్స్ ఇష్యూ

**ఖైరతాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** ఫార్మాస్యూ టికల్ ఇంటర్మీడియెట్స్, స్పెషాలిటీ కెమికల్స్ త యారీ సంస్థ రెమెడియం లైఫ్ కేర్ లిమిటెడ్ ప్రతిపా దిత రైట్స్ ఇష్యూకు బాంబే స్టాక్ ఎక్సేంజ్(బీఎస్ఈ) నుంచి ఆమోదం లభించిందని రెమిడియం లైఫ్ కేర్ లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ ఆదర్శ్ ముంజాల్ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాటాదారుల నుంచి వృద్ధి మూలధనాన్ని సమీక రించడానికి, దాని ఆర్థిక పునాదిని మరింత బలోపే తం చేయడానికి, తయారీ విస్తరణ, ఉత్పత్తి అభి వృద్ధి, ప్రపంచ మార్కెట్ వ్యాప్తితో సహా దాని వ్యూ హాత్మక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి ఈ ఆమోదం మార్గం సుగమం చేస్తుందన్నారు.

## తెలంగాణలో సామాజిక న్యాయం దిశగా ముందడుగు



**ఓయూ, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** ఓయూలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబా పూలే, అంబేద్కర్ పుట్టిన నెలలో తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఎస్సీ వర్గీకరణ, కుల సర్వే, 42%బీసీ రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇవే రోజు గవర్నర్ ఆమోదం, సుప్రీం తీర్పు రావడం శుభసూచకమన్నారు. రేపు సీఎం చేతులమీదుగా %ూజ% వర్గీకరణ జీవో విడుదల చేస్తామన్నారు. 5నుంచి 14 వరకు సామాజిక సాధికారత ఉత్సవాలు జరుగుతాయన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



**యాచారం, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** యాచారం మండలంలోని మల్కిజ్ గూడ గ్రామంలో అను అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్దె కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు అంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీర యాదమ్మ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరారం వెంకట్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణా తరగతులను ప్రారంభించిన పగడాల యాదయ్య

**హయత్‌నగర్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** ఎల్బీనగర్‌లో రంగారెడ్డి జిల్లా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులను వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు పగడాల యాదయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ నేడు దేశంలో పాలకవర్గాలు ప్రజలను విస్మరిస్తున్నారని అన్నారు. బిజెపి మతోన్మాద రాజకీయాలు ముందుకు తీసుకువెళ్లడంలో పూను కుందని అన్నారు. మతోన్మాదాన్ని ఎదుర్కోవడం ద్వారానే దేశంలో ప్రజాస్వామ్యం మన గలుగుతుందని, లేకపోతే ప్రజల మధ్య చిచ్చు పెడుతుందని, ప్రజల మధ్య చిచ్చు పెట్టె పాలకవర్గాన్ని ని ప్రతిఘటించాలి అని పిలుపునిచ్చారు. సంవత్సరానికి మూడు కోట్ల ఉద్యోగాలు ఇస్తాం అని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని వదిలి పెట్టింది అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత లేబర్ చట్టాలనే రద్దుచేసి కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చింది అన్నారు. లేబర్ చట్టాల వల్ల కార్మిక వర్గానికి మేలు చేసేది కానీ వాటిని తొలగించడంతో పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూరుస్తుందని వారు తెలిపారు. పారిశ్రామికవేత్తలకు 16 లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేసిందని అన్నారు. తక్షణమే లేబర్ కోడలు రద్దుచేసి కార్మిక చట్టాలను పటిష్ట పరచాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత అధిక ధరలు పెరిగాయని, తక్షణమే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అధిక ధరలను తగ్గించి నిత్యవసర సరుకులన్నీటిని చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేయాలన్నారు. దేశములో అసంఘటిత రంగం కార్మికులకు రక్షణ లేదని, అసంఘటన కార్మికులకు రక్షణ చట్టాలు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. నేడు సంపద సృష్టికర్తలైన కార్మిక వర్గాన్ని విస్మరించి, పారిశ్రామిక వేత్తల కొమ్ముకాస్తుందన్నారు. పారిశ్రామికవేత్త లపై పన్ను రాయితీ ప్రకటించి, మధ్యతరగతి ప్రజానికంపై విపరీతమైన పన్ను భారం మోపుతున్నారని వారు అన్నారు. కావున ప్రజా వ్యతిరేక బిజెపి పాలనకు ప్రతిఘటించాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు చట్టాలను మార్చి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవసాయ చట్టాలను చేశారని. ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతాంగం సంవత్సరం కాలం పైగా పోరాడారని ఇలాంటి పోరాటాల ద్వారానే బిజెపికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కార్మిక వర్గానికి చేసిన వాగ్దానాలన్నీటిని ఆరోగ్యానికి పథకాలన్నీటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ శిక్షణ తరగతు లలో ఎన్ రాజు ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్, కవిత, జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, రుద్రకుమార్, కిషన్, జగదీష్, బ్రహ్మయ్య, ఎం వీరయ్య, సునీత, ఆలేటి ఎల్లయ్య, వివిధ రంగాల సంఘటిత, అసంఘటిత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# జై భీమ్ - జై బాపు - జై సంవిధాన్ యాత్రను విజయవంతం చేద్దాం

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** ఏఐసీసీ, టిపిసిసి ఆదేశాల మేరకు ప్రతి గ్రామం, వార్డ్ లలో త్వరలో నిర్వహించే జై భీమ్,జై భాపు,జై సంవిధాన్ యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలం,పట్టణ అధ్యక్షులు కార్యకర్తలకు,నాయకులకు పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జి కుంభం. శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం డిసీసీ కార్యాలయంలో (సివిఆర్ భవన్) జై భీమ్ జై బాపు జై సంవిధన్ యాత్ర పై నారాయణపేట మండలం మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఈ దేశ ప్రజలకు కుల,మత, పేద,ధనిక అనే తేడా లేకుండా అందరికీ ఈ దేశ సంపదన, అందరికి సమాన హక్కులను అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో అంబేద్కర్ ఆధ్వర్యంలో ఎందరో మేధావులతో కలిసి రాజ్యాంగంను రూపొందించుకున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత డెబ్భై ఏళ్లలో దేశం అన్ని రంగాల్లో పురోగమిస్తే, నేడు బిజెపి ప్రభుత్వం ప్రధాని మోడీ ఆధ్వర్యంలో తిరోగమానం



ప్రయాణిస్తూ రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తుందన్నారు.రాజ్యాంగం స్ఫూర్తికి విరుద్ధంగా కులాల మధ్య చిచ్చుపెట్టి, మతా కల్లోలలో సృష్టించి దేశాన్ని విచ్ఛిన్నం చేసే విధానాలను అవలంబిస్తుందన్నారు. దేశానికి స్వతంత్రం సాధించి పెట్టిన ఎందరో మహానీయులను ముఖ్యంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ లపై స్వయంగా పార్లమెంట్లోనే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతూ అవమానిస్తున్నారన్నారు.వీటిని ప్రజల్లో ఎండగడుతూ ప్రతి గడపగడపకు వెళ్లి జై బీమ్, జై బాపు జై సంవిధన్ పై విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.అంతే కాకుండా రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని కానీ వాటిని ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం అవుతున్నామని ఈ యాత్ర ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్నా పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.అదేవిధంగా ఏడాది పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గ్రామాలకు, పట్టణాలకు మంజూరైన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఈ యాత్ర ద్వారా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మండల అధ్యక్షులు, పేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి. సలీం,మాజీ మార్కెట్ చైర్మన్ బండి. వేణుగోపాల్,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. గౌస్,కోట్ల. రవీందర్ రెడ్డి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి, ఆర్టీవో బోర్డ్ డైరెక్టర్ పోషల్ రాజేష్,డా. సాయిబాబు,మాజీ కౌన్సిలర్లు అలెనూర్ వినోద్, మారుతీ నాయకులు విష్ణు, వెంకట్ రెడ్డి, యూసఫ్ తాజ్, అనిల్, ఎరుకల వెంకటయ్య,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర్ స్వామి రథోత్సవం



**కృష్ణ, ఏప్రిల్ 13 (జనం సాక్షి) : :** మండలంలోని గుడేబల్లూర్ గ్రామంల్లో వెలసిన శ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర్ స్వామి రథోత్సవాన్ని ఆదివారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరై, దేవాలయంలో భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అయిదు గంటలకు పాల ఉట్ల, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, చుట్టూ పక్కల వివిధ గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువకులు, మహిళలందరూ, పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి మొక్కులు సమర్పించారు.

# మనువాదం నశించాలి

**మక్తల్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** ఏప్రిల్ 6 నుండి 14 వరకు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు సామాజిక న్యాయ సాధన క్యాంపియన్ ను పురస్కరించుకొని మక్తల్ పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మాగనూర్ మండల కేంద్రం నుంచి బైక్ ర్యాలీ బయలుదేరి మక్తల్ పట్టణంలోని పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా గోవిందరాజ్ మాట్లాడుతూ కార్మిక వర్గం ఆర్థిక పోరాటాలతో పాటు కుల వివక్షకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన ఐక్యతకు ఆటంకం కలిగిస్తున్న కుల వ్యవస్థను నశించాలి. ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్న పాలకవర్గాలు కుల వ్యవస్థ సుస్థిరంగా ఉండే పద్ధతుల్ని అనుసరిస్తూ పైకి ప్రజలు నమ్మించడం కొరకు అంబేద్కర్‌కు నివాళులు, జ్యోతిబాపూలేకు నివాళులు సామాజిక ఉద్యమకారులకు నివాళులర్పిస్తూ ప్రజల్ని మభ్యపెడుతున్నారని అన్నారు. కుట్రపూరిత పాలకవర్గాల ధోరణి కార్మిక వర్గం అర్థం చేసుకుని ఐక్య ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు భరత్ కుమార్, కథ



వివోఏల సంగం జిల్లా నాయకులు రామ్ రెడ్డి, మున్సిపల్ యూనియన్ నాయకులు కృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, ఏపీఎస్ జిల్లా నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఫూలే అంబేద్కర్ జాతర కరపత్రాల ఆవిష్కరణ

**మక్తల్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో ఆదివారం పూలే అంబేద్కర్ 5వ జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఏప్రిల్ 27న మహబూబ్ నగర్ జిల్లాలోని ఎం.బీ.సీ గ్రౌండ్‌లో ఈ జాతర జరుగుతుంది తెలిపారు. ఈ సందర్భంగా టిఎమ్ఆర్పిఎస్ నాయకులు కర్రెమ్ అంజి మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ నుండి ఎస్సీ, బీసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ జాతరను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. ఏప్రిల్ 27న జరిగే జాతరకు సంబంధించిన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో టిఎమ్ఆర్పిఎస్ నాయకులు బాబు,



అంజి, అశోక్, అనిల్, రాజు, పరుశురాం, నరేష్, వెంకటేష్, నరేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఒక వరం

**ఊర్కొండ, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అండగా ఉండి, ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి ఎంతో కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం రోజు మండల కేంద్రానికి చెందిన ధార కోటమ్మ కు రూ.48,000/- సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు.సీఎంఆర్ఎఫ్ చెక్కు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అరిఫ్,కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు



ఆదినారాయణ నాయకులు రాములు,గోపాల్,రమేష్, హరికృష్ణ,శ్రీశైలం, దయాకర్, రాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరాజు పెద్దమ్మ నృత్య ప్రదర్శనకు విరాళం అందజేసిన సంగమేశ్వర్ గౌడ్

**టేక్మాల్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** మనుషుల మధ్య ఉన్న సంబంధ బాంధవ్యాలను నేటి సమాజానికి తెలియజేయడంలో వీధి నాటకాలు ఎంతో దోహదపడతాయని టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ అన్నారు. టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి గ్రామంలో ఈ నెల 14వ తేదీ నుండి పెద్దిరాజు పెద్దమ్మ నృత్య ప్రదర్శన,వీధి నాటకం ప్రదర్శన జరుగుతుంది. 15 వేల రూపాయలు నాటక మండలి సభ్యులకు విరాలం సంగమేశ్వర్ గౌడ్ అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామగళ్ల అంజయ్య, పత్తిగారి నారాయణ గౌడ్,గ్రామ పార్టీ అద్యక్షులు సుబ్బారావు, యువనాయకులు, రవి గౌడ్, వెంకట్ గౌడ్,పిట్ల పాండు, నాటక నృత్య మండలి సభ్యులు దుర్గయ్య,బాల్ రాజు,బుడ్డోళ్ భూషణం, బాయికాడి భిక్షపతి,పోతరాజు



మల్లేశం,బేగరి బేతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు, ఏఐసీటీఈ నిబంధనలకు విరుద్ధంగా స్కాలర్‌షిప్ టెస్ట్

- **ఎస్‌యూసీఈటీ-2025 నిర్వహిస్తున్న శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** సుప్రీంకోర్టు, ఏఐసీటీఈ నిబంధనలకు విరుద్ధంగా 20కోట్ల స్కాలర్ షిప్ టెస్ట్ అంటూ ఎస్ యూసీఈటీ -2025 నిర్వహిస్తున్న శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని,టెస్టును నిలుపుదల చేయాలని ,అక్రమంగా ఇంజనీరింగ్ కోర్సులకు లక్షల రూపాయల డోనేషన్లు వసూళ్లు చేస్తున్న శ్రీనిధి యూనివర్సిటీ పై విచారణ జరిపి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఘట్కేసర్ మండలం యంనంపేట్ లోని శ్రీనిధి యూనివర్సిటీ ముందు నినాదాలు చేస్తూ నిరసన ధర్నా నిర్వహించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ.. 20కోట్ల రూపాయల స్కాలర్ షిప్ టెస్టులంటూ అక్రమంగా వివిధ కోర్సులకు టెస్టు నిర్వహిస్తున్నారని, ఈ టెస్ట్ నిర్వహణ సుప్రీంకోర్టు జడ్జిమెంట్ 2005 కు వ్యతిరేకమన్నారు. ధనార్జనే ధ్యేయంగా ఉన్నత విద్యను మరింత వ్యాపారమయం




చేసి శ్రీనిధి యూనివర్సిటీ విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేయడమే వీరి ప్రధాన అజెండాగా పెట్టుకున్నారన్నారు. ఈ పరీక్ష రాయడానికి ప్రతి విద్యార్థి నుండి 1000 రూపాయలు పరీక్ష రుసుముగా స్వీకరించడం సిగ్గు చేటు అన్నారు.వాస్తవానికి మన రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రైవేట్ యూనివర్సిటీలు ఒక గ్రూపుగా ఏర్పడి ఏదేనీ పరీక్ష నిర్వహణ ఏజెన్సీ ద్వారా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించి తద్వారా సీట్లు కేటాయించాలని ఉన్నత న్యాయస్థానం చెబుతున్నా శ్రీనిధి యాజమాన్యం మాత్రం నిబంధనలను ఉల్లంఘించడం చట్ట విరుద్ధమన్నారు. ఒకవేళ నిర్వహించాలన్న పూర్తి స్థాయి అనుమతులు పొంది ఉంటే ఉచితంగా నిర్వహించాలే తప్ప వసూళ్లకు పాల్పడటం సిగ్గు చేటు అన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు జాగరూకతతో ఉండాలని, టాలెంట్, స్కాలర్ షిప్ టెస్టుల పేరుతో జరిగే మోసాన్ని ప్రశ్నించాలని వారు పిలుపునిచ్చారు. గత సంవత్సరం ఇదే శ్రీనిధి యూనివర్సిటీ అనుమతులు లేవని బోగస్ యూనివర్సిటీ గా పేరు పొందిన సంగతి విధితమే, ఇప్పుడు అదే యూనివర్సిటీ అనుమతులు ఉన్నాయంటూ వికృత వ్యాపార కుయక్తులతో మరోసారి పరీక్షల పేరుతో మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈరోజు నిర్వహించిన స్కాలర్ షిప్ పై రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ఉన్నత విద్యామండలి విచారణ కమిటీ ద్వారా వాస్తవిక విషయాలను బయటపెట్టాలని, రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీ ల పేరిట జరుగుతున్న విద్యా దోపిడీపై ఉక్కు పాదం మోపాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్,ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు,కార్యదర్శి సల్మాన్ బేగ్,టి. సత్య ప్రసాద్ రాష్ట్ర సమితి సభ్యులు శేఖర్, వెంకటేశ్వర్, కళ్యాణ్, రాజు, మహేష్, ప్రీతం, రాజేష్, మహేందర్, వంశి, అరుణ్, అవినాష్, ఎండీ. అజీమ్, పాల్గొన్నారు.

## విభూషణ్ అవార్డును అందుకున్న మాజీ ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ కందూరు సుధాకర్



**అచ్చంపేట, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** శ్రీ ఉమామహేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ కందూరి సుధాకర్ కు విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు ఉగాది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా భారత్ విభూషణ్ అవార్డును ఈరోజు హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరుగుతున్న కార్యక్రమంలో నిర్వాహకులు అందజేయనున్నారు . ఆయన శ్రీ ఉమామహేశ్వరం దేవాలయం కమిటీ చైర్మన్ గా దేవాలయాన్ని ప్రగతి పథంలో నిలిపి నందుకు మరియు వివిధ సామాజిక కార్యక్రమాల ద్వారా విశేష సేవలు అందించినందుకు గాను ఆయనకు అవార్డు దక్కింది. అవార్డు రావడం పట్ల అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## గణప సముద్రం ముంపు బాధితులకు నష్టపరిహారం 25 లక్షలు ఇవ్వాలి

- **బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్**

**ఖిల్లా ఘనపురం, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని గణప సముద్రం రిజర్వైర్ పనులను ఆదివారం స్థానిక బిజేపి మండల అధ్యక్షులు బుచ్చిబాబు, నాయకులతో కలసి సందర్శించడం జరిగింది. అనంతరం బుచ్చిబాబు గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మేరకు గాంచలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ప్రధాన సమస్యలైన ఘనప సముద్రం అలుగు పెంచడం గూర్చి, భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని ఎన్నికల సందర్భంలో అధికార పార్టీ నాయకులు ఓట్ల కోసం రైతులకు మాయమాటలు చెప్పి నష్టపరిహారం విషయంలో ఎవ్వరుకూడా మాట్లాడడం లేదు అని అదేవిదంగా గణప చెరువు అలుగు పెంచడం వల్ల ఘనపురం గ్రామానికి ప్రమాదం ఉంటుంది గ్రామం సగం వరకు మునిగిపోయే అవకాశం ఉంది అని ఈ ప్రధాన సమస్యలపై వెంటనే స్పందించి ప్రభుత్వం తగిన చర్య తీసుకోకపోతే గ్రామ ప్రజలకు భాజపా పార్టీ అండగా ఉండి అలుగు తగ్గించే పోరాడతాం, అలాగే రైతులకు తగిన నష్టపరిహారంని ఇచ్చేవరకు నిరంతరం పోరాడుతామని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు ఎ.దశరథ, గోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ సెల్ కన్వీనర్ జి విక్రం, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శివశంకర్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఆశన్న, బూత్ అధ్యక్షులు బెస్త శివ, రాజు అల్వాల, నర్సింలు మండల నాయకులు బెస్త జి. శ్రీను, ఆంజనేయులు, బాలస్వామి, పురుషోత్తం, రాములు, నర్సింహులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## కార్మిక చట్టాల హక్కులను హరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం

**మక్తల్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** కార్మిక వర్గము పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలు హక్కులను కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ అన్నారు. స్థానిక మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నారాయణపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం రెండవ జిల్లా మహాసభలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ హజరారయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న భవనిర్మాణ కార్మిక సంక్షేమ ని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వము కార్మికుల హక్కులను కాలరాస్తున్నారు. కార్మికులు ఏళ్ల తరబడి పోరాటాలు చేసి 44 చట్టాలను సాధించుకున్నారు. ప్రస్తుతంను మోడీ ప్రభుత్వం వాటిని నాలుగు కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను హరించేస్తుంది. ఈ విధంగానే వ్యవహరిస్తే రాబోయే కాలంలో కార్మికులందరినీ ఏకతాటిపై తీసుకొచ్చి కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తామని వారన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘము నారాయణపేట




జిల్లా సమితిని ఎన్నుకున్నారు. భవనిర్మాణ కార్మిక సంఘము జిల్లా అధ్యక్షులు టి నర్సింలు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తాయప్ప, గోపి రధనా, కార్యదర్శిగా రమేష్, సహాయ కార్యదర్శులుగా మల్లయ్య, ఆంజనేయులు తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, బాలయ్య, ఎల్లప్ప, సరోజమ్మ, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల బాటలో నడవటం హర్షణీయం

**భారత రాజ్యాంగం ద్వారనే సమానత్వం సాధ్యం**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 13(జనంసాక్షి)**



సామాజిక, ఆర్థిక అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుల బాటలో నడవడం హర్షనీయమని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. ఆదివారం ఏప్రిల్ మాసంలో మహనీయులైన మహాత్మా జ్యోతి రావు పూలే, బాబు జగ్జీవన్ రావ్, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ల జయంతులను పురస్కరించుకుని ప్రభుత్వ ఉద్యోగుల జే ఏ సి ఆధ్వర్యం హన్మకొండ అదాలత్ సెంటర్ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జంక్షన్ వరకూ "మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ డాక్టర్ సత్య శారద జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల స్మృతిలో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు అభినందించారు. ప్రపంచంలోనే మహోన్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనకు అందించారన్నారు. రాజ్యంగంలో ప్రాథమిక హక్కులు,ప్రాథమిక విధులు ప్రతి ఒక్కరూ పాటిస్తూ ఆచరించాలని కోరారు. సమానత్వాన్ని సాధించటం, ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి ఒక్కరికి బాధ్యత అని గుర్తు చేశారు. జై బాపు. జై భీమ్..జై సంవిధాన్ అనే నినాదంతో సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యం అవుతుందని, ఇందుకు పూలే, అంబేద్కర్ లాంటి మహనీయుల జీవిత చరిత్రలు మన పిల్లలకు తెలుపాలని, మన ఇంటి నుండి మొదలు అవ్వాలన్నారు. సమాజంలోని అసమాన తలను రూపుమాపుటలో మన పిల్లలకు మనం రాజ్యాంగ విధివిధానాలను ప్రజాస్వామ్య హక్కులను విధులను తెలుసుకునేలా మనం తగిన కృషి చేయాలని సూచించారు. మానవ విలువల పరిరక్షణ కోసం అనేక త్యాగాలు చేసిన మహనీయుల జీవితాలను చూసినట్లయితే వారు కూడా మనలాంటి మనుషులేనని అయినా వారు పేరు ప్రఖ్యాతులను వారి జీవితాల్లో ప్రతిబింబించేలా స్థిర స్థాయిలో నిలిచారని మనం కూడా మన జీవితాల్లోకి తీసుకు రాగలిగి నట్లయితే మనలో కూడా ఎంతో మంది సావిత్రీ బాయి, మహాత్మా జ్యోతి బా పూలే, అంబేద్కర్ లాంటి మహనీయులు మన అందరిలోనూ ఉంటారని వాళ్ళని మనం గుర్తించాలని అని అన్నారు. మహనీయుల ఆశయాలను మాటలతో కాకుండా అంతర్లీనంగా ఆలోచించి, ఆచరించినట్లయితే అభివృధి, మార్పును మనకు దగ్గరగా ఉంటుందని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు. టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా మనం ఈరోజు రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని, మహనీయుల బాటలో మనం మన హక్కులను మన బాధ్యతలను గుర్తు చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. హన్మకొండ,వరంగల్ టీజీవో అధ్యక్ష కార్యదర్శులు మురళీధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జె డి అగ్రికల్చర్ అధికారి అనురాధ, వరంగల్ జిల్లా టిజిఓ అధ్యక్ష కార్యదర్శులు జడ్పి సీఈఓ రాంరెడ్డి , డి ఆర్ డి ఓ కౌసల్యదేవి, అడిషనల్ పిఆర్ఓ ప్రేమలత,ఆసనాల శ్రీనివాస్, గురుకుల అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకులు రౌతు అజయ్ కుమార్, తహశీల్దార్ నాగరాజు, వ్యవసాయ శాఖ నుండి శ్రీప్రియ ,పవిత్ర ,కమలాఖర్, పోల్ రాజు ,జీవనజ్యోతి ,యాకయ్య, హరిప్రసాద్ , టి యన్ జి ఓ హన్మకొండ అధ్యక్ష్యుడు ఆకుల రాజేందర్ ,కార్యదర్శి సోమన్న ,వరంగల్ కార్యదర్శి వేణు గోపాల్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తారల సందీప్, అభ్యుదయ సేవ సమితి అధ్యక్షులు మండల పరిషరాములు, అడ్వకేట్ దండు మోహన్ , డాక్టర్ పుచ్చ లక్ష్మీనారాయణలతో, యుటియఫ్ నేత బద్దం వెంకట రెడ్డి ,ప్రిన్సిపాల్స్ సంఘ నేత అజయ్,సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కథలపూర్ (జనంసాక్షి)**



క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కథలపూర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న కథలపుర్ మండల ప్రీమియం లీగ్ 2025 క్రికెట్ పోటీల బహుమతి ప్రదానోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం బొమ్మెన గ్రామంలో 20 లక్షల ఈజిఎస్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పలు సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితీ నాగరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్, పులి హరి ప్రసాద్, చెదలు సత్యనారాయణ, ప్రగ్యారపు శ్రీహరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పేరిట అడవుల విధ్వంసం

**బూటకపు ఎన్కౌంటర్ పేరుతో హత్యలు**

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి)**



అభివృద్ధి పేరిట అడవులను విధ్వంసం చేస్తు మావోయిస్టుల పేరిట ఆదివాసులను హత్యలు చేస్తున్నారని రాష్ట్ర బంధు మిత్రుల సంఘం నాయకురాలు శాంతక్క అన్నారు. వంగర గ్రామంలో ఆదివారం జరిగిన కషావేన రవి ప్రథమ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాడుతున్న వారిని బూటక పు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారని, పేదరికం ఉన్నన్ని రోజులు మావోయిస్టులు ఉంటారని ఆమె అన్నారు. ఆదివాసుల కాళ్ళ కింద ఉన్న 27 రకాల ఖనిజ సంపదను ఆదాని అంబానీలకు అందజేసేందుకు పాలకులు కుట్రలు చేస్తున్నారని నాడు గ్రామాలలో భూస్వామ్య వ్యవస్థను లేకుండా చేసిన ఉద్య మకారులు రానున్న రోజుల్లో ఈ దోపిడి వ్యవస్తను తుద ముట్టి స్తారని ఆమె అన్నారు. అమరుల త్యాగాలతో ఎర్రజెండా మరింత ఎరుపెక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రుల సంఘం నాయకులు విప్లవ రచయితల సంఘం బాలసాని రాజయ్య, పౌర హక్కుల సంఘం నాయకులు సంజీవ్, ప్రజాఫ్రంట్ నాయకులు ఆముదల అంజన్న, శేఖర్, కుమార స్వామి, కార్మిక నాయకులు రాజన్న, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ దుర్మార్గమైన రాక్షస పాలన

**ఎమ్మెల్సీ మధుసూదనాచారి,**

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్..**

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 13(జనం సాక్షి)**



గత 14 నెలల పాలనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని ఎమ్మెల్సీ మధుసూదనాచారి ధ్వజమెత్తారు. ఎల్కతుర్తి లో ఈనెల 27 న నిర్వహించబోయే బి ఆర్ ఎస్ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లను ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. హింసకు తావు లేకుండా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. 25 సంవత్సరాల కాలంలో ఈ దేశంలో ఏ రాజకీయ పార్టీ ప్రజలను ఉద్యమం వైపు నడిపించిన దాఖలాలు లేవని, కేవలం బి.ఆర్.ఎస్ పార్టీకి మాత్రమే ఆ ఘనత దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దుర్మార్గమైన రాక్షస పాలన కొనసాగుతుందని, హైడ్రా, హెచ్ యు సి సంఘటనలే అందుకు ఉదాహరణలని ఆరోపించారు. గత 10 ఏళ్లలో కెసిఆర్ నిర్మాణాత్మక పాలన అందించారని గుర్తు చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఇది చారిత్రాత్మక సభ గా నిలిచిపోతుందన్నారు. ప్రతి ఇంట్లో ఎల్కతుర్తి భారీ బహిరంగ సభ గూర్చే మాట్లాడుకుంటున్నారని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా రజతోత్సవ మహాసభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కిన సినీ రైటర్

**40 వేలకు కుచ్చుటోపీ**

**హైదరాబాద్ (జనంసాక్షి)**



ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే డబ్బులు వస్తాయని నమ్మి ఓ సినీ రచయిత సైబర్ మోసానికి గురయ్యాడు. ఫేస్‌బుక్‌లో వచ్చిన వీడియో చూసి దాదాపు 40 వేల వరకు పోగొట్టుకున్నాడు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ మోసానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ యూసుఫ్‌గూడ సమీపంలోని ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్న శనివారపు జనార్దన్ రెడ్డి సినీ రచయితగా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఫేస్‌బుక్ చూస్తున్న సమయంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్న ఒక వీడియో అతడిని ఆకర్షించింది. ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా మంచి లాభాలు వస్తాయంటూ జీపీటీ ఆడిపెక్స్ అనే యాప్ గురించి నిర్మలా సీతారామన్ చెబుతున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. అమెరికా డాలర్లు పెట్టుబడి పెడితే రెండు వారాల్లో లాభాలు వస్తాయని మరో లింక్‌లో చెప్పారు. ఆ వీడియో చూసిన జనార్దన్ రెడ్డి.. అది నిజమేనని అనుకుని తన భార్య పేరుతో 430 డాలర్లు పెట్టుబడి పెట్టాడు. అయితే కొంతసేపు తర్వాత మరిన్ని డాలర్లు పెట్టుబడి పెట్టాలని రావడంతో అను మానం వచ్చి వాకబు చేయగా.. తాను చూసిన వీడియో ఫేక్ అని తేలింది. ఇదంతా సైబర్ మోసగాళ్ల పని అని గుర్తించిన బాధితుడు జనార్దన్ రెడ్డి సైబర్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రూ.39,694 మేర మోసం జరిగిందంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రాష్ట్రస్థాయి కథల పోటీలో రాజగోపాలపేట విద్యార్థికి బహుమతి

**నంగునూరు ఏప్రిల్ 13, (జనం సాక్షి)**



మాచిరాజు బాల సాహిత్య పీఠం నిర్వహించిన కథలు పోటీలో నంగు నూరు మండలం రాజగోపాల పేట ఉన్నత పాఠశాల విద్యార్థిని అక్షయ బహుమతి గెలుచుకుంది. మాచిరాజు సీతారామయ్య, రత్నకుమారి స్మారక బడి పిల్లల కథల- 2025 పోటీని రాష్ట్ర స్థాయిలో మాచిరాజు బాల సాహిత్య పీఠం వ్యవస్థాపకుడు మాచిరాజు కామేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలో మొత్తం 541 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నంగునూరు మండలం రాజగోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని ఎ.అక్షయ పాఠశాల ఉత్సాహంతో రాసిన సీత కోరిక అనే కథకు ప్రోత్సాహక బహుమతి గెలుచుకుంది. రూ.300 నగదు బహుమతితో పాటు ఈ కథను జాతీయస్థాయి కథల పోటీకి ఎంపిక చేశారు. బహుమతి పొందిన విద్యార్థిని అక్షయను, కథలు రాసే విధంగా అక్షయను ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయురాలు లలితను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కనకయ్య, పాఠశాల సిబ్బంది అభినందించారు.

# పాలన చేతగాక రాష్ట్రాన్ని దిగజారుస్తున్నారు

**హైదరాబాద్ (జనంసాక్షి) :**



అబద్దపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతకావడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. అందుకే గతంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణను రోజురోజుకూ అన్ని రంగాల్లో దిగజారుస్తున్నారని విమర్శించారు. ఏప్రిల్ 17న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవసభ సన్నాహక సమావేశాన్ని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో విజయం సాధించడంతో పాటు పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్ర స్థానంలో రాష్ట్రాన్ని నిలిపిన ఘనత ఉద్యమసారథి కేసీఆర్‌దే అని కొనియాడారు. వర్ధించిన విస్తరిలా ఉన్న రాష్ట్రాన్ని అబద్ధాలు, అపోహలతో కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం చేస్తోందన్నారు. జీడీపీలో, తలసరి ఆదాయంలో ముందున్న తెలంగాణ ప్రస్తుతం గణనీయంగా పడిపోయిందంటే కాంగ్రెస్ పార్టీ చేతగానితనమే అని అరోపించారు. మంత్రుల మధ్యన సమన్వయం లేదని, నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

## సెలవు రోజు కూడా రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్ (జనం సాక్షి)**

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను సెలవు రోజు కూడా తీసుకోవడం జరుగుతుందని రామాయంపేట ఎంపీడీవో షాజులుద్దీన్ పేర్కొన్నారు. ఇవాళ ఎంపీడీవో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఆర్‌వైవి దరఖాస్తులకు ఏప్రిల్ 14వ తేదీ (సోమవారం) చివరి రోజు అయినా దరఖాస్తుల ప్రక్రియ సాయంత్రం 5గంటల వరకు మండల కేంద్రంలో కొనసాగుతుందన్నారు. ఇప్పటికే 1500లకు పైగా ధరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి ఈ పథకాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# మన ఇమానం గ్రౌండ్ గిట్లున్నది

**ఎటు చూసిన చెట్లు, చెత్త కుప్పలే..**

**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :**



ఇమానం ఎప్పుడో ఒకపారి అత్తది పోతది. కానీ గీడ గీ చెత్త కుప్పలైతే పొద్దుందాక రోజు గిట్లనే కన్పిత్తయ్. ఎడ్లాపురం సిటీ ఊరౌతల ఉన్న గీ ఖాలి జాగల ఇమానం ఆగతందుకు సోవ ఎయిర్ పోర్ట్ కట్టం అని 70 ఏండ్ల నాటి సంది సర్కారోళ్ళు చెప్తున్నరు. పోతున్నరు. కాని ఎయిర్ పోర్ట్ ఐతే,%శ్రీ%ఐతలేదు. ఓల్లు వట్టించు కొక గిప్పుడు 100ల ఎక్కర్ల జాగల యాడంటే యాడ చెట్లు పెరిగి, చెత్త కుప్పల తోటి అవజ్జాజ్ గ్రౌండ్ అంతా గిట్ల ఖరాబ్ ఖరాబ్ ఔతున్నది. గిట్లున్నది మరి మన ఆదిలాబాద్ జిల్లా ఇమానం గ్రౌండ్ పరిస్థితి. మొన్న అటు సెంట్రల్, ఇటు తెలంగాణ సర్కారోళ్ళు ఇద్దరు జెప్పింద్రు ఇగ ఆల్యం చెయ్యం సురు చేస్తం అని. ఇగ సూడాల మరి ఇప్పుడన్న ఐతదో లేదో.

# తలసిమియా వ్యాధిగ్రస్తుల కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి)**

:తలసిమియా వ్యాధిగ్రస్తుల కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేసి వారిని ఆదుకోవాలని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం ట్రెజరర్ పి. రవి చందర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 24వ వార్డు సీతారాంపురంలో ఖమ్మంకు చెందిన సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసీమియా వ్యాధితో భాదపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో స్థానిక యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంగా తలసీమియా వ్యాధిగ్రస్తులైన చిన్నారుల కోసం రక్తదానం శిబిరాలు నిర్వహించి, చిన్నారులకు వైద్యం, మందులు, కావాల్సిన రక్తంను ఉచితంగా అందిస్తున్నామని చెప్పారు. సూర్యాపేట జిల్లాలో దాదాపుగా 25 మంది చిన్నారులకు తమ సంస్థ ద్వారా సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ తిరుపతి , సిబ్బంది లోకేష్, వికాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో యువకుడి దారుణ హత్య

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (జనంసాక్షి)**



వేములవాడలోని రెండవ బైపాస్ రోడ్డులో ఉన్న ఓ ఫంక్షన్ హాల్ వద్ద ఆదివారం రాత్రి యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. హత్యకు గురైన వ్యక్తి నాగయ్యపల్లికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ పర్శరాములు (36) గా గుర్తించారు. చంపిన వారు వీడియో కూడా రిలీజ్ చేయడంతో సంచలనం రేపింది. సంఘటన స్థలానికి ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# బకెట్‌లో పడి చిన్నారి మృతి

**నందిగామ : (జనంసాక్షి) :**



ఆడుకుంటూ వెళ్లిన సుమారు ఏడాదిన్నర వయసు గల చిన్నారి బకెట్‌లో పడి మృతి చెందాడు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా, నందిగామ మండలం, చేగూరు గ్రామంలో ఆదివారం వెలుగుచూసింది. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటచారి కుమా రుడు బకెట్‌లో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు బాధిత కుటుంబాన్ని ఓదార్చారు.

## ఫైర్ ఫైటర్ల పోరాటం వెలకట్టలేనిది : తలసాని



**హైదరాబాద్ (జనంసాక్షి)**

అగ్ని ప్రమాదాల మంటలను అదుపులోకి తెచ్చే క్రమంలో ఫైర్ ఫైటర్లుగా పిలిచే అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలకు తెగించి చేసే కృషి మరువలేనిది అని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ నెల 14వ తేదీ నుంచి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సీహెచ్ పూర్ణ కుమార్, లీడింగ్ ఫైర్‌మ్యాన్ ఎనుపోతుల రాజు, ఫైర్ ఫైటర్లు అర్జున్, ఎంజే ప్రసాద్, కే రాజశేఖర్‌లతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1944 ఏప్రిల్ 14 ముంబై డాకుయార్డ్ లో సంభవించిన అగ్ని ప్రమా ప్రమాదాన్ని నియంత్రించడంలో అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలకు మించి చేసిన పోరాటం నిలిచిపోతుందని అన్నారు. వేలాది మందిని కాపాడే ప్రయత్నంలో 800 మంది ప్రజలతో పాటు 66 మంది ఫైర్ ఫైటర్లను తమ ప్రాణాలను ఫణంగా పెట్టిన ఘటనను గుర్తుచేసుకుంటూ ప్రతి ఏటా అగ్నిమాపక శాఖ జరుపుకునే వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందని అన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | సోమవారం 14 ఏప్రిల్ 2025

# చైర్మన్ పదవి అలంకారప్రాయం కాదు...ఒక బాధ్యత

● మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**చౌటుప్పల్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** మార్కెట్ చైర్మన్ పదవి అలంకారప్రాయంగా కాకుండా ఒక బాధ్యతగా వ్యవహరించి పదవికి వన్నె తెచ్చి రైతులకు సహాయసహకారాలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం ఆదివారం మార్కెట్‌యార్డ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశంలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక సమానత్వం పాటిస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన



నిర్వహించి అసెంబ్లీలో తీర్మాణం చేసి బిల్లు పార్లమెంట్‌కు పంపిచినట్లు తెలిపారు. 30 ఏళ్ళ కల ఎస్సీ వర్గీకరణకు సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలోనే సాధ్యమైందన్నారు. సన్న బియ్యం పథకం చాలా గొప్పగా సాగుతుందని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ రాజకీయాల్లోకి వచ్చి తన కష్టార్జితాన్ని దారపోసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే ఆయన రాజగోపాల్‌రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నల్లగొండ డీసీబీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్,నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్,చిక్క నరసింహ, బొంగు జంగయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, అంతటి బాలరాజు, ఎండి.బాబాషరీఫ్, బొబ్బిళ్ల మురళి, పాశం సంజయ్‌బాబు, లందగిరి భీమయ్య, రావుల స్వామి కొండూరు వెంకన్న, సామకూర యాదయ్య ఎండి హన్నుబాయి, వహీద్, చాంద్‌పాషా, జహీర్, ఇప్ప వెంకటేష్, బత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

### నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య , వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేనారెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా బోయ వెంకటేశం, కరంటోతు శంకర్, ఢిల్లీ చంద్రకళ,సప్పిడి సంజీవరెడ్డి , కాటేపల్లి నవీన్‌గౌడ్, మహ్మద్ గౌస్‌ఖాన్, చిమ్ముల వెంకట్‌రెడ్డి, పబ్బు శ్రీకాంత్, మర్రి రాజిరెడ్డి, సుర్వి వెంకటేష్, దాచేపల్లి విజయ్, గజ్జల కృష్ణమూర్తిలతోపాటు పలువురు సభ్యులచే వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి వేముల దేవేందర్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు.

# 15న తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ పర్యటన

● జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** క్షేత్రస్థాయిలో జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు పరిశీలన నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్, సభ్యులు ఈనెల 15వ తేది మంగళవారం నాడు కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాలలో పర్యటించనున్నట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఆహార కమిషన్ ఒకరోజు పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం 9:30 నుండి సాయంత్రం 4 గంటల వరకు కొండమల్లేపల్లి, దేవరకొండ మండలాలలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, చౌక ధర దుకాణాలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక వైద్య, ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి జాతీయ ఆహార భద్రత చట్టం 2013 అమలు తీరును పరిశీలిస్తారని ఆమె తెలిపారు. రాష్ట్ర ఆహార కమిషన్ పర్యటన దృష్ట్యా సంబంధిత విద్య, వైద్య ఆరోగ్య, పౌర సరఫరాలు, ఫుడ్ సేఫ్టీ, మహిళా, శిశు సంక్షేమ, తదితర శాఖల అధికారులు కమిషన్ పర్యటనకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

● తుంగతుర్తిలో విషాద ఛాయలు



తుంగతుర్తి, ఏప్రిల్ 13 (జనం సాక్షి) : పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూనే గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన దిగావత్ రమేష్ నాయక్ (50) గత మూడు సంవత్సరాలుగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు ఈ క్రమంలో ఆదివారం విధి నిర్వహణలో ఉండగా మధ్యాహ్న సమయంలో ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురై మరణించాడు . దీంతో అతని స్వగ్రామమైన తుగతుర్తిలో విషాదఛాయలు నెలకొన్నాయి మృతుడికి భార్య కుమారుడు కుమార్తె కలరు పోలీసులు కేసు నమోదు చేసుకొని శవాన్ని అతని స్వగ్రామమైన తుంగతుర్తికి తరలించారు.

# అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం



**మోత్కూర్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** మోత్కూరు మండలం దాచారం గ్రామంలో అకాల వర్షం కురవడంతో ఐకెపి సెంటర్లో ఉన్నటువంటి వరి ధాన్యం పూర్తిగా తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు ప్రభుత్వం త్వరగా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు కోరుతున్నారు.

# రాజీవ్ యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి

● టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులైన యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఒక మంచి పథకం అని టియుడబ్ల్యూజే ఐజేయు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి అన్నారు. రాజీవ్ యువ వికాస పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ల సభ్యులు, ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ ఫెడరేషన్లు, ఈబీసీ వర్గాల వారు రాజీవ్ యువ వికాసం పథకానికి వేల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది యువతకు ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల యువతకు 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం లభిస్తుందని రాజీవ్ యువ వికాసం కోసం ప్రజా ప్రభుత్వం 6 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించిందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపించి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులందరికీ ప్రత్యేక ప్రాధాన్యతను ఇవ్వాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలు

● సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** ప్రజల భద్రత, శాంతి భద్రతల దృష్ట్యా సూర్యాపేట జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని, పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని, కచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని,అనుమతులు లేకుండా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ నరసింహ ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డీజెలను పూర్తిగా నిషేధించడం జరిగిందని, పండుగలు, పెండ్లిల్లు, ఇతర సందర్భాలలో డీజేలు ఉపయోగించవద్దన్నారు. తల్లిదండ్రులు, వాహన యాజమానులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలకు, మైనర్లకు, మద్యం మత్తులో వాహనాలు నడిపే వారికి వాహనాలు ఇస్తే వీరి వల్ల ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# హాస్టల్లో అస్వస్థతకు గురైన బాలికలు



**కౌడిపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** మెదక్ జిల్లా మండల కేంద్రమైన కౌడిపల్లి సమీకృత బాలికల వసతి గృహంలో 30 మంది విద్యార్థినీలకు కడుపునొప్పి, వాంతులైన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ఉదయం ఇడ్లీ తిన్న తర్వాత ఒకరి తర్వాత ఒకరికి కడుపు నొప్పితో పాటు వాంతులు మొదలయ్యాయి. విద్యార్థులే స్వయంగా హాస్పిటల్‌కి వెళ్లి వైద్యం చేయించుకున్నారు. మూడవ తరగతి నుంచి పదవతరగతి వరకు 97 మంది విద్యార్థినిలు చదువుకుంటున్నారు. కడుపునొప్పి వాంతులతో విద్యార్థులు ఉదయం అల్పాహారం చేసిన వెంటనే తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆ సమయంలో హాస్టల్లో వార్డెన్ కూడా లేకపోవడం గమనార్హం. విద్యార్థులు వెంటనే వారి తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సందేశాన్ని అందించడంతో హుటా హుటిన హాస్టల్ వద్దకి చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉదయం సిహెచ్సి డాక్టర్ సుధాకర్, సిబ్బందితో విద్యార్థులకు వైద్య చికిత్సలు అందించారు. వైద్య చికిత్సలు అనంతరం విద్యార్థుల పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ తెలియజేయడంతో విద్యార్థులు విద్యార్థినిల తల్లిదండ్రులు ఒకసారిగా ఊపిరి పీల్చుకున్నారు. డిసిహెచ్ఓ శివ దయాల్, డీఎంహెచ్వో శ్రీరామ్, హాస్టల్లో విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం బాగుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. విషయం తెలుసుకున్న (జనంసాక్షి) విలేఖరి నాగరాజు చారి, సమీకృత బాలికల వసతి గృహం వార్డెన్ నర్సమ్మ, ని ఫోన్ ద్వారా విచారణ కోరగా మీరు (విలేకరులు) బాలికల హాస్టల్ కి రావడానికి మీకు పర్మిషన్ ఉందా అంటూ అహంకార ధోరణితో సమాధానం ఇచ్చింది. మీరు మా యూనియన్ నుండి, కలెక్టర్ నుండి పర్మిషన్ తీసుకొని రావాలంటూ తల తిక్క సమాధానాలు ఇచ్చారు. (వార్డెన్ నర్సమ్మ) గతంలో కూడా విలేకరులతో ఇలాగే వ్యవహరించారు. అధికారులు వెంటనే స్పందించి వార్డెన్ నర్సమ్మ ను సస్పెండ్ చేయాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా అధికారులు విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడే వార్డెన్ నర్సమ్మని విచారించి విధుల నుండి తొలగిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

● గోడ పత్రికలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్



**తుంగతుర్తి ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** అబద్ధపు హామీలతో ఆరు గ్యారెంటీల అమలు చేస్తామంటూ అబద్ధం హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిందని మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో పాల్గొని గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 27న వరంగల్ లో పార్టీ రజతోత్సవ వేడుకలను కనివిని ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. 10 లక్షల మంది తో నిర్వహించే ఈ సభకు గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య. జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. టిఆర్ఎస్ నాయకులు గాజుల యాదగిరి. కేతిరెడ్డి గోపాల్ రెడ్డి. పూర్ణ నాయక్. ఉప్పుల నాగమల్లు. గౌడ్ చర్ల సత్యనారాయణ గౌడ్ మాట్టిపెల్లి వెంకట్ గోపగాని శ్రీను. గోపగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పెట్టే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు

● అబద్ధాలు అంటేనే కాంగ్రెస్ అడ్డ
● రజితోత్సవ సభను విజయవంతం చేయండి

**పెనుబల్లి, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ ఏ శ్రీరామరక్ష అని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో కర్నాటి భూమారెడ్డి మామిడి తోటలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశంలో సండ్ర వెంకటవీరయ్య పాల్గొన్నారు. ముందుగా ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగలా నిర్వహించాబోతున్నామని,ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని సండ్ర పిలుపునిచ్చారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పాలన ఎలా ఉందో ప్రజల్లో చర్చ నడుస్తుందని తెలిపారు. పార్టీ రజోతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ



వ్యవస్థ పూర్తిగా పడకేసిందని,మనం ఉన్నప్పుడు పచ్చగా కళకళలాడిన పల్లే ప్రకృతి వనం ఇప్పుడు ఎండిపోయాయని తెలిపారు. కళ్యాణ లక్ష్మి పథకం కింద మనం చీరతో పాటు లక్ష చెక్కు ఇచ్చే వాళ్ళంమని,ఇప్పుడు కళ్యాణ లక్ష్మీ లేదు,షాది ముబారక్ లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, మాజీ జెడ్పిటిసి చెక్కిలాల మోహన్ రావు, మాజీ ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్, కల్లూరుమాజీ ఏఎంసీ అధ్యక్షులు చెక్కిలాల లక్ష్మణరావు, నీలాద్రి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే భూ సర్వేలో రైతులకు అన్యాయం

**ముత్తారం, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** మంచిర్యాల నుండి వరంగల్ వరకు నిర్మాణం చేపడుతున్న నేషనల్ హైవే భూ సర్వేలో కొంతమంది రైతులకు అన్యాయం జరుగుతుందని మాజీ ఎంపిటిసి మల్యాల రాజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం రోజున విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ ముత్తారం మండలం మచ్చుపెట గ్రామ రైతుల నుండి మొదలుకొని అడవిశ్రీరాంపూర్, ఓడేడ్ రైతుల వరకు సంబంధించిన భూ సర్వేలో అనేక మంది రైతులకు అన్యాయం జరిగిందని. రైతులు కష్టపడి సంపాదించుకున్న భూముల్లో నేషనల్ హైవే రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయని, రైతులు బోరుమని ఏడుస్తూ ఉంటే దాన్ని ఆసరా చేసుకున్న బ్రోకర్లు రైతులకు లేని ఆశలు చూపి నేషనల్ హైవే సర్వే తప్పిదాలు జరిగాయని రైతులకు చెప్పుకుంటూ తమ



తమ భూముల్లో రోడ్డు విస్తీర్ణంలో పోతున్న భూములలో మళ్లీ సర్వే చూపిస్తానంటూ మాయ మాటలు చెబుతూ రైతుల వద్ద నుండి లక్షల్లో రూపాలు పోగు చేసుకుంటున్నారా అన్నారు. మండలంలో 27 బావులను కొత్తగా తవ్వించినట్టు సమాచారం ఒక్కొక్క బావి రైతు నుండి బ్రోకర్ 3 లక్షల వరకు లాగినట్టు సమాచారం.ఇప్పటివరకు జరిగిన అవకతవకలు గుర్తించి నిర్లక్ష్యం వహించి వ్యక్తులను గుర్తించి వారి పైన అధికారులపై చర్యలు తీసుకొని మళ్ళీ భూ సర్వే చేసి తప్పిదాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రైతుల సమస్యల పైన జిల్లా కలెక్టర్ స్పందించి రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు చేపట్టాలని మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య కోరారు.లేనియెడల రైతులకు తరుపున న్యాయం పోరాటం చేస్తానని తెలిపారు.

# విగ్రహాన్ని శుభ్రం చేస్తే చిత్తశుద్ధి ఉన్నట్టేనా..?

● కేంద్రమంత్రిపై కాంగ్రెస్ ఎంపీ ఫైర్



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** విగ్రహం శుభ్రం చేస్తే అంబేద్కర్ పై చిత్త శుద్ధి ఉన్నట్టేనా? కేంద్రమంత్రి చెప్పాలని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ట్విట్టర్ లో వీడియో విడుదల చేసిన ఆయన.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఈరోజు అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేస్తూ.. పూల మాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ జయంతి ఉంటే ఈ రోజే నివాళులు అర్పించి ఆయనకే అంబేద్కర్ పై చిత్తశుద్ధి ఉన్నట్టు, ఆయనే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఫాలో అవుతున్నట్లు, ఆయనే అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్నట్టు, బీజేపీ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోతున్నట్టు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ను అవమానించిన కేంద్రమంత్రి అమిత్ షా ఈరోజు వరకు ఎందుకు సమాధానం చేప్పలేదని ప్రశ్నించారు.

# యాసంగి ధాన్యం కొలుగోలు విషయంలో కాంగ్రెస్ సర్కార్ తీవ్ర నిర్లక్ష్యం

**హుజూర్‌నగర్ రూరల్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** యాసంగి ధాన్యం కొనుగోలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని హుజూర్ నగర్ బిఆర్ఎస్, మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా 25 రోజుల క్రితమే వరి కోతలు మొదలై నేడు చివరి దశకు చేరుకున్నప్పటికీ, ఇప్పటివరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేదని కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ ఒక్క గింజ ధాన్యాన్ని కూడ కొనుగోలు చేయకుండా ఉత్సవ విగ్రహాలుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు బాసిల్లుతున్నాయని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ నబి, మాజీ సర్పంచులు గుజ్జుల



సుజాత అంజిరెడ్డి, పత్తిపాటి రమ్య నాగరాజు, నాయకులు కామిశెట్టి వెంకటేశ్వర్లు వుస్తెల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా భారత ఔన్నత్యం చాటిన వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ


**కల్లూరు, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** దేశం కోసం, దేశ ప్రజల సంక్షేమం కోసం రక్షకుడులా దేశ సంరక్షకుడిలా నిస్వార్ధమైన పరిపాలన కొనసాగిస్తూ ప్రపంచవ్యాప్తంగా భారత యొక్క ఔన్నత్యాన్ని చాటుతున్న మహా శక్తి ప్రధాని నరేంద్ర మోడీ అని బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రల కో ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు బిజెపి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గావ్ చలో, బస్తీ చలో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో మండల బిజెపి ఆధ్వర్యంలో గ్రామ సందర్శన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పలువురు బిజెపి జిల్లా నియోజకవర్గ స్థాయి నాయకులతో కలిసి పాల్గొన్నారు. బిజెపి పార్టీ శ్రేణులు పొంగులేటికి పూల వర్షంతో ఘన స్వాగతం



పలికారు, ఈ సందర్భంగా పేరువంచ గ్రామంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారి వద్దగల బిజెపి దిమ్మ వద్ద పార్టీ జెండా నుపొంగులేటి సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ని సందర్శించి పాఠశాల ఆవరణ పరిసరాలను చీపుర్లను చేత పట్టుకొని పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ ప్రముఖులు పొంగులేటి మహేందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, కల్లూరు మండల బిజెపి అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ, తల్లాడ మండల బిజెపి అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, నియోజకవర్గ నాయకులు భాస్కర్ని వీరంరాజు, గుండపనేని అనిల్, సమ్మెట రాంబాబు, బుర్రి వెంకటరామయ్య, వెంకటేశ్వర యాదవ్ నున్న రవి, ఇవి రమేష్, నున్న మిత్ర, రాఘవ, తుమ్మలపూడి,పెద్ద పుల్లారావు, పానుగంటి, కృష్ణయ్య, ఆమనమంచి కృష్ణమోహన్, పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## 40వడిలోకి వచ్చిన ఉద్యోగులూ.. జాగ్రత్త!



**జనంసాక్షి:**ప్రతిఒక్కరి జీవితంలో 40 వ దశకం చాలా కీలకమైంది. ఉద్యోగాలు చేస్తున్నవారికైతే అదో ముఖ్యమైన దశ. 40 ఏళ్లు దాటా యంటే ఉద్యోగాల్లో అప్పటికే ఎంతో అనుభవం సంపాదించి ఉంటారు. అధిక జీతభత్యాలు, పదోన్నతులు అందుకునే అత్యంత కీలకమైన దశ అది. అయితే లేఆఫ్స్ విస్తృతమైన నేటి కార్పొరేట్ వాతావరణంలో నలభైల లో ఉన్న ఉద్యోగులే తొలగింపులకు తొలి లక్ష్యంగా మారుతున్నారు. ఈ ధోరణిపై బాంబే షేవింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈఓ శంతను దేశ్ పాండే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల చదువులు, వృద్ధులైన తల్లిదం డ్రుల బాధ్యతలు, ఇంటి కోసం చేసిన అప్పుల ఈఎంఐలు ఇలా సవా లక్ష ఆర్థిక భారాలను నలభైలలోకి అడుగుపెట్టిన ఉద్యోగులు మోస్తు న్నారని దేశ్ పాండే ఇటీవలి సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇంతటి సమస్యలతో నెట్టుకొస్తున్న వీరినే కంపెనీలు టార్గెట్ చేస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. పునర్వ్య వస్థీకరణ, సిబ్బంది కుదింపు సందర్భాల్లో మొదట నల భైలలోని ఉద్యోగులనే తొలగించి ఇంటికి పంపిస్తున్నాయని అప్రమత్తం చేశా రు.పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉందని, ఈ వయస్సులో ఉద్యోగం కోల్పోవడం ఆర్థికంగా, మానసిక అస్థిరతకు గురిచేస్తుందని హెచ్చరించారు.

# డిజిటల్ బ్యాంకింగ్

- ఈ తరహా కొత్తగా 34 బ్యాంకింగ్ సర్వీసులు ప్రారంభం
- వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా..



**జనంసాక్షి:**పంజాబ్ నేషనల్ బ్యాంక్(పీఎన్‌బీ) 131వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని 34 వినూత్న ఉత్పత్తులు, సర్వీసులను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్(ఆర్థిక సమ్మేళనం), కస్టమర్లకు సాధికారత కల్పించడం, డిజిటల్ పరివర్తనను స్వీకరించడం.. వంటి లక్ష్యాలతో కొత్త ఆఫర్లను ప్రవేశపెట్టినట్లు బ్యాంకు తెలిపింది.పీఎన్‌బీ ప్రవేశపెట్టిన సర్వీసుల్లో 12 ప్రత్యేక డిపాజిట్ పథకాలు ఉ?న్నాయి. ఇవి విభిన్న శ్రేణి కస్టమర్లను ఆకర్షించడానికి రూపొందించినట్లు అధికారులు తెలిపారు. వేతన జీవులు, మహిళలు, రక్షణ సిబ్బంది, రైతులు, ఎన్‌ఆర్‌ఐలు, సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు వంటి సమూహాలను లక్ష్యంగా చేసుకుని ఈ పథకాలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతి సమూహం ప్రత్యేక అవసరాలను పరిష్కరించడం ద్వారా బ్యాంక్ ఆర్థిక భద్రతను పెంచాలని, సౌకర్యవంతమైన బ్యాంకింగ్ పరిష్కారాలను అందించాలని భావిస్తోంది.సాంకేతిక పరిజ్ఞానంలో అగ్రగామిగా నిలిచేందుకు పీఎన్‌బీ 10 డిజిటల్ కార్యక్రమాలను ప్రవేశపెట్టింది. వీటిలో 'పిహు' అనే లైవ్ చాట్ అసిస్టెంట్ ఉంది. ఇది కస్టమర్లు అడిగే ప్రశ్నలకు సమగ్రంగా సమాధానం ఇస్తుందని బ్యాంకు పేర్కొంది. అదనంగా బ్యాంక్ తన ఖాతాదారులతో ఇంటరాక్టివ్ అవ్వడానికి యూజర్ ఫ్రెండ్లీ కమ్యూనికేషన్‌ను అందిస్తూ క్యూఆర్ కోడ్ ఆధారిత కస్టమర్ ఫీడ్‌బ్యాక్ యంత్రాంగాన్ని ప్రారంభించింది. వాట్సాప్ ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్లను బుక్ చేసుకునే వెసులుబాటు, రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ కోసం రుణ సౌకర్యాలను అందించడం, సుస్థిర ఇంధన స్వీకరణను ప్రోత్సహించడం వంటి డిజిటల్ ఆవిష్కరణలు ప్రవేశపెట్టింది. వినియోగదారులకు మొబైల్ ద్వారా అందించే బ్యాంకింగ్ సేవలను సులభతరం చేస్తూ కొత్త యాప్ ఫీచర్లను అప్‌డేట్ చేసింది. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఎన్‌బీ సైబర్ సెక్యూరిటీ అవేర్‌నెస్ థీమ్‌తో 'సైబర్ రన్' మారథాన్‌ను నిర్వహించింది. ఇది సురక్షితమైన డిజిటల్ బ్యాంకింగ్ పద్ధతుల ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.పీఎన్‌బీ ఎండీ, సీఈఓ అశోక్ చంద్ర మాట్లాడుతూ..'నిరుపేదలు, పౌరుల సాధికారత, యువతకు విద్యాబుద్ధులు నేర్పడం, రైతుల ఆదాయాన్ని పెంచడం, స్వయం ఉపాధిని ప్రోత్సహించడంలో ఈ బ్యాంకు కార్యక్రమాలు ఎంతో తోడ్పడుతాయి. ఇవన్నీ 2047 నాటికి కేంద్రం తలపెట్టిన వికసిత్ భారత్ విజన్‌కు అనుగుణంగా ఉన్నాయి. మేము మా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను నిరంతరం మెరుగుపరుస్తున్నాం. కాల్ సెంటర్ కార్యకలాపాలను మరింత అభివృద్ధి చెస్తున్నాం. సేవా నాణ్యతను పెంచడానికి సమర్థవంతమైన కస్టమర్ ఫీడ్ బ్యాక్ కోసం క్యూఆర్ కోడ్‌లను ఉపయోగిస్తున్నాం' అని చెప్పారు.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.90 | ₹ 3.92 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 87,700 (22 క్యారెట్లు) | ₹ 95,670 (24 క్యారెట్లు) |
|---|---|

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,10,000

## డిస్క్ బ్రేక్‌తో స్ప్లెండర్ ప్లస్

**జనంసాక్షి:**ప్రముఖ టూవీలర్ విక్రయ సంస్థ హీరో స్ప్లెండర్ ప్లస్ మోడల్‌లో మార్పులు చేసినట్లు ప్రకటించింది. ఈ బైక్‌లో ఫ్రంట్ డిస్క్ బ్రేక్ వెసులుబాటును అందిస్తున్నట్లు పేర్కొంది.ఇది బైక్ భద్రత, బ్రేకింగ్ పనితీరును మెరుగుపరుస్తుందని చెప్పింది. ఈ ఫీచర్ స్ప్లెండర్ ప్లస్ ఎక్స్‌టెక్ వేరియంట్‌లో తీసుకురాబోతున్నట్లు కంపెనీ వర్గాలు స్పష్టం చేశాయి. ఇందులో ఫుల్ డిజిటల్ కన్సోల్, బ్లూటూత్ కనెక్టివిటీ, ఎల్‌ఈడీ హెడ్‌లైట్స్ వస్తాయని చెప్పాయి.పట్టణ రవాణా పరిస్థితుల్లో డిస్క్ బ్రేకింగ్ సిస్టమ్ ఎంతో అవసరమని భావించి ఈ ఫీచర్‌ను తీసుకొస్తున్నట్లు కంపెనీ అధికారులు తెలిపారు. బైక్‌లో మెరుగైన బ్రేకింగ్ నియంత్రణ కోసం 240 మిమీ ఫ్రంట్ డిస్క్‌ను అందిస్తున్నట్లు చెప్పారు. వెనుక భాగంలో ప్రస్తుతం ఉన్నట్లుగానే డ్రమ్ బ్రేక్ సెటప్ ఉంటుందని తెలిపారు. ఈ బైక్ 97.2 సీసీ ఇంజిన్‌తో పనిచేస్తుంది. ఇది 8.02 పీఎస్, 8.05 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. స్ప్లెండర్ ప్లస్ ఎక్స్‌టెక్ వేరియంట్ ధర రూ.83,461 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది.



## దేశీయ మార్కెట్లో కేటీఎం..



### 390 ఎండ్యూరో ఆర్ బైక్ లాంచ్

**జనంసాక్షి:**కంపెనీ ఇండియన్ మార్కెట్లో.. 390 ఎండ్యూరో ఆర్ బైక్ లాంచ్ చేసింది. దీని ధర రూ. 3.37 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఈ బైక్ డిజైన్, ఫీచర్స్ చాలావరకు ఇప్పటికే మార్కెట్లో అమ్మకానికి ఉన్న కేటీఎం 390 అడ్వెంచర్ మాదిరిగా ఉంటాయి.అయితే దీని ధర స్టాండర్డ్ 390 అడ్వెంచర్ కంటే రూ. 31,000 తక్కువ.కొత్త కేటీఎం 390 ఎండ్యూరో ఆర్.. సస్పెన్షన్ ట్రావెల్, గ్రౌండ్ క్లియరెన్స్ రెండూ కూడా భారతీయ రోడ్లకు అనుకూలంగా ఉంటాయి. కాబట్టి ఇది మంచి రైడింగ్ అనుభూతిని కలిగిస్తుంది. ఇందులోని 399 సీసీ సింగిల్ సిలిండర్ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ 46 హార్స్ పవర్, 39 న్యూటన్ మీటర్ టార్క్ అందిస్తుంది.సింగిల్-పీస్ సీటులోనే విలీనమైన ఫ్యూయెల్ ట్యాంక్ ఇక్కడ చూడవచ్చు. దీని కెపాసిటీ 9 లీటర్లు. ఈ బైక్ ప్రత్యేకింగ్ ఆఫ్ రోడింగ్ ప్రియుల కోసం డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. కంపెనీ ఈ బైక్ కోసం బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభించింది. డెలివరీలు త్వరలోనే ప్రారంభమవుతాయి.అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో చాలామంది సొంతంగా వాహనం కలిగి ఉండాలని భావిస్తున్నారు. ఈ కారణంగానే కార్ల కొనుగోలు చేసే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.2025 మొదటి త్రైమాసికంలో కార్ల అమ్మకాలకు సంబంధించిన డేటాను యూజ్డ్ కార్ ప్లాట్‌ఫామ్ స్పిన్నీ విడుదల చేసింది.స్పిన్నీ డేటా ప్రకారం.. 2025 మొదటి త్రైమాసికంలో ప్రీ-ఓన్డ్ కార్ మార్కెట్‌లో గణనీయమైన మార్పులను నివేదించింది. అమ్మకాలలో 77 శాతం డిజిటల్ లావాదేవీల ద్వారా జరుగుతున్నాయి. మహిళా కొనుగోలుదారుల సంఖ్య 28 శాతం పెరిగింది. మొదటిసారి కారు కొనుగోలు చేసినవారు 74 శాతం ఉన్నట్లు తెలుస్తోంది. ఆటోమేటిక్ కార్ల అమ్మకాలు 29 శాతం పెరిగినట్లు నివేదికలో వెల్లడించింది.బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీలు, పూణేలలో కార్ల కొనుగోలుదారులు ఎక్కువగా ఉన్నాయి. అంతే కాకుండా మారుతి సుజుకి, హ్యుందాయ్, హోండా బ్రాండ్ కార్లను అధికంగా ఇష్టపడి కొనుగోలు చేస్తున్నారని నివేదిక ద్వారా తెలుస్తోంది. తెలుపు, బూడిద, ఎరుపు రంగు కార్లకే డిమాండ్ ఎక్కువని స్పిన్నీ స్పష్టం చేసింది.డిజిటల్ లావాదేవీలు 2023లో 70 శాతం, 2024లో 75 శాతం ఉండగా 2025 మొదటి త్రైమాసికంలో 77 శాతానికి చేరింది. 25 నుంచి 30 ఏళ్ల వయసున్న వారిలో 57 శాతం మంది లోన్ ద్వారానే కార్లను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. మహిళా కొనుగోలుదా రుల సంఖ్య కూడా పెరుగుతోంది. 2024లో 26 శాతం మంది మహిళా కొనుగోలుదారులు ఉండగా.. 2025 నాటికి వీటి సంఖ్య 28 శాతానికి పెరిగింది.60 శాతం మంది మహిళలు ఆటోమేటిక్ హ్యాచ్‌బ్యాక్‌లను ఇష్టపడుతుంటే.. 18 శాతం మంది కాంపాక్ట్‌లను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. లోన్ ద్వారా కార్లను కొనుగోలుచేస్తున్న మహిళలు 27 శాతం ఉన్నారని నివేదికలో వెల్లడైంది.రెనాల్ట్ క్విడ్, హ్యుందాయ్ గ్రాండ్ ఐ10, మారుతి సుజుకి స్విఫ్ట్ వంటి వాహనాలు అధిక ప్రజాదరణ పొందుతుండగా.. కాంపాక్ట్ %ాఖఎ%ల విభాగంలో ఫోర్డ్ ఎకోస్పోర్ట్, టాటా నెక్సాన్, హ్యుందాయ్ వెన్యూ ఉన్నాయి. అమ్మకాల్లో 84 శాతం పెట్రోల్ కార్లు, 10 శాతం డీజిల్ కార్లు, 4 శాతం కార్లు, 2 శాతం ఎలక్ట్రిక్ కార్లు ఉన్నట్లు తెలుస్తోంది. టాటా నిక్సన్ ఈవీ విభాగంలో అగ్రస్థానంలో నిలిచింది.

### చాట్ జీపీటీ సాయంతో

## కేసు గెలిచాడు..!

**జనంసాక్షి:**సినిమాల్లో మాదిరి పంచ్ డైలాగ్స్‌తోనూ, నవ్వులు కురిపించే వాదనలతో కాదు. కేవలం, పదే పది నిమిషాల్లో సూటిగా సుత్తిలేకుండా, ఎటువంటి ఫీజు లేకుండా, అసలు లానే చదవకుండా వాదించాడు ఈ లాయర్.ఆ లాయర్ పేరే 'చాట్ జీపీటీ'. తాజాగా ఓ కుర్రాడు ఈ టెక్నాలజీ సాయంతోనే కోర్టులో తన కేసు గెలిచాడు.కేసు వాదనలు పట్టుమని పది నిమిషాల్లోనే పూర్తయిపోయాయి. వాయిదాల లాయర్ల మాదిరిగా కాకుండా, చాట్ జీపీటీ ఫటాఫట్ కేసు ముగించేసింది. కజక్‌స్తాన్‌లోని అల్మాటీ నగరానికి చెందిన కెంజెబెక్ ఇస్మాయిలోవ్ తన తల్లిని ఆసుపత్రికి తీసుకెళ్తున్న సమయంలో, బేస్‌లైన్ క్రాస్ చేసి, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించాడు.ఈ అపరాధానికి ప్రభుత్వం అతనికి పదకొండు డాలర్లు (అంటే రూ.940) జరిమానా విధించింది. పుట్టి బుద్ధెరిగాక ఎప్పుడూ కోర్టుకు వెళ్లని ఇస్మాయిలోవ్‌కి కోర్టు పద్ధతులు తెలియవు. తన కేసును వాదించడానికి లాయర్ల సాయం తీసుకోకుండా, చాట్ జీపీటీ సాయం తీసుకున్నాడు.


## 'నట్టే'ట ముంచింది

### టెక్ సీఈవో ఫ్యామిలీని బలితీసుకున్న 'జీసెస్ నట్టు'









వాషింగ్టన్: జర్మనీకి చెందిన దిగ్గజ టెక్నాలజీ కంపెనీ సీమెన్స్ స్పెయిన్ విభాగం సీఈవో అగస్టిన్ ఎస్కోబార్ కుటుంబం మరణానికి 'జీసెస్ నట్' కారణమైందని నిపుణులు భావిస్తున్నారు. గత గురువారం ఆగస్టిన్ ఎస్కోబార్, అతని భార్య, మెర్సి కాంప్రూబి మాంటల్, వారి ముగ్గురు పిల్లలు (వయస్సు 4, 5, 11), పైలట్‌తో సహా సైట్ సీయింగ్ కోసం బయల్దేరారు. ఇందుకోసం బెల్ 206 అనే సింగిల్ ఇంజిన్ హెలికాప్టర్‌ను వినియోగించారు. అయితే, సీఈవో కుటుంబం ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వాల్ స్ట్రీట్ హెలిపోర్ట్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు టేకాఫ్ అవుతుండగా.. మన్‌హట్టన్ వినువీధిలో .. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ దిశగా వెళ్లింది. ఆ సమయంలో గిరిగిరా తిరుగుతూ న్యూయార్క్ నగరంలోని 'మిరాకిల్ ఆన్ ది హడ్సన్' నదిలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందారు.ప్రమాదంపై అందిన ప్రాథమిక సమాచారం మేరకు.. పక్షి ఢీకొట్టడం వల్లే హెలికాప్టర్ ప్రమాదం జరిగి ఉంటుందేమోనని అందరూ భావించారు. హెలికాప్టర్‌కు ప్రమాదం జరిగే సమయంలో స్థానికులు వీడియోలు తీశారు. ఆ వీడియోల్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే ఘోరం జరిగే సమయంలో పక్షుల జాడ ఎక్కడా కనిపించలేదు. దీంతో హెలికాప్టర్ ప్రమాదానికి కారణం ఏమై ఉంటుందా? అన్న కోణంలో దర్యాప్తు కొనసాగింది. పలు ఆధారాలు, ఏవియేషన్ రంగ నిపుణులు, ప్రమాదానికి ముందు జరిగిన నిర్లక్ష్యం ఆధారంగా బెల్ 206 హెలికాప్టర్ ప్రమాదానికి కారణం 'జీసెస్ నట్' కారణమనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. జీసెస్ నట్ అనేది హెలికాప్టర్ మెయిన్ రోటర్ మాస్ట్‌పై అమర్చబడి ఉంటుంది. అంటే ఇది హెలికాప్టర్ రెక్కలు..హెలికాప్టర్ ఇంజిన్‌కు జాయింట్ చేసి ఉంటుంది. ఈ భాగం వద్ద జీసెస్ నట్ ఉంటుంది. అది ఏ మాత్రం సరిగ్గా లేకపోయినా, ఊడినా హెలికాప్టర్ మొత్తం అదుపు తప్పుతుంది. ఆ నట్టు ఊడి పోతే హెలికాప్టర్ ప్రమాదం నుంచి బయటపడేయడం పైలెట్ వల్ల కూడా సాధ్యం కాదు. ఆగస్టిన్ ఎస్కోబార్ కుటుంబం ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌లోని ఈ జీసెస్ నట్ ఊడిపోవడం వల్లే విషాదం చోటు చేసుకున్న న్యూయార్క్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ప్రస్తుతం ఈ ఘటనపై ఎఫ్ఏఏ (విచారణను వేగవంతం చేసింది.జీసెస్ నట్ అనే పదం వియత్నాం యుద్ధంలో అమెరికన్ సైనికుల నోట తొలిసారి ఈ పదం వెలుగులోకి వచ్చినట్లు చరిత్ర చెబుతోంది. 1930, 1940లలో యుద్ధ సమయంలో అమెరికా నేవి ప్రత్యర్థుల్ని మట్టికరింపించేందుకు చిన్న ఎయిర్ క్రాఫ్ట్‌లను భారీ సంఖ్యలో డిజైన్ చేయించింది. కాన్సాలిడేటెడ్ మోడల్ 28లో పీబీవై కాటలినా అనే ఎయిర్ క్రాఫ్ట్‌లో తొలిసారి ఈ నట్టును వినియోగంలోకి తెచ్చారు. పైన చెప్పుకున్నట్లుగా ఈ నట్టు ఎయిర్ క్రాఫ్ట్ రెక్కలకు, ఇంజిన్‌కు అనుసంధానం చేసి ఉంటుంది. అయితే వియత్నంతో జరిగే యుద్ధంలో ఈ ఎయిర్ క్రాఫ్ట్‌లో సైనికులు ప్రయాణిస్తుండగా ఎదైనా ప్రమాదం జరిగితే ఆ నట్టు బిగించిన రూటర్ మాస్ట్ ఊడిపోతే .. జీసెస్‌ను ప్రార్థించడం తప్ప ఏం చేయలేం అని అమెరికా సైనికులు అనేవారంటూ వీకీపీడియా సమాచారం చెబుతోంది.అంతేకాదు, ఈ తరహా జీసెస్ నట్ ఉన్న ఎయిర్‌క్రాఫ్ట్‌లలో ప్రయాణించే ముందు నట్టు సరిగ్గా ఉందా? లేదా? అని పరిశీలించాల్సి ఉంటుంది. ఆ తర్వాతనే ప్రయాల్సి ఉంది. లేదంటే ప్రాణాలు గాల్లోనే కలిసి పోవడం ఖాయం. తాజాగా 'మిరాకిల్ ఆన్ ది హడ్సన్' నదిలో చోటు చేసుకున్న సీమెన్స్ స్పెయిన్ విభాగం సీఈవో అగస్టిన్ ఎస్కోబార్ కుటుంబం హెలికాప్టర్ ప్రమాదం ఈ జీసెస్ నట్ పనితీరుపై దృష్టిసారించకపోవడం వల్లే ప్రాణ నష్టం జరిగినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి.






## యూఎస్‌లో ఐఫోన్ తయారీ కష్టమే..

**జనంసాక్షి:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్థానికంగా తయారీని పునరుద్ధరించడానికి సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. చైనా వంటి దేశాల్లో భారీగా తయారవుతున్న యాపిల్ వంటి అమెరికన్ కంపెనీల ఉత్పత్తులపై ఈ ప్రభావం పడుతుందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. కంపెనీ కూడా చాలాకాలంగా ఈమేరకు సుంకాల నుంచి మినహాయింపు కావాలని యూఎస్‌ను కోరుతుంది. దాంతో అమెరికా ఇటీవల ఫోన్లు, కంప్యూటర్లను ప్రతీకార సుంకాల నుంచి మినహాయిస్తున్నట్లు ప్రకటించింది. అయితే అసలు యాపిల్ కంపెనీ తన ఉత్పత్తులను ఎందుకు యూఎస్‌లో తయారు చేయదో నిపుణులు విశ్లేషిస్తున్నారు.అమెరికాలో ఐఫోన్ల తయారీ అంత సులభం కాకపోవచ్చనే అభిప్రాయాలున్నాయి. 2011 ఫిబ్రవరిలో కాలిఫోర్నియాలో జరిగిన ఓ ప్రైవేట్ సమావేశంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, యాపిల్ సీఈఓ స్టీవ్ జాబ్స్ సహా సిలికాన్ వ్యాలీలోని అత్యంత ప్రభావవంతమైన నాయకులు పాల్గొన్నారు. అందులోని సారాంశాన్ని 2012లో న్యూయార్క్ టైమ్స్ హైలైట్ చేసింది. స్టీవ్ జాబ్స్ 2011 అక్టోబర్‌లో మరణించడానికంటే కొన్ని నెలల ముందు ఈ సమావేశం జరిగింది. అందులో స్టీవ్ జాబ్స్ మాట్లాడుతున్న సమయంలో అమెరికాలో ఐఫోన్లు తయారు చేయడానికి ఏమి కావాలని ఒబామా ఒక ప్రశ్న అడిగారు. దానికి స్పందించిన స్టీవ్‌జాబ్స్ నిర్మొహమాటంగా యాపిల్ తయారీకి యూఎస్ కంటే ఇతర దేశాలే అనుకూలంగా ఉన్నాయని తెలిపారు.యాపిల్ ఇతర దేశాల్లో ఉత్పత్తులను తయారు చేసేందుకు గల కొన్ని కారణాలను మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. చైనా వంటి దేశాలు దశాబ్దాలుగా అత్యంత ప్రత్యేకమైన తయారీ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేశాయి. ఇందులో నైపుణ్యం కలిగిన కార్మికులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశాయి. యూఎస్‌లో లేబర్, ఉత్పత్తి ఖర్చులు ఇతర దేశాలతో పోలిస్తే అధికంగా ఉంటాయి. అమెరికాలో ఐఫోన్లు తయారైతే వాటి ధర మూడింతలు అవుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## గంటలో నాలుగు ప్రకంపనలు

### భారత్, మయన్మార్ తజికిస్తాన్‌లలో నాలుగు సార్లు

న్యూఢిల్లీ: ఆదివారం ఉదయం ఒక గంట వ్యవధిలో భారత దేశం, మయన్మార్ తజికిస్తాన్‌లలో నాలుగు భూకంపాలు సంభవించాయి. దీంతో జనం ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మొదటి భూకంపం తజికిస్తాన్‌లోని ఫైజాబాద్‌కు సమీపంలో సంభవించగా, ఆ తర్వాత మయన్మార్‌లోని మీక్టిలాలో, అనంతరం భారతదేశంలోని జమ్మూ కశ్మీర్‌లోగల కిష్త్వార్‌లో, ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో భూకంపాలు నమోదయ్యాయి. ఈ భూకంపాల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తినష్టం జరగలేదు. తజికిస్తాన్‌లో భూకంప తీవ్రత 6.0గా నమోదయ్యింది. దేశంలోని ఫైజాబాద్ సమీపంలో ఈ భూకంపం సంభవించింది. ఉదయం 9:00 గంటలకు భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ఒక గంటలో సంభవించిన నాలుగు భూకంపాలలో ఇది మొదటిది. మయన్మార్‌లో భూకంపం 5.5 తీవ్రతతో వచ్చింది. మీక్టిలా సమీపంలో భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. 2025, మార్చి 28న 7.7 తీవ్రతతో సంభవించిన భూకంపం తర్వాత ఈరోజు తిరిగి బలమైన భూకంపం సంభవించింది. జనం ఇళ్ల నుంచి భయంతో బయటకు పరుగులు తీశారు.జమ్ముకశ్మీర్ లోని హిమాలయన్ ?ప్రాంతంలో 4.2 తీవ్రతతో భూకంపం సంభవించింది. స్థానికులు భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. ఈ భూకంపం కారణంగా ఎటువంటి నష్టం జరగలేదు. ఇదేవిధంగా ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో 4.0 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ నాలుగు భూకంపాలు ఒక గంట వ్యవధిలో చోటుచేసుకున్నాయి. ఈ భూకంపాలు భారత ఫలకం యురేషియన్ ఫలకంతో ఢీకొనడం కారణంగా సంభవించే టెక్టోనిక్ కదలికల ఫలితంగా చోటుచేసుకుంటున్నాయి. మయన్మార్‌లో 2025, మార్చి 28న సంభవించిన భూకంపంలో 3,600 మందికి పైగా జనం మృత్యువాత పడ్డారు.

## పుతిన్‌తో ట్రంప్ ప్రతినిధి విట్కాఫ్ భేటీ

### నాలుగు గంటలపాటు చర్చలు



**మాస్కో:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్కాఫ్ శుక్రవారం రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమయ్యారు. ఉక్రెయిన్‌తో కాల్పుల విర మణ ఒప్పందం కుదుర్చుకునేందుకు ముందుకు రావాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఉక్రెయిన్‌పై ఒక అంగీకారానికి వచ్చే విష యమై సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో అధ్యక్షుడు పుతిన్‌తో విట్కాఫ్ నాలుగు గంటలకుపైగా చర్చలు జరిపారని, ఇవి ఫలవంతమయ్యా యని ప్రత్యేక ప్రతినిధి కిరిల్ దిమిత్రియేవ్ చెప్పారు.అమెరికా, రష్యాల మధ్య సంబంధాలను సాధారణ స్థాయికి తెచ్చే ప్రక్రియ సాగుతున్నందున చర్చల్లో కీలక పురోగతి సాధించొచ్చన్న ఊహాగానాలు చేయవద్దని అంతకుముందు దిమిత్రియేవ్ వ్యాఖ్యానించడం గమనార్హం. కాగా, ఈ ఏడాదిలో పుతి న్, విట్కాఫ్‌ల మధ్య జరిగిన మూడో భేటీ ఇది. రష్యా అధ్యక్షుడు పుతిన్ వైఖరిని శుక్ర వారం ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. 'ఇది మతిలేని యుద్ధం, వేలాదిగా జనం చ నిపోతున్నారు. కాల్పుల విరమణకు రష్యా ముందుకు రావాలి'అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.రెండో ప్రపంచ యుద్ధానంతరం జర్మనీని విడదీసినట్లుగానే ఉక్రెయిన్ ను రెండుగా చీల్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలను ఉక్రెయిన్ దూత కీత్ కెల్లాగ్ ఖండించిన నేపథ్యంలో ట్రంప్ ఈ మేరకు స్పందించడం గమనార్హం. పశ్చిమ ఉక్రెయిన్‌లోని కొన్ని ప్రాంతాల నియంత్రణను బ్రిటన్, ఫ్రాన్సు బలగాలకు అప్పగించే ప్రతిపాదన ఉన్నట్లు కెల్లాగ్ తెలిపారని టైమ్స్‌లో ఓ కథనం వెలువడింది. అనంతరం దీనిని కెల్లాగ్ ఖండించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని చెప్పారు. కాల్పుల విరమణ అనంతరం ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు వీలుగా సైనిక మద్దతి వ్వాలని చెప్పానే తప్ప, విభజన గురించి మాట్లాడలేదన్నారు.

## గేటు తీయలేదని పూజారిపై దాడి



షాజాపూర్: మధ్యప్రదేశ్‌లోని ఒక ఆలయంలో దారుణం వెలుగుచూసింది. 10 వాహనాల్లో వచ్చిన జనం ఆలయ పూజారిపై దాడికి దిగారు. ఈ ఘటన షాజాపూర్ జిల్లాలోని మాతా టెక్రీ ఆలయంలో రాత్రివేళ చోటుచేసుకుంది. రాత్రి 12 గంటల తర్వాత ఆలయ ద్వారాలు తెరవడానికి పూజారి నిరాకరించడంతో వారంతా సామూహికంగా అతనిపై దాడికి దిగారు.ఆలయ పూజారి రఘురాజ్ దాస్ పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటన అర్ధరాత్రి 12:30కి జరిగింది. 10 వాహనాల్లో వచ్చిన 30 మంది జనం రఘురాజ్ దాస్‌పై దాడి చేశారు. రాత్రి 12 గంటల తర్వాత వారు ఆలయం తలుపులు తెరవమని కోరగా, పూజారి ఇది సమయం కాదనడంతో, వారు పూజారిపై దాడికి పాల్పడి, ఆలయంలోని హుండీని ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో పూజారి గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసుకున్నారు. ఆలయంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు పలువురు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. స్థానికులు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. పోలీస్ కమిషనర్ ఈ కేసును సీరియస్‌గా తీసుకుని, దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## సియాచిన్ డే

### ఎత్తయిన యుద్ధభూమిలో భారత్ విజయం



న్యూఢిల్లీ: ఏప్రిల్ 13 అమరవీరులకు భారత సైన్యం ఘన నివాళులు అర్పిస్తూ 'సియాచిన్ డేను నిర్వహిస్తోంది. 1984లో సియాచిన్ మంచునదిపై సాధించిన విజయాన్ని భారత్ స్మరించుకుంటోంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన (5,400 మీటర్ల పైన) యుద్ధభూమిలో జరిగిన పోరాటంలో భాగస్వామ్యం వహించిన వీరులను భారత సైన్యం సమున్నతంగా గౌరవిస్తోంది. సియాచిన్ గ్లేసియర్ (మంచు నది) జమ్ముకశ్మీర్ లో భారత్-పాక్ సరిహద్దులో ఉంది. 1984లో ఆపరేషన్ మేఘదూత పేరుతో భారత సైన్యం ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంది. నాడు -50 ఉష్ణోగ్రత, ఆక్సిజన్ కొరత వంటి కఠినమైన వాతావరణంలో భారత సైనికులు పోరాటం సాగించారు. సియాచెన్ డే సందర్భంగా భారతసైన్యం వీర స్మారక కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది. సియాచిన్ యుద్ధంలో మరణించిన సైనికులకు ఘనంగా నివాళులు అర్పిస్తుంది.సియాచిన్ డే నాడు వివిధ సైనిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. అత్యాధునిక శస్త్రాస్త్రాలు, హిమప్రదేశాల్లో యుద్ధ వ్యూహాలను ప్రత్యేకంగా ప్రదర్శిస్తారు. పలు కార్యక్రమాల్లో కమాండర్లు ప్రసంగిస్తారు. ?పస్తుతం సియాచిన్‌పై భారత్ పూర్తి నియంత్రణ కలిగి ఉంది. ఇక్కడి పనిచేసే సైనికులు ప్రత్యేక శిక్షణ పొందుతారు. అతిశీతల పరిస్థితుల్లో పోరాడేందుకు నిత్యం సిద్ధంగా ఉంటారు. సియాచిన్ డే అనేది భారత సైన్యం చూపిన ధైర్యం, త్యాగాలకు నిదర్శనంగా నిలుస్తుంది.

# సన్న వడ్లకు బోనస్‌తో రైతుల్లో సంబురం

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని, (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడా లేని విధంగా సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లించడంతో రైతుల్లో సంబురం నెలకొందని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మంథని ఏఎంసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రైతును రాజుగా చూసేందుకు తమ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ లాంటి తదితర పథకాలను అమలు చేసి రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని అన్నారు. ఖరీఫ్ సీజన్ లో రైతులకు బోనస్ చెల్లింపు పూర్తి చేశామని, ఈమారు కూడా యధావిధిగా రైతులకు సన్న వడ్లకు బోనస్ అందించడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుకు ఏ విధంగా భరోసా ఇచ్చామో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా అదే భరోసాను రైతులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాళ్ కు 4కిలోల కోత విధించిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యంలో గింజ కటింగ్ లేకుండా ధాన్యం డబ్బులు చెల్లింపు చేసి న్యాయం చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ధాన్యం అమ్ముకోవడంలో ఇబ్బంది కలగకుండా ఎక్కడ అవసరమైతే అక్కడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల పక్షపాతి ప్రభుత్వమని అన్నారు. గత ఖరీఫ్ సీజన్ లో తమ సహకార సంఘం ద్వారా3,69,823.60క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 4812 మంది రైతుల నుంచి సేకరించిన 3,42,396.40క్వింటాళ్ల సన్న ధాన్యానికి రూ.17కోట్ల 11 లక్షల98వేల 200 రైతుల బ్యాంక్ ఖాతాల్లో బోనస్ రూపేణా జమ చేయడం జరిగిందని తెలిపారు. ముందుగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మంత్రి శ్రీధర్ బాబుకు మెడలో కండువా వేసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాబు, రావికంటి సతీష్ కుమార్, సిరిమూర్తి ఓదెలు, లెక్కల కిషన్ రెడ్డి కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి, ఉడుత మాధవి-పర్వతాల్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టీజీఈఆర్సి సలహాదారు శశిభూషణ్ కాచే, మాజీ ఎంపిపి కొండ శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్, రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్లి రమ-సురేష్ రెడ్డి. మాజీ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, మాజీ కౌన్సిలర్లు వీకే.రవి, చొప్పకట్ల హనుమంతరావు, నక్క నాగేంద్ర, కుర్ర లింగయ్య, నాయకులు పేరవేన లింగయ్య, వొడ్నాల శ్రీనివాస్, అజీంఖాన్, కుడుదుల వెంకన్న, మూల పురుషోత్తం రెడ్డి, సరోజన, మంథని సత్యనారాయణ, శ్రీరాంభట్ల శ్రీనివాస్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నరేష్, ఏఎంసి సెక్రటరీ సతీష్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పు జరిగేనా? ప్రయాణం మెరుగుపడేనా?

**శంకరపట్నం ఏప్రిల్ 13 (జనంసాక్షి)**

**పట్టించుకోని గత పాలకవర్గం, ప్రయాణికుల సతమతం**

**విస్తరణ చేపట్టాలని గ్రామస్తుల డిమాండ్**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం రాష్ట్రంలో అధికారం చేపట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం, గ్రామాల నుండి మండల కేంద్రం, ఇతర మండలాలను అనుసంధానం చేస్తూ రోడ్లను విస్తరించి రెండు వరసల రహదారులను నిర్మించింది. దీంతో ఆయా గ్రామాలలో రోడ్లు వెడల్పుగా మారి, ప్రయాణ సౌకర్యం మెరుగుపడింది. ఈ నేపథ్యంలోనే మండలంలోని జాతీయ రహదారి నుండి మానకొండూర్, వీణవంక, సైదాపూర్ మండలాలకు డబుల్ రోడ్డు నిర్మాణాలు జరిగాయి. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం గ్రామ రోడ్డు మాత్రం విస్తరణకు నోచుకోక ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారి గ్రామంలోని ఇరుకు రోడ్డుపై వాహనదారులు ప్రయాణికులు సతమతమవుతున్నారు. కేశవపట్నంలోని జాతీయ రహదారి నుండి గ్రామ ప్రధాన రహదారి గుండా హుస్నాబాద్, సిద్దిపేట, హైదరాబాద్, కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి, తిమ్మాపూర్ మండలాలకు ఈ రోడ్డు గుండానే నిత్యం వేల మంది ప్రయాణం సాగిస్తుంటారు. ఈ క్రమంలో గ్రామంలోని రోడ్డు ఇరుకుగా ఉండడంతో పెద్ద వాహనాల ప్రయాణంలో ఒకటికొకటి ఎదురు పడినప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతూ సైడ్ తీసుకోవడానికి మరొక మార్గం లేకుండపోయింది. ఇటువంటి పరిస్థితులలో తప్పనిసరి ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు ఎదురుగా ఏ వాహనం రావద్దని కోరుకోవడం తమవంతవుతుందని ప్రయాణికులు, వాహనదారులు వాపోతున్నారు. గ్రామంలోని పిడబ్ల్యుడి రోడ్డుని విస్తరణ చేపట్టి ప్రయాణ, రవాణా మార్గాన్ని సుగమం చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా రోడ్డు దిగితే అడుగు గడపలో పెట్టడమే తప్ప పక్కన వేసే అవకాశం లేని రోడ్డు అంచున నిర్మించిన ఇండ్లు వీటి మధ్యన నిర్మించిన మురికి కాలువలు, వాటిపై నిర్మించిన అరుగు గద్దెలతో రోడ్డు అత్యంత ఇరుకుగా మారి ప్రయాణానికి తీవ్రంగా అంతరాయం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు. గతంలో పంచాయితీ పాలకులు రోడ్డు విస్తరణకు చర్యలు చేపట్టి మార్కింగ్ చేసి వదిలేశారని ఆరోపించారు. గత ఎమ్మెల్యేకి పరిస్థితిని వివరించగా పంచాయితీ పాలకవర్గం నుండి ప్రతిపాదనలకు ఆదేశించారు. దేవుడు వరమిచ్చిన పూజారి కనికరించలేదనే చందంగా ఎమ్మెల్యే ఆదేశాలను గత పాలకవర్గం పక్కనపెట్టి ప్రేక్షక పాత్ర వహించిందని, పట్టింపు లేని పాలకులతో ప్రయాణికులు, వాహన దారులు గ్రామస్తులు సతమతమవుతున్నారని ఆరోపించారు. రోడ్లు భవనాల శాఖ ఉన్నతాధికారులైన స్పందించి రోడ్డు విస్తరణ చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలోనైనా కేశవపట్నం గ్రామస్తుల కల సాకారమవుతుందా? వేచి చూడాలి.

# గ్రామాలలో గ్రామ అభివృద్ధి కమిటీలను రద్దు చేయాలి

**ఆర్మూర్, ఏప్రిల్ 13 (జనం సాక్షి)**



**తాళ్ల రాంపూర్ విడిసి సభ్యులపై కేసు నమోదు చేయాలి**

**దుశ్చర్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తాం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

గ్రామాలలో జనాలపై జులుం చూపిస్తున్న విడిసీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని,తాళ్ల రాంపూర్ విడిసి సభ్యులపై కేసు నమోదు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎర్గట్ల మండలం తాళ్ల రాంపూర్ గ్రామంలో గీతా కార్మిక కుటుంబాలను బహిష్కరించడాన్ని ఖండించారు. ప్రస్తుత సమాజంలో ఇలాంటి బహిష్కరణలు హేయమైన చర్య అని చెప్పారు.గీత కార్మికులకు సంబంధించిన 150 తాటి,ఈత చెట్లను విడిసి సభ్యులు దగ్ధం చేశారని తెలిపారు.గత ఆరు నెలల నుంచి వీడిసి సభ్యులు అరాచకాలు చేస్తున్నారన్నారు.గీత కార్మికులకు జరిగిన నష్టానికి నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టాలని కోరుతామన్నారు.గ్రామాల్లో వీడీసీల జూలుంపై నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి పిలుపునిచ్చారు.చట్ట విరుద్ధంగా ఏర్పాటైన గ్రామాభివృద్ధి కమిటీలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈనెల 15, 16వ తేదీలలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పెద్ది వెంకట్రా ములు, పైళ్ళ ఆశయ్య, బుర్రి ప్రసాద్, బుడుత రవీందర్, వీ. వెంకటేశ్వర్లు, జిల్లా సిపిఎం కార్యదర్శి రమేష్ బాబు,ఆర్మూర్ డివిజన్ సిపిఎం కార్యదర్శి వెంకటేష్, సిఐటియు జిల్లా
కార్యదర్శి నూర్జహాన్ ,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శంకర్ గౌడ్,
డివిజన్ సభ్యులు కుతాడి ఎల్లయ్య, సాయిలు, కొండ గంగాధర్, ఏశాల గంగాధర్, ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత, జిల్లా కమిటీ సభ్యులు జంగం గంగాధర్, బొర్ర గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ నీ అహంకార మాటలు మానుకో..

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనంసాక్షి)**




**మీ పార్టీకి బీసీబిడ్డనో, దళిత బిడ్డనో అధ్యక్షుడిని చేయగలరా?**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**

: బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటిఆర్ అహంకార పూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ సన్నాహక సమావేశాల పేరుతో కాంగ్రెస్ పార్టీ పై, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మా పిసిసి అధ్యక్షుడి పై అహంకారంగా మాట్లాడుతున్న కేటిఆర్ కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. ఏఐసిసి అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే ను ఓటు ద్వారా ఎన్నుకున్నామని, పిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించుకున్నామని బిఆర్ఎస్ లో అధ్యక్షుడు, కార్యనిర్వాహక అధ్యక్షుడు తండ్రి కొడుకులే అని నిన్న మీడియా సమావేశంలో ఒకవైపు కొప్పుల ఈశ్వర్ ఇంకొక వైపు గంగుల కమలాకర్ కూర్చున్నారని వారిలో ఒక్కరికైనా అధ్యక్ష లేదా కార్యనిర్వాక అధ్యక్ష పదవి ఇవ్వచ్చుగదా అని నరేందర్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక్క పిల్లర్ కు చిన్న పర్రె మాత్రమే వచ్చిందని సమర్థించుకోవడానికి సిగ్గనిపిస్తాలేదా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. అది ఏ విధంగా క్రుంగింది ఎన్ని పిల్లర్లు పగిలినయో ప్రజలందరికీ తెలుసన్నారు. మూసి రివర్ ను పదకొండు వందల కోట్లతో శుద్ధి చేయొచ్చు అని అనడం విడ్డూరంగా ఉందన్నారు. కేటిఆర్ అహంకార మాటలు మానుకోకపోతే బుద్ధి చెప్పే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్, దన్న సింగ్, రవీందర్ గౌడ్, కుర్ర పోచయ్య, తమ్మడి ఎజ్రా, మాసుం ఖాన్, మహమ్మద్ భారీ, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**(ప్రత్యేక ప్రతినిధి/జనంసాక్షి)**



**సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ అధ్యక్షులు పులి రాజారెడ్డి విజ్ఞప్తి**

**త్వరలోనే సంస్థ చైర్మన్ తో సమావేశం ఏర్పాటు**

**ఆదేశాలు జారీ చేసిన కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి**

ఆదివారం సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ తరపున పదవీ విరమణ పొందిన కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు హైదరాబాదులో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగారపు కిషన్ రెడ్డి కి మెమోరాండం ఇచ్చిన అనంతరం పులి రాజారెడ్డి అధ్యక్షులు మాట్లాడుతూ.. కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ జాతీయ సేఫ్టీ కమిటీ సభ్యులు ఫలుదపాలుగా బొగ్గు గనుల శాఖ మంత్రి గంగారపు కిషన్ రెడ్డి సుదీర్ఘంగా చర్చించి, కోల్ ఇండియా చైర్మన్ తో అనేక సందర్భాలలో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్టీ బోర్డ్ సమావేశం,జాతియ అపెక్స్ కమిటీ, జాతీయ సేఫ్టీ కమిటీలలో మాట్లాడి కోల్ ఇండియా యాజమాన్యంతో చర్చించి పదవి విరమణ పొందిన కార్మికులకు, ఎన్సీడబ్లు-%శ×% వేజ్ బోర్డులో పెరిగిన పెన్షన్, ఏరియర్స్ చెల్లించాలని చేసిన డిమాండ్ మేరకు త్వరలోనే చెల్లించుటకు ఆదేశాలు జారీ చేశారు. చెల్లింపుల తేదీని ప్రకటించాలని కోరినారు. సింగరేణి వ్యాప్తంగా పనిచేసే పదవి విరమణ పొందిన కార్మికుల సమస్యల పరిష్కారానికి త్వరలోనే సింగరేణి సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశాలు జారీ చేసినారు సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ ఎల్లవేళలా నిరంతరం సమస్యల సాధన కొరకు కృషి చేస్తుందని తెలిపారు. కార్పొరేట్ హాస్పిటల్ లో సిపిఆర్ఎంఎస్ కార్డు ద్వారా మెరుగైన వైద్యం అందించుటకు నగదు చెల్లింపు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ పొందిన కార్మికుని ఖాతాలో ప్రతి సంవత్సరం రూ.25 వేలు నగదు డిపాజిట్ చేయాలని తద్వారా ఓపి ట్రీట్ మెంట్ మరియు మెడికల్ ఫార్మసీ ఖర్చుల నిమిత్తం సౌకర్యాన్ని మెరుగుపరచాలని కోరినారు. పదవి విరమణ పొందిన కార్మికులకు నెలసరి మెడిసిన్ నిమిత్తం అందుబాటులో ఫార్మసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరినారు.
సింగరేణి వ్యాప్తంగా హాస్పిటల్స్ లలో పదవి విరమణ పొందిన కార్మికులకు సిపిఆర్ఎంఎస్ కార్డు కి సంబంధం లేకుండా వైద్య సదుపాయాలు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు తీవ్ర ప్రభావం కలిగిన జబ్బులకు షరతులు లేకుండా పూర్తిస్థాయిలో కంపెనీ నుండి వైద్యం చేయాలని కోరినారు. సిపిఆర్ఎంఎస్ కార్డులో బ్యాలెన్స్ విచారణ కొరకు ఎస్ఎంఎస్ ప్రతి పదవి విరమణ పొందిన కార్మికుని సౌకర్యం అందించాలని కోరారు. రివైజ్డ్ పెన్షన్ పే-ఆర్డర్ త్వరగా పూర్తిచేసి కార్మికులకు అందించాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న మిగులు క్వార్టర్స్ పదవి విరమణ పొందిన కార్మికులకు అలాట్ మెంట్ చేయాలి, పదవి విరమణ పొందిన ప్రతి కార్మికునికి 200 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని కోరారు. సమస్యలన్నింటిని పరిష్కారం చేయడానికి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ తో సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారని తెలిపారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**మంథని (జనంసాక్షి)**



**తాలు, తప్ప పేరిట తరుగు లేకుండా మద్దతు ధర చెల్లిస్తున్నాం**

**రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,తాలు, తప్ప పేరిట తరుగు లేకుండా మద్దతు ధర చెల్లిస్తున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల ఆదర్శనగర్ లో ఆదివారం కమాన్ పూర్ పిఎసిఎస్, సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 40 వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. వరి దాన్యం విక్రయించే రైతులందరికి కనీస మద్దతు ధరతో వరి దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతుల సంకమం, అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం తగు ప్రణాళికతో ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో సీఈవో తిమ్మరాజు సంతోష్ కుమార్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీటెక్ బయో టెక్నాలజీ రెగ్యులర్ కోర్సును ప్రారంభించాలి

**డాక్టర్ అడ్డగట్ల రవీందర్**

**హైదరాబాద్ (జనంసాక్షి)**

రాష్ట్రంలోని ఓయూ, జేఎన్టీయూ, కాకతీయ, శాతవాహన, మహాత్మా గాంధీ వంటి ప్రభుత్వ యూనివర్సిటీలలో బీటెక్ బయోటెక్నాలజీ రెగ్యులర్ కోర్సును 2025-26 విద్యా సంవత్సరంలోనే ప్రారంభించాలని ఓయూ అధ్యాపకుడు డాక్టర్ అడ్డగట్ల రవీందర్ డిమాండ్ చేశారు. కొవిడ్ లాంటి ఎన్నో మహమ్మారులను నియంత్రించే వాక్సిన్ ను బయోటెక్నాలజీ నిపుణులేనని గుర్తు చేశారు. మానవాళి మనుగడకి ముందుచూపుతో, భవిష్యత్ బయోవార్ మహమ్మారులను, పెను సవాళ్లను ఎదుర్కొనే విధంగా మానవాళి బంగారు భవిష్యత్ కోసం కష్టపడుతున్నారని డాక్టర్ అడ్డగట్ల రవీందర్ చెప్పారు. బయోటెక్నాలజీ విభాగంపై సామాజిక స్పృహయే వేలాది తెలంగాణ నిరుపేద విద్యార్థులకు ఊరట అని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ యూనివర్సిటీలో ఎంసెట్ మెరిట్‌తో నిరుపేద విద్యార్థులకు స్థానిక కళాశాలలో ఇంజినీరింగ్ విద్యా ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో అభ్యసించే సువర్ణ అవకాశం లభిస్తుందని అన్నారు. దేశమంత ఒక రూల్, కానీ మన తెలుగు రాష్ట్రాలలో మరో రూల్ ఉందని ఆరోపించారు. దీంతో మన తెలుగు రాష్ట్ర విద్యార్థులు పక్క రాష్ట్రలకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఖరి కారణంగా ఒక్కో విద్యార్థికి రూ.15-20 లక్షల ఆర్థిక భారం పడుతోందని వాపోయారు. ఎంపీసీ విద్యార్థులు ఐఐటీ జేఈఈ పరీక్ష ద్వారా ఐఐటీ, ఎన్ఐటీలలో ప్రవేశం పొందవచ్చని వివరించారు. కానీ బైపీసీ విద్యార్థులు ఆ కోర్సులో చేరేందుకు అవకాశం లేదని అన్నారు. దాంతో వారు
పక్క రాష్ట్రాలకు వెళ్లి లక్షల ఖర్చుతో బీటెక్ చదువుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బైపీసీ విద్యార్థులకు సైతం బీటెక్ బయోటెక్నాలజీలో చేరేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మన రాష్ట్రంలో ఇప్పటికే ప్రైవేటు యూనివర్సిటీలలో బైపీసీ విద్యార్థులకు బీటెక్‌లో చేరేందుకు అవకాశం కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. కొవిడ్ పరిణామాలతో ప్రపంచ వ్యాప్తంగా బయోటెక్నాలజీ రంగానికి ప్రాధాన్యం పెరిగిందని, ఈ రంగంలో నిపుణుల కొరతను అధిగమించేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని చెప్పారు.

# రాజీవ్ యువవికాస్ దరఖాస్తు తేదీ పొడిగించాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి**

**హైదరాబాద్ (జనంసాక్షి) :**

రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ యువతకు ఆర్థిక భరోసా కల్పించే దృష్టితో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాస్ పథకానికి అప్లై చేసుకునేందుకు దరఖాస్తు తేదీని మరొకసారి పొడిగించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోటా రమేష్, ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శని అది సోమవారాలు సెలవులు కావడం, ట్ ఓపెన్ కాకపోవడంతో యువత ఇబ్బందులు పడుతున్నారు. అనేక రోజులుగా యువత ఈ పథకానికి అప్లై చేసుకోవడం కోసం ఎదురు చూస్తున్నా సైట్ మొరాయించటం సర్వర్ బిజీ వల్ల అతి కొద్ది మందికి మాత్రమే అవకాశందొరుకుతుంది. ఈ సేవ, మీ సేవ కేంద్రాల వద్ద తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు పడి కాపులు
కాస్తున్నారని అన్నారు. ఏవైనా సర్టిఫికెట్ లేకపోయినా తర్వాత ఎడిట్ ఆప్షన్ ఇచ్చి అప్డేట్ చేసుకునే అవకాశాన్ని కల్పించాలని కోరారు.రెవెన్యూ అధికారుల సైతం కుల ఆదాయ సర్టిఫికెట్ లని త్వరగా దరఖాస్తుదారులకు అందించాలని కోరారు. దరఖాస్తు గడువు ఏప్రిల్ 14 తో ముగుస్తుండడంతో యువత ఆందోళన చెందుతున్నారు కావున ప్రభుత్వం స్పందించి దరఖాస్తు తేదీని మరొకసారి పొడిగించాలి.ఈ పథకం అమలులో దళారీలు,రాజకీయ పార్టీల నేతలకు అవకాశం లేకుండా అర్హులైన యువత అందరికీ పారదర్శకంగా అందించాలని కోరారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షిస్తేనే దేశానికి రక్షణ

**డిసిసి ప్రధాన కార్యదర్శి, తిమ్మాపూర్ మండల కోఆర్డినేటర్ సిరాజ్ హుస్సేన్**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనంసాక్షి)**



భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటేనే అది దేశాన్ని కాపాడుతుందని, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీసీసీ ప్రధాన కార్యదర్శి తిమ్మాపూర్ మండల కోఆర్డినేటర్ సిరాజు హుస్సేన్ పేర్కొన్నారు. జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్, కొత్తపల్లి, రేణిగుంట గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సిరాజు హుస్సేన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మహాత్మా గాంధీ రాజ్యాంగం చిత్రపటాలతో వాడ వాడన ఇంటింటా పాదయాత్ర చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు చేపట్టిన జై బాపూ, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ఉద్దేశాన్ని ప్రజలందరికీ వివరించారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఆయాచోట్ల సిరాజు హుస్సేన్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేందుకు కుట్రలు పన్నుతున్నదని, ఈ కుట్రలను ప్రజలంతా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం పటిష్టమంతంగా ఉంటేనే పేదలకు న్యాయం జరుగుతుందని, దేశాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోకుంటే దేశం ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి విభజించు పాలించు అనే సిద్ధాంతం తో ప్రజలను వంచిస్తూ పాలన సాగిస్తున్నదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక మహత్తరమైన పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. అవినీతికి కేంద్ర బిందువుగా మారిన ధరణి స్థానంలో సోమవారం భూభారతి పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మ కంగా ప్రారంభిస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాసు, దన్నమనేని సురేందర్రావు, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బొంగాని రాజు, రెడ్డి గాని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అదరగొట్టిన ఓపెనర్లు

## రాజస్థాన్‌పై ఆర్సీబీ 9 వికెట్ల తేడాతో విజయం

క్రికెట్‌లో సెంటిమెంట్స్ ఎక్కువ. వీటిని టీమ్స్, ప్లేయర్స్ అంతగా పట్టించుకోకపోయినా.. ఫ్యాన్స్ మాత్రం సీరియస్‌గా తీసుకుంటారు. గెలిచినా, ఓడినా.. సెంచరీ కొట్టినా, వికెట్లు తీసినా.. వాళ్లే ఫ్లాప్ అయినా సెంటిమెంట్లకు లంకె వేయడం చూస్తుంటాం. ఐపీఎల్‌లో పాపులర్ టీమ్స్‌లో ఒకటైన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు కూడా ఇలాగే ఓ సెంటిమెంట్ ఉంది. దీని వల్ల చాలా మ్యాచుల్లో ఓటమిపాలైంది ఆర్సీబీ. అయితే ఎట్టకేలకు దీన్ని బ్రేక్ చేసింది కోహ్లీ టీమ్.



ఆదివారం జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ 2025 28వ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రాజస్థాన్ రాయల్స్‌ని 9 వికెట్ల తేడాతో ఓడించి అభిమానులను ఆనందంలో ముంచెత్తింది. ఆర్సీబీ ఓపెనర్లు విరాట్ కోహ్లీ (62* నాటౌట్, 47 బంతుల్లో, 100వ టీ20 హాఫ్ సెంచరీ) మరియు ఫిల్ సాల్ట్ (65, 33 బంతుల్లో) 92 పరుగుల భాగస్వామ్యంతో రాజస్థాన్ బౌలర్లను చెల్లాచెదురు చేశారు. 174 పరుగుల లక్ష్యాన్ని ఆర్సీబీ 17.3 ఓవర్లలో, 15 బంతులు మిగిలి ఉండగానే సాధించింది. దేవదత్ పడిక్కల్ (40* నాటౌట్) స్థిరమైన ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను సునాయాసంగా ముగించాడు.
రాజస్థాన్ బ్యాటింగ్‌లో యశస్వి జైస్వాల్ (75, 47 బంతుల్లో) ఒంటరి పోరాటం చేశాడు. ధ్రువ్ జురెల్ (35* నాటౌట్) కొంత సహకరించినప్పటికీ, సంజు శాంసన్ (12), నితీశ్ రాణా (4) విఫలమయ్యారు. రాజస్థాన్ 20 ఓవర్లలో 173/4 స్కోరు చేసింది. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హాజిల్‌వుడ్, యశ్ దయాల్ ఒక్కో వికెట్ తీశారు. కోహ్లీ ఒక సులభమైన క్యాచ్‌ను వదిలినప్పటికీ, ఆర్సీబీ ఫీల్డింగ్ మెరుగ్గా సాగింది. టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటిదార్ బౌలింగ్ ఎంచుకున్నాడు. రాజస్థాన్ మధ్య ఓవర్లలో నెమ్మదించినప్పటికీ, జైస్వాల్ దూకుడు స్కోరును 170 దాటించింది. ఆర్సీబీ బ్యాటింగ్‌లో సాల్ట్ జోఫ్రా ఆర్చర్‌ను టార్గెట్ చేసి ఆరంభంలోనే ఆధిపత్యం చెలాయించాడు. కోహ్లీ స్థిరంగా ఆడి జట్టును విజయతీరంవైపు నడిపించాడు. ఈ విజయంతో ఆర్సీబీ 6 మ్యాచ్‌లలో 8 పాయింట్లతో పాయింట్ల టేబుల్‌లో మూడో స్థానంలో నిలిచింది, రాజస్థాన్ 6 మ్యాచ్‌లలో 4 పాయింట్లతో 7వ స్థానంలో ఉంది.
ఈ విజయం ఆర్సీబీ అభిమానులకు ఆనందాన్ని అందించడమే కాకుండా, గత సెంటిమెంట్‌ను బ్రేక్ చేసినట్లు వారు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ "ఎట్టకేలకు జైపూర్ జింక్స్ బ్రేక్!" అంటూ సంబరాలు చేసుకుంటున్నారు. కోహ్లీ నాయకత్వంలో ఆర్సీబీ ఈ సీజన్‌లో టైటిల్ గెలిచే దిశగా ముందుకెళ్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

### వణుకు పుట్టించారు

రాజస్థాన్‌తో మ్యాచ్‌లో సాల్ట్ అదరగొట్టాడు. 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సులతో 65 పరుగులు చేశాడు. 196 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ అపోజిషన్ బౌలర్లకు వణుకు పుట్టించాడు. ఆర్చర్ దగ్గర నుంచి ఏ బౌలర్‌నూ వదిలిపెట్టకుండా బాదాడు సాల్ట్. అతడికి తోడుగా సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (45 బంతుల్లో 62 నాటౌట్) కూడా చెలరేగడంతో వార్ వన్ సైడ్ అయిపోయింది. 17.3 ఓవర్లలోనే టార్గెట్ 173ని ఊదిపారేసింది బెంగళూరు. సాల్ట్-కోహ్లీ కలసి మొదటి వికెట్‌కు 8.4 ఓవర్లలో ఏకంగా 92 పరుగులు జోడించారు. సాల్ట్ ఔట్ అయినా దేవ్‌దత్ పడిక్కల్ (28 బంతుల్లో 40 నాటౌట్) కోహ్లీకి సపోర్ట్‌గా ఉంటూ మ్యాచ్‌ను త్వరగా ఫినిష్ చేయడంలో సాయం అందించాడు. ఈ గెలుపుతో పాయింట్ల పట్టికలో మూడో స్థానానికి ఎగబాకింది పాటిదార్ సేన. కాగా, ఈ సీజన్‌లో సీఎస్‌కే, ముంబై, కేకేఆర్‌ను వాళ్ల సొంతగడ్డపై మట్టికరిపించిన బెంగళూరు.. ఇవ్వాళ రాజస్థాన్‌ను సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో ఓడించడం మరో స్పెషల్‌గా నిలిచింది.



## ప్లేఆఫ్ బెర్త్‌లో భారత మహిళల టెన్నిస్ జట్టు

మోంటే కార్లో ఓపెన్ 2025 ఫైనల్‌లో స్పెయిన్ యువ స్టార్ కార్లోస్ అల్కరాజ్ ఇటలీకి చెందిన లోరెంజో ముసెట్టితో తలపడనున్నాడు. అల్కరాజ్ సెమీఫైనల్‌లో అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు చేరాడు, అతని శక్తివంతమైన గ్రౌండ్‌స్ట్రోక్‌లు, వేగం అభిమానులను ఆకర్షిస్తున్నాయి. ముసెట్టి కూడా ఫామ్‌లో ఉండటంతో ఈ మ్యాచ్ హెూరాహెూరీగా సాగే అవకాశం ఉంది. మరో వైపు, భారత మహిళల టెన్నిస్ జట్టు బిల్లీ జీన్ కింగ్ కప్ 2025లో ప్లేఆఫ్ బెర్త్ సాధించింది. ఇది భారత టెన్నిస్‌కు గణనీయమైన విజయం. ఆసియా/ఓషియానియా గ్రూప్ 1లో అద్భుత ప్రదర్శనతో జట్టు ఈ మైలురాయిని అందుకుంది. అంకితా రైనా, రుతుజా భోసలే వంటి ఆటగాళ్లు కీలక పాత్ర పోషించారు. ఈ విజయం భారత మహిళల టెన్నిస్‌కు కొత్త ఉత్సాహాన్ని తెస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.

## డొనోవన్ మిచెల్, లామెలో బాల్ గాయాలతో ఔట్



ఎన్‌బిఏ మ్యాచ్‌లలో కీలక ఆటగాళ్ల గాయాలు జట్ల పనితీరుపై ప్రభావం చూపాయి. క్లీవ్‌ల్యాండ్ కావలీర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్టార్ ఆటగాడు డొనోవన్ మిచెల్ గాయం కారణంగా ఆడలేదు. అతని గైర్హాజరీ కావలీర్స్ ఆటపై ప్రభావం చూపించినప్పటికీ, జట్టు పోరాడి పాయింట్లు సాధించే ప్రయత్నం చేసింది. మిచెల్ గాయం తీవ్రత గురించి ఇంకా స్పష్టమైన సమాచారం రాలేదు, కానీ అతను త్వరలో కోలుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. మరోవైపు, చార్లెట్ హార్నెట్స్‌తో బోస్టన్ సెల్టిక్స్ మ్యాచ్‌లో హార్నెట్స్ స్టార్ లామెలో బాల్ ఆడలేదు. గాయం కారణంగా అతను ఈ సీజన్‌కు పూర్తిగా దూరమయ్యాడని తెలుస్తోంది. బాల్ గైర్హాజరీ హార్నెట్స్‌కు పెద్ద దెబ్బ, ఎందుకంటే అతని డైనమిక్ ప్లే స్టైల్ జట్టుకు కీలకం. బోస్టన్ సెల్టిక్స్ ఈ మ్యాచ్‌లో ఆధిపత్యం చెలాయించి విజయం సాధించే అవకాశం ఉంది.

### బిత్తరపోయిన రికల్టన్


చైనామన్ బౌలర్ కుల్దీప్ యాదవ్ స్టన్నింగ్ డెలివరీతో మెస్మరైజ్ చేశాడు. ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్ అద్భుతమైన బంతి వేశాడు. ముంబై ఇన్నింగ్స్ సమయంలో 8వ ఓవర్ వేసేందుకు వచ్చాడు కుల్దీప్. అప్పటికే ఓవర్‌కు 10 చొప్పున పరుగులు చేస్తూ ఎంఐ మంచి ఊపు మీద ఉంది. ఆ టైమ్‌లో బౌలింగ్‌కు దిగిన కుల్దీప్.. హిట్టర్ ర్యాన్ రికల్టన్ (25 బంతుల్లో 41)ను రిప్పర్‌తో పెవిలియన్‌కు పంపించాడు. ఇది చూసి తీరాల్సిన బాల్ అనే చెప్పాలి. ఆఫ్ స్టంప్ లైన్‌లో గూగ్లీ వేశాడు కుల్దీప్. మంచి లెంగ్త్‌లో పడిన బంతిని బ్యాక్ ఫుట్‌లోకి వెళ్లి ఆఫ్ సైడ్ షాట్ ఆడదామని భావించాడు రికల్టన్. అయితే ఒక్కసారి ల్యాండ్ అయ్యాక బంతి టర్న్ అయింది. బొంగరంలా తిరుగుతూ రికల్టన్‌ను దాటేసి మిడిల్ స్టంప్‌ను గిరాటేసింది. షాట్ కొడదామనుకున్న రికల్టన్.. బంతి లైన్, లెంగ్త్‌ను టోటల్‌గా మిస్ అయ్యాడు. బ్యాట్, ప్యాడ్‌కు మధ్య ఫుట్‌బాల్ పట్టేంత గ్యాప్ ఉండటంతో ఈజీగా ఛేదించుకొని వెళ్లిన బాల్ స్టంప్‌ను చెల్లాచెదురు చేసింది. దీంతో రికల్టన్ ఏమైందో అర్థం కాక బిత్తరపోయాడు. దాని నుంచి కోలుకొని నిరాశగా పెవిలియన్ వైపు నడక మొదలెట్టాడు. దీంతో కుల్దీప్ సంబురాల్లో మునిగిపోయాడు. కాగా, ప్రస్తుతానికి 17.3 ఓవర్లలో 4 వికెట్లకు 175 పరుగులతో ఉంది ముంబై.

సన్‌రైజర్స్ చిచ్చరపిడుగు అభిషేక్ శర్మ సృష్టించిన విధ్వంసం ఇంకా అభిమానుల కళ్ల ముందు కదలాడుతూనే ఉంది. సరిపోదా శనివారం.. అంటూ పంజాబ్ కింగ్స్‌కు నిన్న ఓ రేంజ్‌లో పోయించాడు పులి. ఫోర్లు, సిక్సుల వర్షం కురిపించి ఐపీఎల్‌లో ఒక్కసారిగా హీట్ పుట్టించాడు. దాన్ని కొనసాగిస్తూ ఆర్సీబీలోని మరో కాటేరమ్మ కొడుకు ఫిలిప్ సాల్ట్ ఇవాళ చెలరేగిపోయాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను చీల్చి చెండాడిన ఈ విధ్వంసకారుడు.. చూస్తుండగానే ప్రత్యర్థి చేతుల్లో నుంచి మ్యాచ్‌ను లాక్కెళ్లిపోయాడు.

## 50ల్లో సెంచరీ

### కోహ్లీ సంచలన రికార్డు

రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ మరో సంచలన రికార్డు నెలకొల్పాడు. ఐపీఎల్-2025లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌తో సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన సండే ఫైట్‌లో కింగ్ చెలరేగి ఆడాడు. 45 బంతుల్లో 4 బౌండరీలు, 2 సిక్సుల సాయంతో 62 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టీ20 కెరీర్‌లో కోహ్లీకి ఇది 100వ హాఫ్ సెంచరీ కావడం విశేషం. తద్వారా పొట్టి ఫార్మాట్‌లో 100 హాఫ్ సెంచరీలో బాదిన తొలి ఆసియా క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు ఆర్సీబీ స్టార్. ఇది నెవర్ బిఫోర్ రికార్డ్ అనే చెప్పాలి. ఓపెనర్‌గా వచ్చిన కోహ్లీ మ్యాచ్ ఫినిష్ అయ్యే వరకు క్రీజులోనే పాతుకుపోయాడు. అతడితో పాటు మరో ఓపెనర్ ఫిల్ సాల్ట్ (33 బంతుల్లో 65) విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగిపోయాడు. అతడి తర్వాత క్రీజులోకి వచ్చిన దేవ్‌దత్ పడిక్కల్ (28 బంతుల్లో 40 నాటౌట్) కోహ్లీకి మంచి సహకారం అందించాడు. దీంతో రాజస్థాన్ సంధించిన 173 పరుగుల టార్గెట్‌ను 17.3 ఓవర్లలోనే చేజ్ చేసేసింది బెంగళూరు. ఈ విజయం ఆర్సీబీకి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఎందుకంటే లేటెస్ట్ సీజన్‌లో సీఎస్‌కేను వాళ్ల సొంతగడ్డ చెన్నైలో ఓడించిన కోహ్లీ టీమ్.. ఆ తర్వాత ఎంఐని ముంబైలో, కేకేఆర్‌ను కోల్‌కతాలో మట్టి కరిపించింది. తాజాగా రాజస్థాన్‌ను జైపూర్‌లో చిత్తు చేసింది. కాగా, ధనాధన్ బ్యాటింగ్‌తో వార్ వన్ సైడ్ చేసిన ఫిల్ సాల్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.



## ఐపీఎల్ 2025లో కొత్త టెక్నాలజీ

సాంకేతిక రంగం శరవేగంతో ముందుకెళ్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో టెక్నాలజీ కొత్త శిఖరాలను అందుకుంటోంది. క్రికెట్‌లోనూ ఈ మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. భారత క్రికెట్ నియంత్రణ మండలి ఎప్పుడూ అధునాతన సాంకేతికతను స్వీకరించడంలో ముందుంటుంది. ఐపీఎల్ 2025లో ఈసారి రోబోటిక్ డాగ్‌ను పరిచయం చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ రోబో డాగ్ కుక్క ఆకారంలో ఉన్నప్పటికీ, దీనిలో అమర్చిన హై-క్వాలిటీ కెమెరాలు ఆట యొక్క ప్రతి క్షణాన్ని అద్భుతంగా రికార్డ్ చేస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్-ముంబై ఇండియన్స్ ప్రాక్టీస్ సెషన్‌లో ఈ రోబో అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యాతో సరదాగా సంభాషించింది. ఆటగాళ్లను ఆటపట్టిస్తూ, వారి బ్యాటింగ్, బౌలింగ్‌ను దగ్గరగా చిత్రీకరించింది. ఈ వీడియోలు అభిమానులకు సరికొత్త అనుభవాన్ని అందించాయి. నెటిజన్లు "అద్భుతం! బిసిసిఐ మళ్లీ అదిరిపోయింది!" అంటూ ప్రశంసిస్తున్నారు.

# పాతనగరం మెట్రో కారిడార్‌లో జోరుగా స్థల సేకరణ

- ఉత్సాహంగా ముందుకు వస్తున్న భూ యజమానులు
- 205 ప్రభావిత ఆస్తులకు ఇప్పటికే రూ.212 కోట్లకు చెక్కుల పంపిణీ చేసామన్న మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి







**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 13(జనంసాక్షి):**
మెట్రో రైల్ విస్తరణలో భాగంగా ఎంజీబీఎస్ నుండి చంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో విస్తరణ పనులు ఇప్పుడు జోరుగా సాగుతున్నాయని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ప్రభావిత ఆస్తులను స్వాధీనం చేసుకుని, కూల్చివేసే కార్యక్రమం స్థానికుల పూర్తి సహాయ సహకారాలతో ముమ్మరంగా సాగుతోందని ఆయన చెప్పారు. మొత్తం ఈ మార్గంలో 1100 ప్రభావిత ఆస్తుల ఉండగా ఇప్పటి వరకు ఈ మార్గంలో 205 ఆస్తులకు చెక్కుల పంపిణీ జరిగిందని, ఆయా ఆస్తులకు సంబంధించిన రూ. 212 కోట్ల నష్ట పరిహారం ఇప్పటికే చెల్లించడం జరిగిందని ఆయన వెల్లడించారు. ఈ మార్గంలో ఇరువైపులా చిక్కు ముడులుగా ఉన్న కొన్ని క్లిష్టమైన విద్యుత్, టెలిఫోన్ కేబుళ్లను అత్యంత అప్రమత్తంగా తొలగించి తమ ఇంజినీరింగ్ సిబ్బంది మార్గాన్ని సుగమం చేసారని మెట్రో ఎండీ వెల్లడించారు. మెట్రో అధికారులతో పాటు, రెవిన్యూ, పోలీస్ పర్యవేక్షణలో మెట్రో మార్గం విస్తరణ పనులు చురుకుగా సాగుతు న్నాయి. ప్రభావిత ఆస్తుల యజమానులు స్వచ్ఛందంగా స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారాన్ని ఆమోదించి ముందుకు వచ్చి తమ ఆస్తులను మెట్రో మార్గం కోసం ఇచ్చారని ఆయన తెలిపారు. ఇప్పటికే రోడ్డు విస్తరణ కోసం పలు భవనాలు, కట్టడాలను కూల్చివేసి, అవశేషాలను తొలగించడం జరిగిందని చెప్పారు. సున్నితమైన కట్టడాలకు ఎటువంటి ముప్పు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా విస్తరణ పనుల వేగం కొంత తగ్గినప్పటికీ, ఇప్పుడు అవి మళ్ళీ పుంజుకుని సజావుగా సాగుతున్నాయని తెలిపారు.

# బెట్టింగ్ భూతానికి మరో ప్రాణం బలి

### ఫ్యాన్‌కు ఉరి వేసుకొని విద్యార్థి సూసైడ్



**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 13(జనంసాక్షి):**
బెట్టింగ్ భూతానికి మరో ప్రాణం బలైంది. క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బు పోగోట్టుకున్న ఓ విద్యార్థి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఐపీఎల్ సీజన్ అంటేనే బెట్టింగ్ రాయుళ్లు పండగ చేసుకుంటారు. ఈ ఒక్క ఐపీఎల్ సీజన్ లోనే బెట్టింగ్ దందాలో కోట్లు చేతులు మారతాయి. ఈ బెట్టింగుల ద్వారా ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు యువకులు డబ్బు పోగోట్టుకొని మనస్థాపంతో ప్రాణాలు తీసుకున్న ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. ఇలాంటి ఘటనే హైదరాబాద్ సమీపంలోని బుద్వేల్‌లో జరిగింది. పవన్ కుమార్ అనే విద్యార్థి బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్నాడు. ఐపీఎల్ సీజన్ కావడంతో క్రికెట్ బెట్టింగ్ లకు అలవాటు పడిన పవన్ కుమార్.. దాదాపు రూ. 80 వేటు పోగోట్టుకున్నాడు. దీంతో మనస్థాపానికి గురైన ఆ విద్యార్థి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

# భారత రాజ్యాంగమే "బిజెపి అజెండా"

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అంబేద్కర్‌కు అవమానం
- పార్లమెంట్లో కనీసం చిత్రపటం పెట్టని వైనం
- బడుగు బలహీనవర్గాల పక్షపాతి కేంద్ర ప్రభుత్వం
- పార్టీ సంస్థాగత నిర్మాణానికి కార్యకర్తలతో కలిసి సైనికుడిలా పని చేస్తా
- బిజెపి జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి
- బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు
- పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బిజెపి శ్రేణులు





**ఖమ్మం, జనంసాక్షి : :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగమే బిజెపి ప్రధాన ఎజెండా అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేసే ఏకైక పార్టీ కమలం పార్టీ అని ఆ పార్టీ జాతీయ నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావుతో కలిసి పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని పకడ్బందీగా అమలు చేసేది కేవలం బిజెపి ప్రభుత్వం మాత్రమేనని, గత కాంగ్రెస్ పాలనలో అంబేద్కర్‌కు అవమానాలను మాత్రమే మిగిలిచ్చిందని విమర్శించారు. కనీసం పార్లమెంట్ ప్రాంగణంలో అంబేద్కర్ చిత్రపటాన్ని కూడా పెట్టకుండా బడుగు బలహీన వర్గాల పట్ల తమ వైఖరిని తేటతెల్లం చేసిందని ఆరోపించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయడంతో పాటు ఆయన నిర్మించిన రాజ్యాంగాన్ని తూచ తప్పకుండా అమలు చేస్తుందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని మాదిరిగా దళిత, గిరిజన వర్గాలకు చెందిన వారిని రాష్ట్రపతులను చేసిన ఘనత బిజెపికి మాత్రమే దక్కిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు కాక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అందుకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలే నిదర్శనమని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు మొగ్గు చూపుతున్న ప్రజలు బిజెపి పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సంస్థ గత బలోపేతానికి తనతోపాటు కార్యకర్తలు అంతా సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 25 వరకు అంబేద్కర్ జయంతి వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో వాడవాడనా ఘనంగా నిర్వహించాలని కోరారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సుధాకర్ రెడ్డి అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి, విగ్రహ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంటరీ కోఆర్డినేటర్ నంబూరి రామలింగేశ్వర రావు, గోంగూర వెంకటేశ్వర్లు, సన్నె ఉదయ్ ప్రతాప్, దేవకీ వాసుదేవరావు, ఈవీ రమేష్, నున్నా రవికుమార్, దొంగల సత్యనారాయణ, కోటమర్తి సుదర్శన్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నీరుకొండ ఉషారాణి, రేఖా సత్యనారాయణ, మాదుగుల చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆటుపోట్లు ఎదుర్కొన్న విజయ్

### సంతాప సభలో న్యూ డెమోక్రసీ నేత టి.శ్రీనివాస్






**ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి :** రాంనగర్‌లోని విజయ్ స్వగృహం వద్ద సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం సంతాపసభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ఏ. లాల్ కుమార్ సిపిఐ (ఎం.ఎల్( న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా సెక్రటరీ అధ్యక్షత వహించగా టి. శ్రీనివాస్, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు మాట్లాడుతూ కామ్రేడ్ విజయ్ తేది: 2/4/2025న కామ్రేడ్ విజయ్ ఉదయం 5:30 కు హైదరాబాద్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడన్నారు .పార్టీ జిల్లా కమిటీ విప్లవ జోహార్లు తెలియజేస్తుంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో (పెద్దపల్లి) అంతర్గాం గ్రామంలో తేది: 1/1/1973లో జన్మించాడు. ఉమ్మడి అదిలాబాద్ పార్టీ జిల్లా కమిటీ పరిధిలో డివిజన్ నిర్మాణం కూడా ఉంది. ఆదిలాబాద్ డీసీ పరిధిలో ప్రధానంగా పెద్దపల్లి డివిజన్ కార్మిక, రైతాంగ ఉద్యమాలలో ఆకర్షితులైన విజయ్ పార్టీ, రైతు కూలీ సంఘం, పివైఎల్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. పార్టీని కార్యకర్తలను ఉద్యమాన్ని కాపాడు కొనడానికి పార్టీ పెద్దపల్లి ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేశారు. ఆ దళాల్లో కమాండర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఆ సందర్భంగా పోలీసులు నిర్బంధం, అక్రమ కేసులు, చిత్ర హింసలు పెట్టినా పార్టీ వెంట దృఢంగా నిలబడ్డారు. ఒక సంవత్సరకాలం జైలు జీవితాన్ని అనుభవించాడు.
మంచిర్యాలకు వచ్చిన తర్వాత మంచిర్యాల మార్క్స్ భవన్ నిర్మాణంలో చురుకుగా పాల్గొన్నారు. భవన నిర్మాణ సమయంలో పోలీసుల అక్రమ కేసులు నిర్బంధాన్ని ఎదుర్కొన్నాడు. ఆదిలాబాద్ జిల్లా పివైఎల్ అధ్యక్షులుగా పనిచేశారు. పార్టీలో కార్యకర్తగా పని చేసినంతకాలం సీరియస్గా, మొండిగా అనేక ఆటుపోటులను ఎదుర్కొని నిలబడ్డాడు. తను పార్టీ సాధారణ సభ్యులుగా తన వృత్తి చేసుకున్న సందర్భంలో కూడా తను ఒక కార్యకర్త లాగానే పార్టీ వెంట నిలబడ్డాడు. పార్టీకి సహాయ, సహకారాలు అందించారు. కామ్రేడ్ విజయ్, మంగ లది ఆదర్శ వివాహం, కులాంతర వివాహం. పెద్దంపేటలో అమరుడైన కామ్రేడ్ పెండ్యాల నారాయణ చెల్లెలు కామ్రేడ్ మంగ పూర్తిగా పార్టీ కుటుంబం. కామ్రేడ్ విజయ్ పార్టీలో సాధారణ సభ్యులుగా ఉంటూనే తన వృత్తి చేసుకుంటూనే కామ్రేడ్ మంగని ఉద్యమాలలో పనిచేయుటకు ప్రోత్సహించారు. మహిళా సంఘం పార్టీలో ఎదగడానికి సంపూర్ణ, సహకారాన్ని అందించారు. కామ్రేడ్ విజయ్ ప్రోత్సహం లేకుండా మంగ ప్రజా ఉద్యమాల్లో పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎదిగి ఉండేది కాదు. కామ్రేడ్ విజయ్ మరణం పార్టీకి తీరనిలోటు, వారి కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చ లేనిది. కామ్రేడ్ విజయ్ కి విప్లవ జోహార్లు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ క్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మధు, జీవిత భాగస్వామి మంగ, కూతుర్లు దివ్య,ప్రజ్వల, అందే రాములు, సంకే రవి,రేటెడ్ జడ్జీ రాజన్న, గురజాల రవీందర్,అరుణ,శ్రీనివాస్, బ్రహ్మానందం, జయరాజ్,మల్లన్న, జ్యోతి, రవీందర్, సమ్మయ్య పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
14 ఏప్రిల్ 2025

# మానవీయ తెలంగాణ కావాలి

- విను తెలంగాణ పుస్తకావిష్కరణలో ప్రొఫెసర్ హరగోపాల్



హైదరాబాద్ బ్యూరో (జనంసాక్షి) : చారిత్రాత్మకంగా తెలంగాణ ఉద్యమం గొప్ప అనుభవం అని, కానీ తెలంగాణ ఆకాంక్షలకు అనుభవానికి చాలా అంతరం కనిపిస్తున్నదని పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి నమూనా మార్పుతో ప్రపంచ వ్యాప్తంగా భయంకర వాతావరణం నెలకొని ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సీనియర్ పాత్రికేయులు కందుకూరి రమేష్ బాబు రచించిన "విను తెలంగాణ" పుస్తకావిష్కరణ జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆచార్య హరగోపాల్ ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. ప్రజాస్వామ్య తెలంగాణ కోసం పాలకులు ప్రజల గుండె చప్పుడు వినాలని, ప్రజల నాడి తెలుసుకోవాలని సూచించారు. గత పదేళ్ల ప్రభుత్వానికి ఖాళీగా వున్న భూములు మాత్రమే కనిపించాయని, భూమిపై వుండే మనుషులు కనిపించలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రాణ త్యాగాలు చేసిన యువత స్పూర్తి ఏమయ్యిందని, మానవీయ తెలంగాణ కావాలనే స్వప్నాన్ని యువతకు అందించ లేకపోయారని హరగోపాల్ అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణ బాధ్యతను ఉద్యమనేత కోదండరాంకు అప్పగించాల్సిన ఆవశ్యకత కనిపిస్తున్నదని హరగోపాల్ అన్నారు. సామాజిక ప్రయోజకత్వం వున్న విను తెలంగాణ పుస్తకం పై లోతైన చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. తన 55 ఏళ్ల పౌర హక్కుల ఉద్యమంలో తనను ఎప్పుడూ అరెస్ట్ చేయలేదని, తెలంగాణ వచ్చాక చిన్నపాటి విద్యా ఉద్యమం చేస్తే అరెస్ట్ చేశారని విచారం వ్యక్తం చేశారు. భిన్న సందర్భాల్లో రచయిత కందుకూరి రమేష్ బాబు స్పందన స్పష్టంగా ఆలోచనాత్మకంగా ఉందని అభినందించారు. సభాధ్యక్షత వహించిన రచయిత, కవి, దర్శకుడు బి.నరసింగరావు మాట్లాడుతూ సమైక్య పాలనలో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఉద్యమిస్తే, తెలంగాణ వచ్చాక గత పదేళ్లలో ముఖ్యమంత్రిని కలిసే అవకాశం గద్దర్ తో పాటు తనకు కూడా లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల భావజాలం చెప్పుకునే స్వేచ్ఛ ఉండాలని, రాజకీయ నాయకులు మానవతా దృక్పథంతో ప్రజలను కలవాల్సిన అవసరం ఉందన్నారు. దశాబ్ద కాలపు తప్పులను విను తెలంగాణ పేరిట ఎత్తి చూపించడం గర్వకారణం అని అభినందించారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరాం మాట్లాడుతూ జన ఆలోచనలకు సమస్యలకు విను తెలంగాణ పుస్తకం దర్పణం అని, వర్తమాన తెలంగాణను అర్థం చేసుకోవడానికి ఇది దోహద పడతుందని ఆయన వివరించారు. సమస్యలను విస్తృత ఆలోచనలతో జన బాహుళ్యంలోకి తీసుకెళ్లి తద్వారా రాజకీయ ఎజెండాగా మార్చగలిగితే ఫలితం ఉంటుందని, ఎవరికి వారు వారి పంథాలో కృషి చేయాలని కోరారు. భవిష్యత్ తెలంగాణ చిత్రపటం పట్ల ప్రజలకు స్పష్టత ఉందని, పాలకులకే స్పష్టత లేదన్నారు. రచయిత కందుకూరి రమేష్ బాబు మాట్లాడుతూ గత పదేళ్ల ప్రభుత్వం పై విమర్శ, ప్రస్తుత ప్రభుత్వానికి హెచ్చరిక విను తెలంగాణ పుస్తకం అని వివరించారు. సీనియర్ పాత్రికేయులు రేమిల్ల అవధాని, వీక్షణం సంపాదకులు ఎన్. వేణుగోపాల్ పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు పొడిగించండి

- సిఎంకు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి బహిరంగ లేఖ

హైదరాబాద్ (జనంసాక్షి) : రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువు పొడిగించాలని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు, ఎంఎల్‌సి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌లను అభ్యర్థిస్తూ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్ర నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) తరపున ముఖ్యమంత్రికి, పిసిసి అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన ఆయన రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ యువతకు ఆశాజ్యోతి వెలిగించిన 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించినందుకు తెలంగాణ యువత తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల ద్వారా సాధికారత కల్పించేందుకు రూపుదిద్దిన ఈ పథకం, రాష్ట్రంలోనే కాక దేశవ్యాప్తంగా యువజన సంక్షేమానికి మార్గదర్శకంగా నిలిచిందని విశ్వాసం వ్యక్తం చేశారు. యువతను ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దే ఈ సంకల్పం, రాష్ట్ర యువతలో విశేష ప్రశంసలు పొందుతోందని ఆయనన్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 14తో ముగియనున్న దరఖాస్తు గడువును మరో 10 రోజుల పాటు పొడిగించాలని ఆయన తన బహిరంగ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం క్షేత్ర స్థాయిలో అర్హులైన అభ్యర్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను, ముఖ్యంగా ఎంఆర్ఓ కార్యాలయాలు, సంబంధిత శాఖల నుండి, పొందడంలో తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని, అందువల్ల రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్రంలోని ప్రతి అర్హులైన యువకులకి అందించాలన్న సంకల్పాన్ని నిలబెట్టుకునేందుకు గడువు తేదీని మరో 10 రోజుల పాటు పొడిగించాల్సిన అవసరం ఉందని ఆయనన్నారు.

# కార్మికుల కష్టసుఖాలను తెలుసుకోండి

- ఆర్‌టిసి ఉద్యోగులను తప్పుదోవ పట్టించిన యాజమాన్యం
- ఆర్‌టిసి జెఎసి డిమాండ్

హైదరాబాద్ (జనంసాక్షి) : ఆర్‌టిసి పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ పేరుతో విడుదల చేసిన ప్రకటన కేవలం ఎండి పర్సనల్ ఆఫీసర్ ఇచ్చినట్టుగా ఉంది తప్ప కార్మికుల కష్టసుఖాలు తెలిసిన కార్పొరేషన్ అధికారి ఇచ్చినట్టు లేదని ఆర్‌టిసి జెఎసి పేర్కొంది. గత మూడు సంవత్సరాలుగా అనేక మార్లు ఎండి చెప్పిన విషయాలే తప్ప ఆ ప్రకటనలో యూనియన్ నాయకులు డిమాండ్‌లకు వివరణ ఇవ్వలేకపోయారని జెఎసి నేతలు పేర్కొన్నారు. యూనియన్ ల పేరుచెప్పుకొని కొంతమంది నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రత్యేకంగా ప్రస్తావించడాన్ని బట్టి ఖచ్చితంగా ఇది ఎండి ప్రోద్బలంతో సమ్మెకు సిద్ధమవుతున్న కార్మికులను మభ్యపెట్టడానికి పక్కదారి పట్టించాడానికి ఇచ్చిన ప్రకటనే అని స్పష్టంగా అర్థం అవుతోందని వారన్నారు. యూనియన్ లు సమ్మె నోటీసు ఇచ్చి దాదాపు మూడునెలలు కావస్తున్నా చలనం లేని యాజమాన్యం ఈరోజు ఇలా పసలేని ప్రకటన ఇచ్చేబదులు సమ్మె నోటీసు అంశాలను యూనియన్లతో ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నింవచారు. నిజంగా యాజమాన్యం కాని, ఎండి కాని ఈ ప్రకటన జారీ చేసే ముందు అసలు కార్మిక సంఘాలు సమ్మె నోటీసు లో పెట్టిన డిమాండ్ల లలో ఏ ఒక్కదానికైనా వివరణ ఇచ్చామా లేదా? అని ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు.

**వివరణ ఇవ్వలేని ముఖ్యమైన కార్మిక సమస్యలు**

40 వేల పైచిలుకు కార్మికులు పనిచేస్తున్న ఆర్‌టిసిలో ట్రేడ్ యూనియన్ లను గుర్తించకపోవడం కార్మిక చట్టాలకు విరుద్ధమని తెలియదా? యూనియన్ ల పేరు చెప్పుకొని నాయకులు మోసం చెయ్యడం కాదు వెల్ఫేర్ బోర్డు ల పేరుచెప్పి గత మూడు సంవత్సరాల నుండి కార్మికులను మోసం చేస్తున్నది ఎవరో కార్మిక లోకానికి బాగా తెలుసని వారన్నారు. ప్రభుత్వాలు అంగీకరించినా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా ఆర్‌టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించకుండా, యూనియన్ ల పునరుద్ధరణ జరగక పోవడం వెనుక ఎవరున్నారో ప్రతి ఒక్కరికి తెలుసని వారన్నారు. 8 గంటల డ్యూటీలను 14 నుండి 16 గంటలకు పెంచి కార్మికులను బానిసలకన్నా హీనంగాచూస్తు వారిచే వెట్టి చాకిరీ చేయిస్తూ కార్మికుల వెన్ను విరిచేస్తున్న విషయం ఎందుకు ప్రస్థావించలేకపోయారని ప్రశ్నించారు. మూడేండ్ల నుండి 3 వేల బస్ లు సంస్థ సమాకుర్చుకుందని చెప్పారని అవి అద్దె బస్సులా లేక ఆర్‌టిసి బస్సులా చెప్పలేదన్నారు. పర్యావరణ రహిత ఎలక్ట్రిక్ బస్సులు యూనియన్ నాయకులు వ్యతిరేకిస్తున్నారా? వాటివల్ల సంస్థకు, కార్మికులకు ఎలాంటి నష్టం లేదా?. యూనియన్ నాయకులు చేస్తున్నది దుష్ప్రచారమా?. మరి అదే నిజమైతే డిపోలకు డిపోలు ఎందుకు ఖాళీ చేయిస్తున్నారు, ప్రైవేటు వ్యక్తులకు ఎందుకు అప్పగిస్తున్నారు? అని ప్రశ్నించారు. ఆర్‌టిసిలో 50 శాతానికి మించి హైర్ బస్సులు నడుస్తున్నాయని, ఇక ఈ ఎలక్ట్రిక్ బస్సులతో ఆర్‌టిసి కుదేలు అవడం కాక మిగిలింది ఏముందపి ప్రశ్నించారు.

# 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వం నివాళులర్పించాలి

- కేసీఆర్‌పై కోపంతో రాజ్యాంగ నిర్మాతను అవమానించడం మంచిదికాదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- అమీర్‌పేట్ వైశాకి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత
- మాజీ ఎమ్మెల్యే షకీల్ కుటుంబానికి పరామర్శ



నెక్లెస్ రోడ్డులోని 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం నివాళు లర్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రేపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి గారే ముందుకు వచ్చి కేబినెట్ మంత్రులతో సహ అంబేద్కర్ స్మృతి వనాన్ని సందర్శించి ఆ మహనీయునికి నివాళు లర్పించాలని సూచించారు. 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ గారు ఏర్పాటు చేయించి ఆయన స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ గారిపై కోపంతో విశ్వమేధావి అయిన అంబేద్కర్ ను అవమానించడం మంచిది కాదన్నారు. ప్రపంచ దేశాలు డాక్టర్ అంబేద్కర్ ను గౌరవిస్తున్నాయని, మన పరిపాలన కేంద్రమైన సెక్రటేరియట్ పక్కనే నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించకపోవడం సముచితం కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి.. ఆయన పేరుతో నిర్మించిన సెక్రటేరియట్ కేంద్రంగా పాలన సాగిస్తూ కేసీఆర్ పై అక్కసుతో అంబేద్కర్ ను గౌరవించక పోవడం మంచిది కాదని సూచించారు. గతేడాది అంబేద్కర్ జయంతికి ముఖ్యమంత్రి గారితో పాటు రాష్ట్ర ప్రభుత్వంలోని.ఏ ఒక్కరు కూడా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించలేదని గుర్తు చేశారు. కనీసం ఆ మహనీయుని విగ్రహానికి ఒక్క పూలమాల కూడా వేయలేదన్నారు. ఈసారి అలాంటి తప్పిదం జరగకుండా ముఖ్యమంత్రి గారే చొరవ చూపాలని కోరారు. అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనం గేట్లు తెరిచి ప్రజలు సందర్శించునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

**అమీర్ పేట్ వైశాకి వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత**

అమీర్ పేట్ లో ఆదివారం నిర్వహించిన వైశాకి వేడుకల్లో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. సిక్కు సోదరులు ఈ సందర్భంగా కవితకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తెలంగాణ అన్ని కులాలు, మతాల వారు కలిసి మెలిసి సోదరభావంతో జీవించే రాష్ట్రమన్నారు. హైదరాబాద్ లో ఇంత వైభవంగా వైశాకి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కేసీఆర్ పాలనలో. హైదరాబాద్ లో సిక్కు ఫౌండేషన్ కోసం భూమి కేటాయించామని, గురునానక్ జయంతి రోజున సెలవు ప్రకటించామని అన్నారు.

**మాజీ ఎమ్మెల్యే షకీల్ కుటుంబానికి పరామర్శ**

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, అనిల్ కుమార్ దంపతులు. పరామర్శించారు. షకీల్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం కవిత దంపతులు షకీల్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# లండన్‌లో 'చలో వరంగల్' పోస్టర్ ఆవిష్కరణ




హైదరాబాద్ (జనంసాక్షి) : బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27 న వరంగల్ ఎల్కతుర్తిలో రజతోత్సవ సభ జరుగనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా 'చలో వరంగల్' పోస్టర్‌ను ఎన్నారై బీఆర్ఎస్ యూకే ఆధ్వర్యంలో చారిత్రాత్మక లండన్ (టవర్) బ్రిడ్జి వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు. చారిత్రాత్మక రజతోత్సవ సభకు ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి కోరారు. మన ఇంటి పార్టీ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలన్నారు. కేసీఆర్ నాయకత్వమే మనకు శ్రీరామా రక్ష నవీన్ రెడ్డి తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నారైలంతా ఈ వేడుకల్లో పాల్గొంటున్నారన్నారు. అలాగే, రానున్న రోజుల్లో లండన్‌లో సైతం రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని నవీన్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సత్యమూర్తి చిలుముల, కార్యదర్శి రవి ప్రదీప్ పులుసు, అడ్వైజర్ వైస్ చైర్మన్ గణేశ్ కుప్పాల, సభ్యులు పవన్ కల్యాణ్, అజయ్ రావు గండ్ర పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వేసిన తాళాలు తీయాలి

- బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్




హైదరాబాద్ (జనంసాక్షి) : కాంగ్రెస్ అడుగడుగునా అంబేద్కర్ ను అవమానిస్తోందని, అంబేద్కర్ విగ్రహానికి వేసిన తాళాలు ఇప్పటికైనా తొలగించాలని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బీఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూనే ఉన్నదని, నాటి నెహ్రూ నుంచి నేటి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిల వరకు అడుగడుగునా అవమానాలకు గురి చేస్తుందని మండిపడ్డారు. అంబేద్కర్ అంటే కాంగ్రెస్ నాయకులకు అంత అలుసా.. అంబేద్కర్ లేకుంటే ఈ రాష్ట్రం వచ్చేదా.. ఆయన లేకుంటే మీకు రాజ్యాధికారం ఎక్కడిదని ప్రశ్నించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం మాట్లాడారని, రాజకీయ సోయి ఉన్న ఎవరైనా, రాజ్యాంగం తెలిసిన వారు ఎవరైనా అంబేద్కర్ ను పలానా వర్గానికి చెందిన వాడు అని మాట్లాడరు అని ఫైర్ అయ్యారు. అంబేద్కర్ లేకుంటే ఈ రాజకీయ వ్యవస్థ, పార్లమెంటరీ వ్యవస్థ, పరిపాలన వ్యవస్థలు లేనే లేవని, ఆనాడు అంబేద్కర్ సమసమాజ స్థాపన కోసం దేశ ఔన్నత్యాన్ని పెంచడం కోసం, చాలా దేశాల రాజ్యాంగాలను క్రోడీకరించి ఈ దేశ రాజ్యాంగం రాసి మన చేతిలో పెట్టారని అన్నారు.

# క్రికెట్ బెట్టింగ్ భూతానికి మరో విద్యార్థి బలి

హైదంరాబాద్ (జనంసాక్షి) : బెట్టింగ్ విషయంలో ప్రభుత్వం, పోలీసులు ఎన్ని రకాల కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న యువతలో ఎలాంటి మార్పు రావడం లేదు. బెట్టింగ్ లో లక్షలు పోగొట్టుకుని ఎవరికి చెప్పుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అలాంటి ఘటనే బుద్వేల్‌లో చోటు చేసుకుంది. క్రికెట్ బెట్టింగ్ భూతానికి మరో విద్యార్థి బలయ్యాడు. డబ్బులు అధికంగా వస్తాయన్న ఆశతో బెట్టింగ్‌లో పాల్గొన్న యువకుడు చివరికి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటన బుద్వేల్‌లో విషాదాన్ని నెలకొల్పింది. బుద్వేల్‌కు చెందిన పవన్ కుమార్ బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. ఐపీఎల్ సీజన్ అంటేనే బెట్టింగ్ రాయుళ్లు పండగ చేసుకుంటారు. ఈ ఒక్క ఐపీఎల్ సీజన్ లోనే బెట్టింగ్ దందాలో కోట్లు చేతులు మారతాయి. ఈ బెట్టింగుల ద్వారా ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు యువకులు డబ్బు పోగోట్టుకొని మనస్థాపంతో ప్రాణాలు తీసుకున్న ఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. పవన్ కడా ఇటీవల జరిగిన ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లలో బెట్టింగ్‌కు లోనయ్యాడు. మొదట్లో స్వల్ప లాభాలు రావడంతో ఆశ పెరిగింది. ఆ తర్వాత పెద్ద మొత్తంలో అంటే సుమారు 80 వేలు బెట్టింగ్ పెట్టాడు. అయితే.. పెట్టిన మొత్తాన్ని నష్టపోయిన పవన్ తీవ్ర మనస్తాపానికి లోనయ్యాడు. పరిస్థితిని తట్టుకోలేక ఇంటి గదిలోని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని పవన్ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎదిగిన కొడుకు బెట్టింగ్ భూతానికి బలవ్వడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

# అనుమానస్పదంగా తల్లిదండ్రులు మృతి

- కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ముగ్గురు పిల్లలు



అహ్మదాబాద్, (జనంసాక్షి) : వాంతులతో భార్యాభర్తలిద్దరూ చనిపోగా.. వారి ముగ్గురు పిల్లలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులందరూ కలిసి ఆత్మహత్యాయత్నం చేశారా..? ఎవరైనా హత్యాయత్నానికి పాల్పడ్డారా..? అన్న విషయంలో స్పష్టత లేదు. వివరాల్లోకి వెళ్తే.. గుజరాత్‌లోని సంబర్కాంత జిల్లాలోని వడాలి పట్టణానికి చెందిన విను సాగర్(42) ఆయన భార్య కోకిలబెన్(40) తన ముగ్గురు పిల్లలతో కలిసి ఉంటున్నారు. అయితే శనివారం ఉదయం విను సాగర్, కోకిలబెన్, ముగ్గురు పిల్లలు వాంతులతో బాధపడడాన్ని ఇరుగుపొరుగు వారు గమనించారు. దీంతో అంబులెన్స్‌లో వారిని వడాలిలోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌కు తరలించారు. వారి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హిమ్మత్‌నగర్‌లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు పోలీసులు. చికిత్స పొందుతూ భార్యభర్తలిద్దరూ చనిపోయారు. ఇక ముగ్గురు పిల్లలు కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతున్నారు. ముగ్గురు పిల్లల్లో ఒక అమ్మాయి, ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. కూతురు వయసు 19 ఏండ్లు కాగా, కుమారుల వయసు 18, 17 ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యాయత్నం చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

# సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కిన సినీ రైటర్..

- 40 వేలకు కుచ్చుటోపీ

హైదరాబాద్ (జనంసాక్షి) : ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే డబ్బులు వస్తాయని నమ్మి ఓ సినీ రచయిత సైబర్ మోసానికి గురయ్యాడు. ఫేస్‌బుక్‌లో వచ్చిన వీడియో చూసి దాదాపు 40 వేల వరకు పోగొట్టుకున్నాడు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ మోసానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ యూసుఫ్‌గూడ సమీపంలోని ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్న శనివారపు జనార్దన్ రెడ్డి సినీ రచయితగా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఫేస్‌బుక్ చూస్తున్న సమయంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతున్న ఒక వీడియో అతడిని ఆకర్షించింది. ఆన్‌లైన్ ట్రేడింగ్ ద్వారా మంచి లాభాలు వస్తాయంటూ జీపీటీ ఆడిపెక్స్ అనే యాప్ గురించి నిర్మలా సీతారామన్ చెబుతున్నట్లుగా ఆ వీడియోలో ఉంది. అమెరికా డాలర్లు పెట్టుబడి పెడితే రెండు వారాల్లో లాభాలు వస్తాయని మరో లింక్‌లో చెప్పారు. ఆ వీడియో చూసిన జనార్దన్ రెడ్డి.. అది నిజమేనని అనుకుని తన భార్య పేరుతో 430 డాలర్లు పెట్టుబడి పెట్టాడు. అయితే కొంతసేపు తర్వాత మరిన్ని డాలర్లు పెట్టుబడి పెట్టాలని రావడంతో అనుమానం వచ్చి వాకబు చేయగా.. తాను చూసిన వీడియో ఫేక్ అని తేలింది. ఇదంతా సైబర్ మోసగాళ్ల పని అని గుర్తించిన బాధితుడు జనార్దన్ రెడ్డి సైబర్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పాటు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రూ.39,694 మేర మోసం జరిగిందంటూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370